
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
12-10-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 252, పేజీలు : 10+4 వెల : 6.50

మహాకాళ్ కారిడార్‌ను ప్రారంభించిన ప్రధాని 5లో

భారత్ ఆర్థికవృద్ధి 6.8 శాతం మాత్రమే



## సుప్రీం కొత్త చీఫ్ జస్టిస్‌గా చంద్రచూడ్!

**నామినేట్ చేసిన ప్రస్తుత సిజెఐ లలిత్**

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** దేశ అత్యున్నత న్యాయస్థానానికి కొత్త ప్రధాన న్యాయమూర్తి రాబోతున్నారు. ఆయన 50వ చీఫ్ జస్టిస్ కాబోతున్నారు. సుప్రీంకోర్టు ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్ మంగళవారం ఈ మేరకు సిఫారసు చేశారు. నవంబర్ 9వ తేదీన కొత్త సిజెఐ ప్రమాణ స్వీకరాం చేయనున్నారు. జస్టిస్ యుయు లలిత్ వచ్చే నెల 8వ తేదీన పదవీ విరమణ చేయబోతోన్నారు. ఫలితంగాకొత్తసిజెఐ పేరు ను ఆయన సిఫారసు చేయాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తదుపరి సిజెఐగా నియామకం కానున్నారు. ఈమేరకు ఆయన పేరును ప్రస్తుత సిజెఐ యుయు లలిత్ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేశారు. దీనికి సంబంధించిన అధికారిక లేఖను జస్టిస్ చంద్రచూడ్ చేతికి అందచేశారు. ఇదే అంశంపై ఆయన కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖకు లేఖ రాయనున్నారు. కొత్త ≫2

# వచ్చేనెల నుంచి ధాన్యం కొనుగోళ్లు

### ధాన్యం సేకరణ, అనుబంధ రంగాలపై సిఎం జగన్ సమీక్ష
### పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్కెట్లో ప్రభుత్వ జోక్యం
### నూకల నుంచి ఇథనాల్ తయారీ



**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నవం బరు మొదటివారం నుంచి ధాన్యం కొనుగోళ్లను ప్రారంభిస్తామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు ఇందుకోసం మొత్తం 3,423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొగా కు రైతులకు నష్టం రాకుండా తగిన రీతిలో చర్యలు తీసుకుం టున్నామన్నారు,పొగాకు రైతులను ఆదుకునేందుకు మార్కెట్లో ప్రభుత్వ అధికారులు నిరంతరం జోక్యం చేసుకోవాలన్నారు.దీని వల్ల ధరలు పతనం కాకుండా రైతులకు మేలు జరుగుతుం ద న్నారు.బ్రోకెన్ రైస్‌ను ఇథనాల్ తయారీకి వినియోగిస్తామన్నారు. ఇఫ్కో ద్వారా ఒకప్లాంటు, మహీంద్రా ద్వారా మరో ప్లాంటు ఇథనాల్ తయారీ కాబోతుం దన్నారు.ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.సాయిల్ డాక్టర్ విధానాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. దీని ద్వారా ఆధునిక పద్ధతుల్లో మట్టిపరీక్షలు జరి పించి.నేలకు అనుకూల పంటను సూచిస్తామన్నారు.రాష్ట్రంలో ధాన్యానికి ఎక్కడైన తగిన ధర రాకుంటే వెంటనే సీఎం యాప్ ద్వారా సమాచారాన్ని అందించాలన్నారు.ఈ నెల 17న ఈ ఏడాది రైతు భరోసా రెండో విడుతకు అన్ని విధాలుగా సిద్ధమవుతున్నట్లు సీఎం జగన్ తెలిపారు.ధాన్యం సేకరణ, వ్యవసాయ అనుబంధ కార్యకలపాలపై వ్యవసాయ పౌకసరఫరాలశాఖలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన మజిలీ కార్యాలయంలో మంగళవారం అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదిలోగా రైతుల అథంటికేషన్ పూర్తి చేయాలన్నారు.ఇందుకు సంబంధించి పకడ్బందిగా సోషల్ ఆడిట్ కుడా పూర్తి చేయాలన్నారు. నిర్దేశించుకున్న టైంలైన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. 14.10లక్షల హెకార్టుల్లో వరి పండించాలని అధికారులు అంచనా వేసారు.అన్న సమయానికే ధాన్యం కొనుగోళ్ళకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు.మాయిశ్చరైజర్ మీటరు,అనాలసిస్ కిట్,హస్క్‌రిమూవర్,ఫోకర్స్,ఎనామెల్ ప్లేట్స్, జల్లించే పరికరాలతో సహా వీటన్నింటిని కుడా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో అన్ని స్థాయిల్లో రైతులను మోసగిస్తున్న దళారీ వ్యవస్థను సమూల నిర్మాణం చేస్తామన్నారు.ప్రభుత్వం రాష్ట్రానికి సంబంధించి అత్యంత శక్తివంతమైన ఆదాయ వనరుగా వ్యవసాయాన్ని భావిస్తోం దన్నారు.ఈ రంగం అభివృద్ధికి వ్యయంతో నిమిత్తం లేకుండా అత్యంత ఉపయుక్తశక్తివంతమైన వ్యవస్థలను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు. ప్రతి గ్రామంలోను రైతులకు అత్యంత దగ్గరగా ఉండే వ్యవస్థగా రైతు భరోసా కేంద్రాలు ఉంటాయన్నారు.ఈ రోజులు ఆర్బీకెల ఘట్టంలో ఒక అడుగు ముందుకు వేసామన్నారు ప్రతి గ్రామంలోను రైతులకు అంతంత దగ్గరగా ఈ వ్యవస్థ ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబడ్డా యన్నారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు.రైతులందరికి శాశ్వతంగా ఆర్బీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు.ఈ నిర్మాణాలు నిర్దిష్ట వ్యవధిలో పూర్తయ్యే విధంగా ఒక ప్రణాళికను అనుసరించి చేపడుతున్నట్లు వివరించారు.రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు.సూచనలు ఇస్తునే ఆర్బీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు.విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విత నంగాని,ఎరువుగాని,పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్‌చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు,పురుగుమందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు.ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు.ఈ-క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు.ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సి న పరిస్థితి ఉంటే,మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలాకాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడంజరుగుతుందన్నారు. ఇదంతా కూడా జాయింట్ కలెక్టరు ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఇవన్నీ కూడా రైతు భరోసా కేంద్రాల పరిధిలోకి తీసుకుని వచ్చే దిశలో చాలా అడుగులు ముందుకు వేస్తూ వస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఏలాగు రైతుభరోసా కేంద్రాల్లో ≫2

# వారి కుట్రలు సాగనివ్వం


మంగళవారం విశాఖలో మీడియాతో మాట్లాడుతున్న ఎంపి విజయసాయిరెడ్డి

### విశాఖకు పరిపాలన రాజధాని రాకూడదనే వారి పన్నాగం
### ఉత్తరాంధ్రకు ద్రోహం చేస్తున్నారు.
### త్వరలో మీడియా రంగంలోకి వస్తా : ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** విశాఖకు పరిపాలన రాజధాని రాకూడదని కుట్రలు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కుట్రలు సాగుతున్నాయని, టీడీపీతో పాటు ఆ పార్టీ అనుకూల మీడియా ఇష్టానుసారంగా రాతలు రాస్తున్నాయని ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నం ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా దసపల్లా భూములు, ఇతర భూముల విషయంపై ఇతర విషయాలపై వైఎస్సార్‌సీపీపై దురుద్దేశంతో టీడీపీ అనుకూల మీడియా దుష్ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. విశాఖ పరిపాలన రాజధాని కాకూడదనే దురుద్దేశంతోనే ఈ విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. అమరావతిలో భూములు ద్వారా లక్షల కోట్లు ఆర్జించాలనే యోచనతోనే ఈ విషప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దసపల్లా భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేశామని, ప్రభుత్వ నిర్ణయంతో 400 కుటుంబాలకు మేలు జరిగిందని వివరించారు. దసపల్లా భూముల విషయంలో బిల్డర్లు, యజమానులు కలిపి అది ప్రభుత్వ భూమికాదని క్లారిటీ ఇచ్చారని, ప్రయివేటు భూమిని 22ఎ నుంచి తీసేస్తే తప్పు ఏముందన్నారు. అక్కడి భూముల్లో 64 మందికి 54 మంది చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వారేననిచెప్పారు. ఇందులోనూ బెనిఫిట్ అయ్యింది చంద్రబాబు సామాజికవర్గం వారేనని వివరించారు.విశాఖకు పరిపాలనారాజధాని రాకూడదని టీడీపీ, కొన్ని పత్రికలు కుట్రలు చేస్తున్నాయని తెలిపారు. వికేంద్రీకరణపై టీడీపీ దుష్ప్రచారం చేస్తోందని, కొన్ని పత్రికలు టీడీపీ కరపత్రం కంటే దిగజారిపోయాయని అసహనం వ్యక్తం చేశారు. ఆయా యాజమానులకు నైతిక విలువలు లేవన్నారు. తనకు విశాఖలోని సీతమ్మధారలో ఒకే ఒక్కప్లాట్ వుందని, అది తప్పా విశాఖలో ఎటువంటి ఆస్తులు లేవని స్పష్టం చేశారు. భూముల కొనుగోళ్ళు, అమ్మకాల్లో తన పాత్ర ఎక్కడ లేదని, తన కుమార్తె కుటుంబం 40ఏళ్ళ నుంచి వ్యాపారంలో వుందన్నారు. ఫార్మా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్ అనేక రంగాల్లో వున్నారన్నారు. అమరావతిలో జరిగింది ఇన్‌సైడర్ ట్రేడింగ్ అని, బ్రాహ్మిణి సంపాదిస్తే బాలకృష్ణది అవుతుందా లేక బ్రాహ్మిణిది అవుతుందా అని ప్రశ్నించారు. తన అల్లుడికి ప్రపంచవ్యాప్తంగా 100 బ్రాంచ్‌లు ఉన్నాయని, దేశంలోని టాప్ 5 కంపెనీలో ఒకటని ఆయన వివరించారు. దసపల్లా భూములపై నిర్ణయం చంద్రబాబు తీసుకోవాలని, అతను తీసుకోలేదు కాబట్టే తాము నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. గత కొన్ని రోజులుగా భూములు విషయంపై, ఇతర విషయాలపై వైసీపీ పార్టీని దురుద్దేశంతో టీడీపీ అనుకూల మీడియా దుష్ప్రచారం చేస్తుందని, విశాఖ రాజధాని ఏర్పాటు కాకూడదనే ఈ ప్రచారం చేస్తున్నారని తెలిపారు. టీడీపీ దాని అనుకూల శ్రేణులు ఉత్తరాంధ్రకు ద్రోహం చేసే కార్యక్రమం చేపడుతున్నారని, అమరావతిలో భూములు ద్వారా లక్షల కోట్లు సంపాదించాలని వారు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. దసపల్లా భూములపై అనేక రాతలు రాస్తూ విజయసాయిరెడ్డి సమాధానం చెప్పాలంటున్నారని, ఆ భూములపై యాజమానులు, బిల్డర్లు ఇప్పటికే సమాధానం ఇచ్చారని స్పష్టం చేశారు. దసపల్లా భూములపై వంద కేసులు ఉన్నాయని, అధికారులపై కోర్టుధిక్కరణ కేసులున్నాయని, అందుచేతనే ప్రభుత్వ పరంగా22ఎనుంచి తీసే చర్యతీసుకున్నామని ఆయన వివరించారు.

**మీడియా రంగంలోకి నేను వస్తున్నా:** మీడియా రంగంలోకి త్వరలో వస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఛానెల్ పెడతున్నానని, ఇంకా పత్రికను కూడా పెడతానని, అవసరమనుకుంటే రియల్ ఎస్టేట్ రంగంలోకి కూడా దిగుతానని ఆయన స్పష్టం చేశారు. ఏ మీడియా వుందని మిడిసిపడుతున్నారో.. అదే మీడియా రంగంలోకి వస్తానని ఆయన వివరించారు. ఈ విలేకర్ల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, అనకాపల్లి ఎంపీ సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లాఅధ్యక్షులు ముత్తంశెట్టిశ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, అదీప్‌రాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఎ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.


మంగళవారం బిజెపి ఓబిసి సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు


## కుటుంబ పార్టీల వల్ల బిసిలకు అన్యాయం

### రాష్ట్రంలో బిసి మంత్రులకు స్వేచ్ఛ లేదు: సోము వీర్రాజు

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** బిసి సంక్షేమంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉత్తిమాటలు తప్ప,వారి సంక్షేమానికి ఏమీ చేయడం లేదని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు. ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఒక రోజు పాటు బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు గోపి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వ లన చేసారు.అనంతరం సమావేశంలో ప్రారంభోపన్యాసం చేస్తూ రాష్ట్రంలో బిసి సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్నదేమి లేదన్నారు.దేశ వ్యాప్తంగా బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పనిచేస్తున్న పార్టీ బిజెపి అన్నారు. డినోటిఫైడ్ ట్రైబ్స్ కోసం ప్రధాన మంత్రి 10వేల కోట్ల బడ్జెట్‌ను ప్రత్యేకంగా కేటాయించారన్నారు. కేంద్ర ప్రభుత్వం వల్లే బిసిలకు సముచిత గౌరవం దక్కుతోందని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అన్నివర్గాల వారిని అభివృద్ధి వైపు మోడీ తీసుకెళ్తున్నారన్నారు. దేశాన్ని ఆర్థికంగా ప్రపంచంలో 5వ స్థానానికి తీసుకెళ్ళిన ఘనత మోడీదేనన్నారు. నిమ్న ≫2

## 'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆంధ్రా'గా ఏపిని ప్రకటించండి

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్



**విజయవాడ,అక్టోబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ప్రభుత్వ అరాచకాలకు పరిమితి లేకుండా పోయిందని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆరోపించారు.అధికార,పాలనా వికేంద్రీకరణపేరిట దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ఏపీ ప్రభుత్వ విధానాలపై పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలు చేస్తున్నారు.ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టే దిశలో ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాను ఒక రాష్ట్రంగా మార్చాలన్నారు.ఏపీ సంయుక్త రాష్ట్రాలుగా ప్రకటించాలని పవన్ కీలక వ్యాఖ్యలు చేసారు. ఏపీ లోని అధికార వైకాంగ్రెస్ పార్టీపై పవన్ కల్యాణ్ ట్వీటరు వేదికగాను,వీడియోల ద్వారాను విరుచుకుని పడుతున్నారు.ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ తనదైన శైలిలో ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ వస్తున్నారు. దేనికీ గర్జనలు? అంటూ ఆయన నిన్న ట్వీటరు వేదికగా రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఈ నెల15న అధికార పార్టీ తలపెట్టిన విశాఖ గర్జన కార్యక్రమాన్ని ఆయన ఏద్దేవా చేసారు,అస్సలు ఈ కార్యక్రమం ఎవ్వరి కోసమని ప్రశ్నించారు.ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం కూడ వైకాంగ్రెస్ పార్టీపై ఘాటైన విమర్శలు చేశారు.ఈ మేరకు ఆయన ట్వీట్‌లు చేశారు. ఏపీని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆంధ్రగా ప్రకటించాలని పవన్ ఎద్దేవా చేశారు. వికేంద్రీకరణే సర్వతోముఖాభివృద్ధికి మంత్రం అనుకుంటే మూడు రాజధానులే ఎందుకు, 26 జిల్లాలను రాష్ట్రాలుగా ప్రకటించి,26 రాజధానులను ఏర్పాటు చేయమన్నారు. చట్టం,న్యాయవ్యవస్థ,రాజ్యాంగానికి మీరు అతీతం అన్నట్లు భావిస్తుంటారని,అలాగే ప్రవర్తిస్తుంటారని కదా,ప్రజల అభిప్రాయంతో సంబంధం లేదు కదా వీకు ఏ మాత్రం సంకోచించకండన్నారు,రాష్ట్రంలో వైకాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని అమలు చేయంటూ వ్యంగ్యంగా ట్వీట్ చేశారు. పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో పరిపాలన వికేంద్రీకరణ అంటుందోనంటూ నిలదీసారు. ఆయన ట్వీట్‌లపై అధికార వైకాంగ్రెస్ ≫2

## నెల్లూరు పౌరసరఫరాల సంస్థలో నిధులు పక్కదారి!

### రెండున్నరేళ్లలో రూ. 29కోట్లు స్వాహా!
### ఔట్‌సోర్సింగ్ ఉద్యోగే పాత్రధారి?



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరులోని జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్ సెక్షన్ వేదికగా అక్షరాలా రూ. ఇరవైతొమ్మిది కోట్ల డెబ్బై ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల నాలుగు రూపాయలు (రూ. 29,78, 28,804)నిధుల పక్కదారి పట్టాయి. జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ అవినీతి భాగోతం అంతర్గత ఆడిట్‌లో బయటపడింది. 'పౌరసరఫరాలసంస్థలో పక్కదారి పట్టిన నిధులు' పేరిట వార్త దినపత్రిక ఆదివారం జిల్లా టాబ్లాయిడ్‌లో ప్రచురించిన కథనానికి స్పందించిన రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారులు, జిల్లా అధికారులు ఈ వైనంపై ఆరా తీయడంతో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్‌సెక్షన్‌లో పనిచేస్తున్న ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఈ భారీస్కామ్‌కు ప్రధాన సూత్రదారి కావడం గమనార్హం. 2020-21, 2021-22, 2022-23 (సెప్టెంబర్ నెల)కు సంబంధించి రెండువారాలుగా ఆడిట్ జరుగుతుండగా ఆ సమయంలోనే రూ. 68.79కోట్లు ప్రభుత్వ నిధులు పక్కదారిపట్టినట్లు బయటపడింది. పౌరసరఫరాసంస్థకు సంబంధించిన అద్దెగోడవున్లకు చెల్లించాల్సిన అద్దె డబ్బులతో పాటు. ధాన్యం తోలిన రైతులకు చెల్లించాల్సిన రవాణాఛార్జీలు వరకు ఈ ప్రబుద్దులు పక్కదారి పట్టించడం గమనార్హం. మొత్తం రూ. 29.78 కోట్లు కొంతవరకు ఆన్‌లైన్ పేమెంట్ల ద్వారా పక్కదారిపట్టగా మరికొంత చెక్కుల రూపంలో పక్కదారిపట్టడం గమనార్హం. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి, స్టేజ్-2 కాంట్రాక్టర్ వారితో కుమ్మక్కైన కార్యాలయ అధికారులు రూ.లక్షల ≫2

## అధికార లాంఛనాలతో ములాయం అంత్యక్రియలు 2లో


మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

## హైకోర్టును అడ్డుకుంటే ఊరుకోం

### ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

**కడప కార్పొరేషన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** రాయలసీమ వాసులు గతంలో రాజధాని కోల్పోయారు ఇప్పుడు హైకోర్టు వస్తే అభివృద్ధి అవుతుంది. కర్నూలులో హైకోర్టును అడ్డుకుంటే ఊరుకోమని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు. రాయలసీమ అభివృద్ధి కోసం హైకోర్టు కోసం జేఏసీ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. టిడిపి, బిజెపి, సీపీఐలు అన్ని ప్రాంతాలు అభివృద్ధి కావాలని కోరుకున్నారని గుర్తు చేశారు. మూడు రాజధానుల నిర్ణయాన్ని వ్యతిరేకించటం భావ్యం కాదన్నారు. ఉత్తరాంధ్ర వైసీపి ఎమ్మెల్యేలు రాజీనామాలకు భయపడిపోయామనడం సరైంది కాదన్నారు. రాజీనామాలలు చేయడం మాకు కొత్త కాదన్నారు. మంగళవారం కడప నగరంలో వైసిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం రూ.లక్ష కోట్లు వెచ్చించినా ప్రయోజనంలేదు. టిడిపి హయాంలో రూ. 15వేల కోట్లు ఖర్చు చేసిన ఏమి నిర్మించగలిగారన్నారు. ఇప్పుడు మరో రూ.20వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒరిగేది ఏమీలేదని తెలిపారు. కొన్ని నెలలుగా వికేంద్రీకరణపై చర్చలో భాగా కొందరుప్రాంతీయ విద్వేషాలు ≫2




మంగళవారం న్యూఢిల్లీలో ఫిక్కీవార్షిక ఆరోగ్యరక్షణ సదస్సును ప్రారంభించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## 'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆంధ్రా'గా ఎపిని ప్రకటించండి

≫ పార్టీ నేతలు, మంత్రులు ఘాటైన ప్రతి విమర్శలు చేసారు.ఆయన తెలుగుదేశం పార్టీ ఆడించినట్లు ఆడుతున్నారన్నారు.ఆయన ఉండేది హైదరాబాద్‌లోనే అన్నారు.ఆయన విదేశాల్లో సినిమా షూ టింగ్‌ల్లో గడుపుతూ ఏపీలో పరిస్థితులపై అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్నారు. చంద్ర బాబు రాసిచ్చిన స్క్రిప్ట్‌నే పవన్ కల్యాణ్ చదువుతున్నారని ఆరోపించారు.ఆయన ఉత్త రాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి వ్యతిరేకమన్నారు.అధికార పార్టీ నేతల తీవ్ర ఆరోపణల నడుమ తాజాగా పవన్ కల్యాణ్ ట్వీటరు వేదిక ఘాటుగా బదులిచ్చారు. మరో వైపు అమెరికాలోని సౌత్ డకోటాలో ఉన్న మౌంట్ రష్‌మోర్ ఫొటోన్ పవన్ పోస్ట్ చేస్తూ, దాన్ని రుషికొండకు అన్వయించారు. ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛ,విశ్వాసాలకు మౌంట్ రష్‌మోర్ చిహ్నమని పేర్కొన్నారు. రుషికొండ పర్వత శ్రేణుల్లో ఉన్న మౌంట్ దిల్ మాంగే మోర్ ధన,వర్గ, కుల స్వామ్యానికి చిహ్నమంటూ కొంతమంది వ్యక్తులఫొటోలతో ఉన్న కార్టూన్‌ను ఆయన పోస్ట్ చేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా స్వార్ధ ప్రయోజనాల కోసం దురా ర్గంగా వ్యవహరించ వద్దని ఆయన సీఎం జగన్‌ను హెచ్చరించారు.

# కుటుంబ పార్టీల వల్ల బిసిలకు అన్యాయం

≫ వర్గాల వర్గాకరణ చేయమన్న వైసిపి పట్టించుకోవట్లేదన్నారు. వైసిపీ,టిడీపీ పార్టీలు తమలపాకులు బిసిలకు,తాంబూలాలు అగ్ర వర్ణాలకు ఇచ్చారన్నారు ఏపీలో బిసిలకు,ఎస్‌లకు పదవులు ఇచ్చారు కాని వారికి పవర్ ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో మైండ్ గేమ్ పాలిటిక్స్ నడుపుతుంది వైసిపి,క్యాపిటల్ కట్టకుండా నాటకాలు ఆడుతున్నారన్నారు. రాయలసీమను నీళ్ళు ఇవ్వని కెసిఆర్‌పై మాట్లాడే దమ్ము వైఎస్సార్ పార్టీకి లేదన్నారు. నడి రోడ్డుపై రైతులు రాజధాని కోసం నడుస్తుంటే రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. వైసిపి ఇచ్చిన స్క్రిప్టును మంత్రులు,ఎంఎల్ఏలు చదువుతున్నార న్నారు.కుటుంబ రాజకీయాలు,దందాలు, అవి నీతి కోసం ప్రాంతీయ పార్టీలున్నాయన్నారు. బాధ్యతగా ఏపీ అభివృద్ధి కోసం ఆలోచన చేస్తున్న ఏకైన పార్టీ బిజెపి పార్టీ మాత్రమే నన్నారు. 60 సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధి ప్రధానమంత్రి నరేంద్రమోడీ 8 సంవత్సరాల్లో చేశారని,అదే విధంగా అభివృద్ధి విషయంలో బ్రిటన్ దేశాన్ని దాటుకుని ఉన్నామన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. సోలార్ పవర్‌ను విదేశాలకుఇచ్చే పరిస్థితికి త్వరలో చేరుకోబోతున్నామని ఆ విధంగా ప్రధాని నరేంద్రమోడీ బాటలు వేస్తున్నారన్నారు. ఓబిసి మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్సార్లో మాట్లాడుతూ ఓబిసిలకు న్యాయం చేసిన ఏకైక ప్రధాని నరేంద్రమోడీ ఒక్కరేన న్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చినప్పటికి కేవలం ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ వచ్చిన తర్వాత మాత్రమే ఓబిసిలు న్యాయం జరిగిందని పలు ఉదాహరణలు పేర్కొన్నారు. ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పార్థసారథి,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణ రాజు,జిల్లా అధ్యక్షుడు బబ్బూరి శ్రీరాం,ఓబిసి మోర్చా నేతలు పట్నాయక్,వీరాంజనేయులు తదితరులు వేదికను అలంకరించారు.

## నెల్లూరు పౌరసరఫరాల సంస్థలో నిధులు పక్కదారి!

≫ రూపాయల విలువైన సెల్‌ఫోన్లు వాడుతున్నా..రూ. కోట్లాది రూపాయల విలువైన విల్లాలు కొనుగోలు చేస్తున్నా..ఒక్కొక్కరు ఒకటికి మూడు కార్లు, బుల్లెట్‌వాహనాలు కొనుగోలు చేసి తిరుగుతున్నా పౌరసరఫరాలసంస్థ ఉన్నతాధికారులు-జిల్లా యంత్రాంగం పట్టించుకోకపోవడం, జిల్లా మేనేజర్ కార్యాలయంలో ఏం జరుగుతుందో..తెలుసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. భారీస్థాయిలో నిధులు దుర్వినియోగమైనట్లు ఆడిట్‌లో బట్టబయలు కావడం గమనార్హం.

**ఔట్‌సోర్సింగ్ ఉద్యోగే పాత్రదారి..?:** పౌరసరఫరాలసంస్థ జిల్లా మేనేజర్ కార్యాలయంలో అకౌంట్‌సెక్షన్‌లో పనిచేస్తున్న ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగే ఈ భారీ అవినీతికి పాత్రదారిగా నిర్ధారణ అయింది. అయనతో పాటు జిల్లాలో పౌరసరఫరాలసంస్థకు చెందిన ఓ స్టేజ్-2 కాంట్రాక్టర్‌కు కూడా ఇందులో భాగస్వామ్యం వున్నట్లు స్పష్టమైంది. నెట్‌బ్యాంకింగ్ ద్వారా రూ.కోట్లాది రూపాయల నిధులను పంపాల్సినవారికి కాకుండా ఆ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి తన బంధువులకు, స్నేహితుల అకౌంట్లకు పంపినట్లు ఆడిట్ సిబ్బంది గుర్తించడం గమనార్హం. అకౌంట్ సెక్షన్‌కు సంబంధించి ప్రత్యేకంగా ఒక అసిస్టెంట్ మేనేజర్ ఆ పైనా జిల్లా మేనేజర్ వున్నప్పటికీ వారు ఈ అవినీతి భాగోతాన్ని సంవత్సరాలుగా పట్టించుకోకపోవడం విమర్శలకు..అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ మేనేజింగ్ డైరక్టర్-వైస్‌చైర్మన్ వీరప్యాండన్, కమీషనర్ అరుణ్‌కుమార్‌లు గత నెల నెల్లూరుకు రాగా అంతకు ముందు రోజు నుండే జిల్లా పౌరసరఫరాసంస్థ కార్యాలయంలో ఆడిట్ జరుగుతుండడం అది నిన్నటివరకు కొనసాగడం గమనార్హం. మేనేజింగ్ డైరక్టర్-కమిషనర్‌లు వచ్చి వెళ్ళిన మరుసటి రోజే ఈ అవినీతి భాగోతం బయటపడగా జిల్లా మేనేజర్ కలెక్టరేట్ ఆవరణంలోని బ్యాంక్‌కు వెళ్ళి నిర్ధారణ చేసుకున్నట్టు తెలుస్తోంది. ప్రతి అంశంలోనూ అవినీతి జరిగినట్లు నిర్ధారణ చేసుకున్న ఆడిట్ సిబ్బంది ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఆ రికార్డులను విజయవాడకు పంపుతూ తర్వాత రికార్డులను ఆడిట్ చేస్తుండడం గమనార్హం. సదరు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి 2007లో ఉద్యోగంలో చేరగా ప్రస్తుతం రెండున్నర సంవత్సరాలకు సంబంధించే ఆడిట్ జరిగిన నేపథ్యంలో 2007 నుండి ఆడిట్ జరిగితే ఇంకెంత నిధులు పక్కదారి పట్టాయో వెలుగులోకి వచ్చే అవకాశం వుంది.

**డిఎంతోపాటు ఐదుగురు అధికారుల సస్పెన్షన్:** జిల్లా పౌరఫరాలసంస్థ మేనేజర్ కార్యాలయం వేదికగా జరిగిన రూ. కోట్లాది రూపాయల కుంభకోణానికి సంబంధించి ప్రాథమికంగా బాధ్యులుగా గుర్తించిన అయిదుమంది అధికారులపై వేటు పడింది. జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్ పద్మతోపాటు గతంలో నెల్లూరులో పనిచేసి ప్రస్తుతం బాపట్లలో పనిచేస్తున్న సిహెచ్.జయశంకర్ (అసిస్టెంట్ మేనేజర్-అకౌంట్స్),గతంలో నెల్లూరులో పనిచేసి ప్రస్తుతం ప్రకాశంజిల్లాలో పనిచేస్తున్న ఎస్.రాధమ్మ (అసిస్టెంట్ మేనేజర్-జనరల్), నెల్లూరులోనే పనిచేస్తున్న ఎంవీవీడీశర్మ (అసిస్టెంట్ మేనేజర్-జనరల్), నెల్లూరులోనే పనిచేస్తున్న టి.అరుణ్‌కుమార్ (డీలింగ్ అసిస్టెంట్-క్యాష్)లను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ మేనేజింగ్ డైరక్టర్-వైస్‌చైర్మన్ వీరప్యాండన్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. అంతర్గత ఆడిట్‌లో బయటపడ్డ నిధుల దుర్వినియోగానికి సంబందించి వీరిపై ఈ వేటు పడింది. జిల్లా పౌరసరఫరాసంస్థ మేనేజర్ పద్మను సోమవారంరాత్రి విధుల నుండి తప్పించి రాష్ట్ర పౌరసరఫరాసంస్థ కార్యాలయంలో రిపోర్టుచేసుకోవాలని ఆదేశించిన పక్షరోజే ఆమెపై సస్పెన్షన్ వేటు పడడం గమనార్హం.

**అక్షరాలా రూ. 29.78,28.804 కోట్ల నిధులు దుర్వినియోగం:** జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్‌సెక్షన్ వేదికగా జరిగిన ఈ స్కామ్‌లో అక్షరాలా రూ. 29,78,28,804 రూపాయలు పక్కదారిపట్టినట్లు అధికారికంగా నిర్ధారించడం గమనార్హం. టి.సునీల్‌కుమార్ టీమ్‌లీడర్‌గా గల ఆడిట్‌బృందం రెండువారాల పాటు జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలో అంతర్గత ఆడిట్ నిర్వహించింది. 2020-21, 2021-22, 2022-23 (సెప్టెంబర్ వరకు)లకు సంబంధించి జరిపిన ఈ ఆడిట్‌లో ఆ మేరకు (రూ. 29.78 కోట్లు) నిధులు పక్కదారి పట్టడం గమనార్హం. ఆడిట్ బృందం ఇచ్చిన నివేదిక మేరకు 2020-21 ఆర్థిక సంవత్సరంలో 4,26,63,760 రూపాయలు, రూ. 2,25,78,061 రూపాయలు (మొత్తం రూ. 6,52,41,821 రూపాయలు), 2021-22లో 2,59,01,522 రూపాయలు, రూ. 13,11,50072 రూపాయలు ( మొత్తం రూ. 15,70,51,594 రూపాయలు). 2022-23 సెప్టెంబర్ నెల వరకు రూ. 7,55,35,389 రూపాయలు దుర్వినియోగం కావడం గమనార్హం. మొత్తంమీద రూ. 29,78,28,804 రూపాయలు పక్కదారిపట్టినట్లు ఆడిట్ బృందం తేల్చింది. కాగా ఈ నిధులన్నీ ఆన్‌లైన్ పేమెంట్లు రూపంలో-చెక్కులరూపంలో పక్కదారి పట్టడం గమనార్హం. 01.04.2020 నుండి 30.09.2022 వరకు ఎస్‌బీఐ, యుబీఐల ద్వారా ఈ నిధులు ఇతరుల అకౌంట్లలో జమ అయినట్లు ఆడిట్‌బృందం తేల్చింది. ఇందులో రూ. 6,16,03,118 రూపాయలుకలెక్టరేట్‌లోని ఎస్‌బీఐశాఖద్వారా ఆన్‌లైన్ పేమెంట్లు జరిగినట్లు, రూ. 23,62,25,686 రూపాయలు చెక్కులరూపంలో (ఎస్‌బీఐ-యుబీఐ) చెల్లించినట్లు ఆడిట్‌బృందం పేర్కొంది. ఇవన్నీ రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారుల అనుమతి లేకుండా జరిగినట్లు ఈ అనధికార చెల్లింపులలో డిఎం కార్యాలయంలో డేటాఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సందెపూడి శివకుమార్, స్టేజ్-2 కాంట్రాక్టర్ అయిన సిహెచ్.దయాకర్, జి.ప్రశాంతి, చీపురుపల్లిరాజులతోపాటు శివలావణ్య ఏజెన్సీస్ బాధ్యులుగా ఆడిట్ బృందం నిర్ధారించడం గమనార్హం.



మంగళవారం యుపిలో ములాయం భౌతికకాయం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ సిఎం చంద్రబాబునాయుడు

# ములాయంకు కన్నీటి వీడ్కోలు

## అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

### హాజరైన రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్, సిఎంలు ఆదిత్యనాథ్, భూపేశ్ బఘేల్, గెహ్లాట్, కెసిఆర్, మాజీ సిఎం చంద్రబాబు ప్రభృతులు

**లక్నో:** సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో ఘనంగా జరగాయి. మంగళవారం సాయంత్రం ములాయం పార్థివదేహానికి అంత్యక్రియలు పూర్తయ్యాయి. కుటుంబసభ్యులు, అభిమానులు అశ్రునయనాలతో తమ నేతాజీకి అంతిమ వీడ్కోలు పలికారు. ములాయం స్వగ్రామం యుపిలోని మైన్‌పురి జిల్లా సైఫయిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఆయన పార్థివదేహాన్ని తరలిస్తున్నంతసేపు నేతాజీ అమర్ రహే అన్న నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. తండ్రి అంత్యక్రియల్ని ఎస్‌పి అధినేత అఖిలేశ్‌యాదవ్ నిర్వహించారు.

దిగ్గజ నేతకు అంతిమ వీడ్కోలు పలికేందుకు దేశంలోని పలు పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు. దహన సంస్కారాలకు ముందు ఆయన పార్థివదేహాన్ని సైఫయిలోని నుమాయిష్ గ్రౌండ్‌లో ఉంచగా..ఆయా పార్టీల నేతలు నివాళులర్పించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున రక్షణశాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోపాటు పలువురు రాష్ట్ర మంత్రులు ములాయం అంత్యక్రియలకు హాజరయ్యారు. కాంగ్రెస్ నేతలు మల్లికార్జునఖర్గే, కమల్‌నాథ్, ఛత్తీస్‌గఢ్ సిఎం భూపేశ్ బఘేల్, రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్,ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్, ఆర్‌ఎల్‌డి చీఫ్ జయంత్‌చౌదరి, సమాజ్‌వాదీపార్టీ ఎంపి జయాబచ్చన్,ఆమె కుమారుడు అభిషేక్ బచ్చన్, ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్, తదితరులు అంత్యక్రియలకు హాజరైనవారిలో ఉన్నారు.

ములా యం అంత్యక్రియలకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్,ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం చంద్రబాబు నాయుడు కూడా హాజరయ్యారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ములాయం సోమవారం ఉదయం గురుగ్రామ్‌లోని మేదాంత ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన గౌరవార్థం యుపి ప్రభుత్వం మూడు రోజుల సంతాప దినాలను ప్రకటించింది.

# హైకోర్టును అడ్డుకుంటే ఊరుకోం

≫ రెచ్చగొడుతున్నారు. అమరావతి నిర్మాణం పేరుతో భ్రాంతి కలిగించారు. టిడిపి నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశాఉ. ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందనేది సాక్ష్యాలతో అసెంబ్లీలో నిరూపించామన్నారు. అమరావతి రైతుల పాదయాత్ర ఒక బూటకమన్నారు. అమరావతి ఉద్యమం పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం తగదన్నరు. ఒక ప్రాంత ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యాఖ్యానిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు ఉద్యమం చేస్తున్న రైతులు నిజమైన రైతులు కాదని, కమర్షియల్ ఐఫోన్. ఐ వాచ్‌లు వాడుతున్న వారు రైతులు కాదన్నారు. ప్రాజెక్టుల కోసం త్యాగం చేసిన వారు నిజమైన రైతులని తెలిపారు. అసాధ్యమైన రాజధానిని నిర్మించామని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం అక్కడ టి కోట్టు కూడా లేదన్నారు. అమరావతికి పెట్టిన ఖర్చు వైజాగ్‌లో పెట్టి ఉంటే అన్ని విధాలుగా అభివృద్ధి అయ్యేదని పేర్కొన్నారు. కర్నూల్‌లో హైకోర్టు ఏర్పాటును ఎందుకు వ్యతికేరిస్తున్నారని ప్రశ్నించారు. శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టుటను పరిశీలించాలన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రోజుకు ఒక స్టాండ్ మారుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయన తన విధానాలు పలుమార్లు మార్చారన్నారు తెలిపారు. బిజెపి నేతలు కూడా అమరావతి రాజధాని అంటున్నారు. రాయలసీమ డిక్లరేషన్ ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పులి సునీల్ కుమార్, గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ కరిముల్లా, వైసిపి సీనియర్ నాయకులుఅప్జల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సవరణ

11వ తేదీ 'వార్త' మెయిన్ ఎడిషన్‌లో ప్రచురితమైన 'దసరా పండుగసందర్భంగా ఆర్టీసీకి 10 కోట్ల ఆదాయం' వార్తలో మంత్రి కొట్టు సత్యనారాయణ ఫొటో పొరబాటున ప్రచురితమైనందుకు చింతిస్తున్నాం.

**- ఎడిటర్**

## 'హాస్టళ్లకు వెళ్లి సమస్యలు పరిష్కరించండి'

**సచివాలయం, అక్టోబర్11, ప్రభాతవార్త:** జిల్లాల వ్యాప్తంగా ఉండే సంక్షేమ హాస్టళ్లకు వెళ్లి క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకోవాలని డీడీల సమావేశంలో మంత్రి మేరుగ నాగార్జున సూచించారు. సచివాలయంలో మంగళవారం జిల్లా స్థాయి అధికారుల సమావేశం సందర్భంగా హాస్టల్లలో సమస్యలు పెరిగిపోవడానికి వార్డెన్లు ఉండకపోవడం కారణమని చెప్పారు.

# వచ్చే నెల నుంచి ధాన్యం కొనుగోళ్లు

≫ స్మార్ట్ టీవీలు పెడుతున్నాం ఇందుకు అనుగుణంగా ఛానల్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.దీని ద్వారా రైతులకు సంబంధించి చాలా విషయాలపై సమాచారాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వాతావరణం ఎలా ఉంటుందని తెలియజెప్పే పరిస్థితులు ఏర్పడతాయన్నారు.వీటన్నింటి మీద నిరంతరం సమాచారం ఇచ్చే కార్యక్రమం ఈ చానెల్ అన్నారు.ఇది కాక రైతులకు ప్రత్యేకంగా సందేహాలు తలెత్తిన సందర్భంలో అందుకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు వీలుగా 155251 టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఇది కాక రైతు భరోసా కేంద్రాల్లోనే రైతులు ఏవైనా సందేహాలుంటే మన సైంటిస్ట్‌లతో ఇంటరాక్టివ్ పద్దతిలో కుడా సందేహాలు తీర్చడానికి ఒక వ్యవస్దను పటిష్ఠంగా ఏర్పాటు చేయాల్సిందిగా వ్యవసాయశాఖా మంత్రికి,వ్యవసాయశాఖ కార్యదర్శికి ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది.ఇవన్నీ కుడా రాబోయే రోజుల్లో ఆర్బీకె కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా,ఇంకా ఎక్కువగా ఉపయోగపడే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.వరికంటే మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వాటిని పండించాలి. ఈ దిశగా రైతులకు శిక్షణ ఇస్తున్నాం. ఈ ఖరీఫ్‌లో రెండులక్షల ఎకరాల్లో పంట మార్పిడి జరిగింది. రైతుభరోసా కేంద్రాల (ఆర్‌బికె)లో 9వేలకుపైగా బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని మెరుగైన సేవలను అందించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే రైతులకు 1035పైగా కోత యంత్రాల అందజేత లక్ష్యంగా నిర్దేశించుకుని కార్యచరణ చేపట్టినట్లు సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. పౌర సరఫరాలశాఖ మంత్రి కామూరి నాగేశ్వరరావు,ఏపీ అగ్రిమిషన్ వైఎస్ చైర్మన్ నాగిరెడ్డి.ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ,వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనంమాలకొండయ్య. వ్యవసాయ మార్కెటింగ్, సహకార కార్యదర్శి ప్రద్యుమ్న,వ్యవసాయశాఖ కమిషనర్ హరికిరణ్, పౌరస రఫరాల శాఖ వీసీ అండ్ ఎండీ జీ వీరపాండ్యన్, ఏపీఎస్‌డీసీఎల్ వీసీ అండ్ ఎండీజీ శేఖర్‌బాబులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# సుప్రీం కొత్త చీఫ్ జస్టిస్‌గా చంద్రచూడ్!

≫ సిజెఐ పేరును సిఫారసు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం కిందటి వారమే సిజెఐ యుయు లలిత్‌ను కోరిన విషయం విదితమే. ఇది వరకు సుప్రీంకోర్టు జస్టిస్‌గా పనిచేసిన ఎన్వీ రమణ ఆగస్టు 26వ తేదీన పదవీ విరమణ చేశారు. ఆయన తర్వాత దేశ 49వ సిజెఐగా జస్టిస్ లలిత్ బాధ్యతలు స్వీకరించారు. న్యాయమంత్రిత్వ శాఖ ప్రోటోకాల్ ప్రకారం తన వారసుడెవరనే విషయాన్ని సిజెఐ నెల రోజులు ముందుగానే కేంద్ర ప్రభుత్వానికి తెలియచేయాల్సి ఉంటుంది. సిజెఐ పదవీ విరమణ తేదీకి 28 నుంచి 30 రోజుల ముందుగానే వారసుడిని పేరును వెల్లడించాల్సి ఉంటుంది. ఆ సంప్రదాయాన్ని అనుసరిస్తూ సిజెఐ యుయు లలిత్, సీనియారిటీ పరంగా జస్టిస్ డివై చంద్రచూడ్‌ను తన వారసుడిగా సిఫారసు చేశారు. సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా ఆయన ప్రమాణ స్వీకారం చేయడం ఇక లాంఛనప్రాయమే. 2016నుంచి చంద్రచూడ్ సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా కొల్లిజియం సభ్యునిగాపనిచేస్తున్నారు. అంతకుముందు అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను పనిచేసారు. 2000వ సంవత్సరంలో బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా ఆయన కెరీర్‌ను ప్రారంభించారు. అలహాబాద్ హైకోర్టు ఛీఫ్‌జస్టిస్‌గా నియమితులయ్యేంతవరకూ అక్కడే ఉన్నారు. జస్టిస్ డివై చంద్రచూడ్ 1998లో అదనపు సొలిసిటర్ జనరల్‌గా పనిచేశారు. 2013లో తొలిసారిగా అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలను స్వీకరించారు. 2016లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నామినేట్ అయ్యారు. జస్టిస్ చంద్రచూడ్ తండ్రి జస్టిస్ వైవి చంద్రచూడ్ కూడా సిజెఐగా పనిచేశారు. 16వ సిజెఐగా ఆయన బాధ్యతలను నిర్వర్తించారు. 1978 ఫిబ్రవరి 2 నుంచి 1985 జులై 11వ తేదీ వరకు వైవి చంద్రచూడ్ దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. నాడు తండ్రి-నేడు కుమారుడు ఈ అత్యున్నత పదవిని అధిరోహించినట్లయింది. ముంబయి వర్సిటీలో ప్రొఫెసర్‌గా కూడా పనిచేసారు. అమెరికాలోని ఓక్లహామా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లాలో కూడా పనిచేసారు. యేల్‌లాస్కూలు, విట్‌వాటర్‌స్రాండ్ దక్షిణాఫ్రికా, హార్వర్డ్ లా యూనివర్సిటీల్లోపనిచేసారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కళాశాలనుంచి గ్రాడ్యుయేట్‌గా ఉత్తీర్ణుడయి అదే వర్సిటీలో లా పూర్తిచేసారు. అక్కడే ఎల్ఎల్ఎం కూడా పూర్తిచేసి హార్వర్డ్ లా స్కూలునుంచి డాక్టరేట్‌కూడా తీసుకున్నారు. ప్రస్తుత సిజెఐ లలిత్ వచ్చే నెల8వ తేదీ పదవీవిరమణచేయనున్నారు. తదనంతరం 50వ న్యాయమూర్తిగా చంద్రచూడ్ బాధ్యతలు స్వీకరిస్తారు. ఒక్కరుగా ఉంటున్న మహిళలు కూడా అబార్షన్లకు అర్హులేనని ఇచ్చిన తీర్పుతోపాటు గోప్యత ప్రాథమిక హక్కు అన్న కేసును సైతం విచారించిన న్యాయమూర్తుల్లో ఒకరు. రామజన్మభూమి స్థల వివాదంపై ఉన్న ఐదుగురుసభ్యుల ధర్మాసనంలో చంద్రచూడ్ కూడా పనిచేసారు. అలాగే గ్యానవాపి మసీదుపరంగా జిల్లా కోర్టుకు బదలాయించి సకాలంలో విచారణపూర్తి చేయాలని కూడా వివాదం లేకుండా సర్దుబాట్లు చేసారు.

## వారం - వర్జ్యం

12-10-2022 బుధవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
తదియ రా.01-14; భరణి సా.05-40
వర్జ్యం లేదు
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** వాక్చాతుర్యంతో పనులు చక్కబెట్టుకుంటారు. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. హోల్ సేల్ వ్యాపారులకు లాభం.

**మిథునం:** అనుకోని ధన లాభం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలించే సూచనలు.

**కర్కాటకం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్త్రీలకు అనుకూలం.

**సింహం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. శుభ వార్తలు వింటారు. చర్చలు వాయిదా.

**కన్య:** విదేశాల్లో వున్న ఆత్మీయుల నుండి శుభ సమాచారం అందుకుంటారు.

**తుల:** సాహస యాత్రలు చేస్తారు. కోరుకున్న ఉద్యోగం లభిస్తుంది.

**వృశ్చికం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**ధనుస్సు:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. రియల్ ఎస్టేట్ రంగంలోనివారికి లాభం.

**మకరం:** ఊహించని వార్తలు వింటారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**కుంభం:** శుభ వార్తలు వింటారు. సాహితీ సభలు, సమావేశాల్లో పాల్గొంటారు.

**మీనం:** తాహతుకు మించిన రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:11/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 786428
2nd Prize Rs.7000/- 96700
3rd Prize Rs.3500/-
01369 18283 31231 36172 41770
42884 54281 59893 77144 79460
4th Prize Rs.200/-
0203 0357 1790 2678 3119 5291 5673
6333 9688 9940
5th Prize Rs.100/-
4674 5562 6647 7118 7302 7752 8111
9283 9365 9602
6th Prize Rs.50/-
0260 1409 3403 4867 6187 7567 8751
0498 1411 3506 4924 6194 7577 8839
0556 1428 3532 4959 6237 7620 8999
0633 2134 3535 5023 6253 7672 9072
0710 2182 3660 5099 6706 7710 9100
0794 2343 3673 5203 6755 7781 9271
0874 2344 3855 5378 6774 8153 9547
0918 2477 3865 5578 6949 8262 9635
0993 2717 3932 5622 7007 8297 9730
1086 3006 3984 5778 7130 8468 9958
1207 3015 4116 5782 7185 8533
1355 3049 4207 5867 7298 8680
1357 3262 4500 6068 7344 8682
1376 3318 4633 6118 7439 8726
1392 3337 4671 6138 7525 8735

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 316267
2nd Prize Rs.7000/- 83951
3rd Prize Rs.3500/-
00199 02325 13925 24005 37007
48083 51846 52553 90217 92564
4th Prize Rs.200/-
0475 0896 1112 6034 6624 6788 6931
7590 7619 7822
5th Prize Rs.100/-
0373 1636 1645 4379 4498 4709 5155
6231 6392 6685
6th Prize Rs.50/-
0195 2385 3653 5129 6431 7995 9094
0203 2401 3825 5148 6664 8026 9100
0215 2418 3916 5240 6907 8041 9107
0239 2507 4165 5247 7013 8182 9495
0434 2561 4229 5363 7222 8298 9695
0539 2584 4335 5489 7349 8494 9725
0552 2840 4415 5663 7437 8506 9751
0623 2909 4432 5670 7529 8537 9787
1135 3207 4566 5849 7534 8638 9834
1220 3290 4601 5933 7641 8655 9901
1315 3303 4689 6297 7671 8673
1479 3363 4705 6309 7831 8831
1739 3427 4850 6330 7899 8978
1928 3504 4904 6356 7907 9057
1998 3516 5062 6363 7958 9089

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:11/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 673517
2nd Prize Rs.7000/- 50559
3rd Prize Rs.3500/-
12559 13513 18413 26073 57160
57774 68996 75474 77993 89889
4th Prize Rs.200/-
0206 0582 0827 1543 5711 6083 7221
8501 9533 9605
5th Prize Rs.100/-
0270 0750 2459 3934 4443 5348 5950
6183 6501 9504
6th Prize Rs.50/-
0052 1515 3412 4903 6379 7506 8853
0072 1548 3463 5022 6396 7874 9075
0143 1581 3501 5107 6467 7927 9119
0488 1686 3579 5194 6552 7934 9270
0556 1919 3706 5261 6568 8015 9446
0587 2185 3781 5287 6606 8025 9474
0670 2438 4111 5333 6846 8139 9523
0715 2650 4201 5337 6876 8141 9532
0819 2925 4484 5701 7015 8460 9874
0889 2995 4543 5720 7040 8480 9920
0905 3157 4742 5846 7073 8542
1228 3186 4793 5911 7120 8547
1290 3217 4804 6078 7191 8589
1448 3269 4837 6143 7259 8755
1453 3355 4871 6281 7456 8773

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 467781
2nd Prize Rs.7000/- 40137
3rd Prize Rs.3500/-
03198 04658 28654 32248 41860
49444 61191 61246 65962 92150
4th Prize Rs.200/-
1286 1318 1375 3734 5486 5813 7778
8772 9006 9683
5th Prize Rs.100/-
1374 2103 3046 3197 4238 6274 6930
7622 7843 8686
6th Prize Rs.50/-
0009 0934 3099 4535 6291 7755 8859
0049 1583 3114 4636 6309 7789 8860
0068 1662 3149 4751 6622 8072 8977
0229 1741 3282 4791 6753 8131 9016
0289 1968 3301 4932 6773 8189 9019
0330 2054 3451 5008 6814 8193 9191
0400 2263 3513 5042 7206 8200 9615
0526 2299 3892 5253 7210 8224 9693
0558 2310 3908 5385 7245 8292 9786
0573 2662 3909 5427 7315 8420 9862
0638 2776 3932 5579 7346 8508
0669 2810 4091 5674 7481 8535
0837 2821 4164 5736 7483 8574
0845 2923 4399 5894 7573 8655
0920 3056 4421 6176 7708 8661

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:11/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 189894
2nd Prize Rs.7000/- 84353
3rd Prize Rs.3500/-
02138 18654 30712 35485 37445
40770 49854 77873 84007 84752
4th Prize Rs.200/-
0658 1793 5376 5947 6816 8011 8613
8786 8807 8877
5th Prize Rs.100/-
0530 3673 4240 5560 7133 7841 8738
9619 9652 9797
6th Prize Rs.50/-
0026 1627 2926 4516 6340 7664 9382
0135 1629 2937 4594 6471 7683 9461
0228 1702 3255 4901 6609 7804 9533
0468 1851 3373 4917 6696 7811 9548
0762 1919 3500 5014 6740 8270 9558
0931 1960 3709 5158 6772 8338 9590
0956 2049 3753 5541 6822 8363 9729
0979 2267 3865 5613 6919 8436 9735
0987 2372 3907 5656 6969 8506 9977
1226 2437 3978 5996 7023 8868 9983
1375 2562 4032 6113 7134 8883
1528 2597 4058 6125 7422 9028
1577 2697 4257 6179 7525 9063
1581 2701 4271 6215 7553 9234
1596 2861 4431 6289 7558 9308

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 249639
2nd Prize Rs.7000/- 44124
3rd Prize Rs.3500/-
07291 15044 16402 65090 65470
66242 66302 68462 83158 98266
4th Prize Rs.200/-
0334 1022 1975 2079 3467 3930 4262
6730 7663 7866
5th Prize Rs.100/-
0218 0885 3203 4418 5873 6114 7754
7912 8712 9487
6th Prize Rs.50/-
0000 1330 2901 4606 6060 7046 8908
0094 1353 2975 4770 6068 7276 9035
0159 1502 2997 4839 6184 7307 9044
0219 1514 3193 4846 6314 7316 9208
0250 1671 3251 5008 6330 7357 9444
0253 1797 3471 5061 6342 7390 9465
0359 2170 3643 5262 6442 7597 9477
0436 2254 3963 5436 6494 7627 9549
0482 2282 4066 5496 6500 7676 9787
0706 2443 4218 5652 6518 7705 9917
0725 2477 4317 5659 6714 8056
0814 2506 4346 5720 6847 8245
0888 2526 4393 5798 6873 8765
0926 2645 4560 5896 6910 8826
1207 2697 4589 6010 7006 8896

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:11/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 613202
2nd Prize Rs.7000/- 99046
3rd Prize Rs.3500/-
04881 15651 30538 39492 47293
72623 82144 86748 91221 95573
4th Prize Rs.200/-
1004 4926 5532 5668 5757 6483 7050
7634 7865 8927
5th Prize Rs.100/-
0276 0592 1104 2379 5431 5498 5821
8286 8910 9491
6th Prize Rs.50/-
0040 1200 2794 4191 5353 7476 9118
0121 1202 2930 4419 5493 7607 9149
0167 1242 3022 4532 5745 7666 9374
0169 1546 3049 4600 5758 7853 9425
0400 1784 3103 4607 5966 7894 9452
0427 1878 3279 4654 6191 7903 9546
0543 2039 3557 4806 6312 8071 9553
0572 2160 3622 4901 6314 8161 9583
0670 2218 3646 4940 6476 8246 9697
0695 2230 3916 5045 6627 8369 9953
0774 2356 3937 5102 6639 8371
0811 2378 4025 5271 6659 8466
0874 2631 4063 5309 7000 8550
1001 2709 4077 5333 7029 8615
1166 2736 4119 5345 7309 8817

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 277935
2nd Prize Rs.7000/- 79876
3rd Prize Rs.3500/-
09745 17432 18905 45406 74247
74464 83529 84875 93991 98984
4th Prize Rs.200/-
1562 2238 4526 5321 6185 7125 7604
8274 8885 9194
5th Prize Rs.100/-
2152 3404 3751 3868 4849 5931 8544
9156 9214 9688
6th Prize Rs.50/-
0010 1595 3011 4154 5167 6981 8696
0061 1650 3256 4161 5186 6998 8950
0113 1670 3306 4206 5287 7199 9124
0483 1702 3340 4283 5519 7240 9163
0502 1891 3424 4286 5549 7245 9302
0543 2026 3581 4534 5581 7320 9421
0602 2156 3729 4553 5828 7381 9580
0672 2209 3730 4678 5864 7443 9670
0693 2459 3732 4737 5940 7569 9751
0700 2610 3742 4758 6008 7952 9772
0719 2624 3894 4799 6023 8244
0837 2717 3958 4848 6492 8258
0880 2905 4030 4894 6545 8383
0961 2935 4038 4937 6684 8461
1245 2997 4121 5057 6862 8469

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:11/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 728528
2nd Prize Rs.7000/- 37381
3rd Prize Rs.3500/-
13424 14235 18404 26138 30471
54419 66699 72462 87912 96575
4th Prize Rs.200/-
0496 0639 0708 3265 3368 3414 6210
7578 7919 9999
5th Prize Rs.100/-
0421 1114 2015 2050 3967 4844 6160
6566 8227 8800
6th Prize Rs.50/-
0048 0713 2893 4344 6101 7160 9123
0058 0800 3045 4456 6246 7178 9138
0078 0987 3077 5045 6278 7242 9263
0104 1324 3078 5055 6430 7343 9419
0108 1384 3203 5305 6454 7414 9517
0259 1398 3309 5335 6537 7680 9589
0278 1470 3405 5403 6559 8099 9719
0348 2236 3547 5405 6560 8170 9747
0365 2284 3592 5546 6624 8200 9770
0390 2315 3795 5631 6634 8529 9823
0486 2325 3801 5719 6760 8785
0488 2584 3854 5727 6771 8836
0593 2621 3884 5746 6865 8880
0616 2757 3961 5804 6983 9056
0621 2848 4128 5900 7089 9101

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 946437
2nd Prize Rs.7000/- 42140
3rd Prize Rs.3500/-
27076 65514 75342 79662 83537
84882 86354 89051 93653 94835
4th Prize Rs.200/-
2359 3927 4551 5087 5992 7512 8262
8943 9026 9739
5th Prize Rs.100/-
0782 1566 3089 3678 3707 4300 5268
5525 6654 7970
6th Prize Rs.50/-
0050 2017 3235 4545 6258 7492 8775
0086 2025 3289 4695 6267 7554 8863
0162 2141 3348 4790 6348 7566 9116
0198 2255 3363 4808 6576 7641 9119
0466 2259 3418 4889 6668 7668 9138
0677 2421 3620 5039 6759 7729 9162
0775 2478 3670 5075 6764 7835 9360
0810 2630 3754 5209 6782 7927 9370
1176 2671 3802 5217 7014 7995 9589
1242 2712 3839 5371 7021 8360 9811
1342 2732 4129 5463 7023 8434
1387 2851 4138 5606 7069 8566
1506 2914 4158 5840 7290 8602
1661 3022 4178 5860 7325 8723
1812 3191 4469 6190 7479 8763

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:11/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 351406
2nd Prize Rs.7000/- 73410
3rd Prize Rs.3500/-
16441 27747 38643 49228 51118
62596 62815 73620 84231 95320
4th Prize Rs.200/-
0864 1765 1963 2354 4750 5217 6940
7008 7235 8596
5th Prize Rs.100/-
3387 4046 4781 5054 5497 6090 7761
8120 9043 9046
6th Prize Rs.50/-
0142 1529 3093 4336 6290 7139 8333
0274 1550 3169 4423 6425 7177 8593
0395 1827 3207 4590 6484 7277 8675
0463 1884 3217 4819 6521 7324 8857
0539 2008 3221 4831 6544 7359 8938
0690 2026 3226 5171 6558 7461 9071
0760 2127 3318 5183 6630 7616 9102
0887 2293 3440 5216 6633 7637 9524
1030 2437 3755 5479 6682 7988 9904
1056 2542 3895 5650 6717 8086 9949
1236 2577 3958 5697 6747 8137
1307 2602 4052 5785 6796 8164
1421 2662 4083 5786 6819 8189
1433 2707 4093 6206 6836 8250
1526 2751 4220 6273 7065 8319

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 672798
2nd Prize Rs.7000/- 59224
3rd Prize Rs.3500/-
15971 26672 37264 37855 48658
59671 61544 72340 83624 94572
4th Prize Rs.200/-
0503 2196 4176 4406 4476 5231 6227
6798 7963 9617
5th Prize Rs.100/-
0217 3068 3535 5300 5564 6531 7305
8063 9099 9674
6th Prize Rs.50/-
0134 1401 3550 5126 6605 7526 8901
0235 1411 3560 5249 6718 7561 9360
0251 1482 3606 5301 6736 7619 9563
0284 1592 3642 5532 6771 7648 9566
0443 1623 3774 5702 7031 7983 9568
0461 1631 3908 5791 7060 8128 9586
0468 1891 3947 5961 7144 8161 9745
0499 1902 3953 5970 7228 8171 9776
0581 2086 3979 6131 7277 8204 9811
0623 2178 3984 6163 7346 8221 9911
0825 2472 4109 6380 7359 8231
0951 2536 4535 6423 7380 8505
1091 2902 4644 6488 7426 8604
1223 3166 4740 6490 7439 8695
1242 3507 4900 6571 7489 8787

# భక్తుల 'మొర' వినేదెవరు!?

## సర్వదర్శన క్యూలైన్లలో తోపులాటతో గొడవలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ...కిలోమీటర్ల దూరం విస్తరించిన చాంతాడంత క్యూలైన్లు ....గంటలుగంటలు నిలబడి ఓపికన శించిన భక్తులు ముందువెనుకా వెళ్ళే సమయంలో తోపులాట గొడవలు పడుతున్నారు. ప్రధానంగా సర్వదర్శనం క్యూలైన్లలో తరచూ ఎదురవుతున్న సమస్యలు. తిరుమల వైకుంఠమ్ వెలుపల అదనపు క్యూలైన్లను పర్యవేక్షించే వారే లేకపోవడం, అడపాదడపా శ్రీవారిసేవకులు తాగు నీరు, అల్పాహారం, కాఫీ సరఫరా చేస్తున్నా మిగిలిన సమయాల్లో బారులు తీరిన క్యూలైన్లలో పరిస్థితిని పట్టించుకునే కరువయ్యారంటే అతిశయోక్తి లేదు. గత వారం రోజులుగా తిరుమలకొండపై పెరిగిన విపరీత భక్తుల రద్దీతో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్- 1,2 కంపార్టుమెంట్లు, క్యూలైన్లు నిండిపోయి నారాయణగిరి ఉద్యానవనాల క్యూలైన్లు జనంతో కిక్కిరిస్తున్నాయి. అదనపు లైన్లను ఏకంగా పాప వినాశనమ్ మార్గంలోని గోగర్భండ్యామ్ వద్ద నుంచి భక్తులను సర్వదర్శనంలో అనుమతిస్తున్నారు. ఈ అదనపు లైన్లు తిరుమల ఔటర్‌రింగురోడ్డుపై మేదరమిట్ట ప్రాంతంలో అతిథిగృహాల వెనుక అటవీప్రాంతంలో శిలాతోరణం,అక్కడ నుంచి ఎస్వీమ్యూజియం మీదుగా ఏటిసి కారుపార్కింగ్ ప్రాంతంలోని క్యూలైన్లలోనికి చేరుకుంటున్నారు. ఇలా క్యూలైన్లలోనికి చేరుకున్న భక్తులు మలమూత్రవిసర్జనకు వెళ్ళాలన్నా, లేదా ముందువెళుతున్న భక్తులను కొంత పక్కకు పంపి కదలడానికి వీలులేని పరిస్థితి ఉంటుంది. ఈ సమయంలో భక్తుల మధ్య అవగాహన లేకపోతే గొడవలు జరగడం, తోపులాడుకోవడం చోటుచేసుకుంటాయి. తాజాగా సోమవారం మధ్యాహ్నం ఏటిసి కారుపార్కింగ్ ప్రాంతంలోని సర్వదర్శనం క్యూలైన్లలో తమిళనాడు మధురైకు చెందిన భక్తులు గుంటూరు పట్టణానికి చెందిన భక్తుల మధ్య గొడవలు జరిగాయి. ఇక్కడ ఇద్దరు భక్తుల మధ్య భాష తేడారావడం, బేధాభిప్రాయాలతో గొడవకు కారణమైంది. ఈ సమాచారం బయటకు చెప్పేందుకు భక్తులకు ఎలాంటి అవకాశం లేకపోయింది. దీంతో భక్తులే వారిమధ్య గొడవను పరిష్కరించారు. తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగితే తరచూ వైకుంఠం కంపార్టుమెంట్లలో కూడా ఇవే పరిస్థితులు ఎదురవుతుంటాయి. భక్తులు గోవింద నామస్మరణతో ఎంతో భక్తితో తిరుమలకు చేరుకుంటే వారికి కనీసం మనశ్శాంతి లేకపోవడం వంటివి ఇలాంటి ఘటనలకు కారణంగా మారుతున్నాయి.



**హడావిడి...వివిఐపిలతో ఫొటోలకే:** ఏడుకొండలపైకి ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షలాదిమంది భక్తులు వస్తున్నారు. ఇలా వస్తున్న భక్తులను ఎక్కడ నుంచో కొన్నికిలోమీటర్ల దూరం నుంచి క్యూలైన్లలో అనుమతినిస్తున్న టిటిడి అధికారులు భక్తుల కనీస సౌకర్యాలు గాలికి వదిలేయడం, భక్తుల భద్రత, వారికి తగిన రక్షణ కల్పించడంలో విఫలమవుతున్నారు. తిరుమలకు ఎవరైనా వివిఐపిలు వచ్చిన సమయంలో నిఘాభద్రత విభాగం సిబ్బంది, అధికారులు, టిటిడి సిబ్బంది చూపుతున్న హడావిడి సామాన్యభక్తుల సమస్యలపై పట్టించుకోవడం లేదనే విమర్శలు శ్రీవారి భక్తుల్లో వ్యక్తమవుతోంది. తిరుమలకు అల్లంతదూరంలో అటవీప్రాంతంలో క్యూలైన్లు ఏర్పాటుచేసి సామాన్యభక్తులను అనుమతించేదా మాస్తున్న అధికారులు ఆ తరువాత వారికి క్యూలైన్లలో కష్టాలు పట్టించుకోవడంలేదంటే అతిశయోక్తి కాదు. తిరుమలలో జరిగే పర్వదినాలు, ప్రముఖుల పర్యటనల సమయంలో అయితేనే, ఆలయం వెలుప ల నా నా హంగామా చేసే భద్రత సిబ్బంది సామాన్యభక్తుల పట్ల చూపడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సహజంగానే తిరుమలకు దేవుని దర్శనార్థం ప్రముఖులు, వివిఐపిలు వస్తుంటారు. అది వారి వ్యక్తిగత విషయం. అందరి భక్తుల్లాగే ప్రముఖులు వెంకన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అయితే వారిని స్వాగతించి తిరిగి సాగనంపే వరకు టిటిడి సిబ్బంది, భద్రత సిబ్బంది అత్యుత్సాహం మరీ శృతి మించిపోతోందనే బహిరంగ వ్యాఖ్యలు భక్తుల్లోనే వ్యక్తమవుతున్నాయి.



## శ్రీవారిని దర్శించుకున్న అభిషేక్‌బచ్చన్ కుటుంబం

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామివారిని మంగళవారం ఉదయం పారిశ్రామికవేత్త అనిల్‌అంబానీ, బాలీవుడ్ సినీకుటుంబం అభిషేక్‌బచ్చన్ కుటుంబసభ్యులు దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వేర్వేరుగా స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇవో పి.హరీంద్రనాథ్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2023 నూతన సంవత్సర క్యాలెండర్లు, చిత్రపటాన్ని బహూకరించారు. ఆలయంలో, తిరుమలలో భక్తులకు టిటిడి కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.



## భగవంతుని నామస్మరణతోనే ముక్తి
## తిరుమలలో విద్యాధీశతీర్థస్వామి

**తిరుమల,అక్టోబర్11ప్రభాతవార్తప్రతినిధి:**కలియుగంలో భగవంతుని నామస్మరణతోనే ముక్తి కలుగుతుందని ఉడిపి పాలిమర్ మఠం మఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి అనుగ్రహభాషణం చేశారు. మంగళవారం ఉదయం తిరుమలకు చేరుకున్న స్వామి శిష్యులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, గురురాజరావు, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు బహూకరించారు.



## వెంకన్న సేవలో విశాఖపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని విశాఖశారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రసరస్వతిస్వామి దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న స్వామివారికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన స్వామి అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని వెంకన్న మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, గురురాజరావు, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు బహూకరించారు.



## మళ్లీ అనూహ్యంగా పెరిగిన భక్తులు: సర్వదర్శనానికి 40గంటలు

**తిరుమల,అక్టోబర్ 11 ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసిమాసంలో లక్షలాదిమంది భక్తులు తమ ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి మళ్ళీ మంగళవారం ఉదయానికి భారీగా చేరారు. వైకుంఠం-2లో 35కంపార్టుమెంట్లునిండిపోయి క్యూలైన్లు చాంతాండంత దూరం కిలోమీటర్లుకిలోమీటర్లు పెరిగాయి. అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీతో ఔటర్‌రింగురోడ్డులోని క్యూలైన్లలో భక్తులను అనుమతించిన అధికారులు నాలుగుకిలోమీటర్లు చుట్టూచుట్టి భక్తులు వైకుంఠమ్ -2 క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్‌లకు చేరుకునేందుకు 20గంటలు సమయంపైగానే పడుతోంది. కొత్తగా క్యూలైన్లలో మార్పులుచేసి భక్తులను అనుమతించడంతో పెరిగిన భక్తుల రద్దీతో భక్తులు అవస్థలు పడుతున్నారు. బ్రహ్మోత్సవాలు,దసరా సెలవులు ముగిసిన తరువాత మళ్లీ ఉదయానికి భక్తులు లక్షమంది చేరుకోవడంతో కలియుగవైకుంఠం భక్తులతో పోటెత్తుతోంది. తిరుమలలో శిలాతోరణం వరకు చాంతాండంత క్యూలు బారులు తీరాయి. పెరిగిన భక్తుల రద్దీతో మధ్యాహ్నం 12గంటల సమయానికి తిరుమలేశుని సర్వదర్శనానికి 40గంటలు సమయం పడుతోంది. పెరిగిన భారీ భక్తులతో సర్వదర్శనానికి సామాన్యభక్తులు మాత్రం కొండపై తగ్గలేదు. ఐదారుకిలోమీటర్లు దూరం క్యూలైన్లలోనే వెళ్ళాల్సిన పరిస్థితి వచ్చింది. మంగళవారంసాయంత్రానికి దాదాపు లక్షమంది భక్తులు వుంటారని అంచనా. మారిన వాతావరణంతో చలిగాలులు వీస్తున్నా తిరుమలలో భక్తులకు నిజంగా క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడని పలువురు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రంవరకు 55వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు. ఈ రద్దీ ఆదివారం వరకు కొనసాగే అవకాశం వుందని టిటిడి అంచనా వేస్తోంది.

## నిర్మానుష్య ప్రదేశాల్లో దిశ వాహనాల సిబ్బంది ఎక్కువగా గస్తీ తిరగాలి : సిపి క్రాంతి రాణా టాటా



పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న కమిషనర్ క్రాంతి రాణా టాటా

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త:** దిశ వాహనాల సిబ్బంది నిర్మానుష్య ప్రదేశాల్లో ఎక్కువగా గస్తీ తిరగాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ముఖ్యమైన ఫిర్యాదులు,విశేషాల వంటి వాటిని పై అధికారుల దృష్టికి చేరే విధంగా చూడాలని విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.మంగళవారం ఆయన కమీషనరేట్ పరిధిలోని ఎస్‌లు,అధికారులతో తన కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో చిన్న చిన్న సమస్యలలో అలసత్వం ప్రదర్శించకుండా అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని,మహిళా సంబంధిత కేసుల్లో ఎటువంటి అలసత్వం లేకుండా విచారించాలని, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని,బ్లేడ్ బ్యాచ్,రౌడీ,కేడీ, సస్పెక్ట్, గంజాయి సేవించే, విక్రయించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. అవసరమయితే వారికి కౌన్సెలింగ్ చెయ్యాలని పేర్కొన్నారు.అన్ని పోలీస్ స్టేషన్ లలో క్రమం తప్పకుండా ఫుట్ పెట్రోలింగ్,వాహన తనిఖీని నిర్వహించి అనుమానిత వ్యక్తులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు విశాల్ గున్ని, మేరీ ప్రశాంతి,ఇన్‌ఛార్జి డిసిపి కొల్లి శ్రీనివాసరావు,ఎస్‌బి ఏడిసిపి లక్ష్మీపతి,ఎస్‌బి ఏసిపి రవికాంత్,ఏసిపి డాక్టర్ కె.హనుమంతరావు,అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్‌ఐలు, అధికారులు పాల్గొన్నారు.



మొబైల్ కోర్టులో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న మెజిస్ట్రేట్ రామ్మోహన్

## మొబైల్ కోర్టులో రూ.10,360 జరిమానా
### మరలా ఇదే తప్పు చేస్తే చట్ట ప్రకారం చర్యలుంటాయి

**విజయవాడ,అక్టోబరు 11,ప్రభాతవార్త:** ప్రతి మంగళవారం ఒక్కొక్క సర్కిల్‌లో నిర్వహించే మొబైల్ కోర్టులో భాగంగా కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి యు. రామ్మోహన్ సర్కిల్-2 కార్యాలయంలో మొబైల్ కోర్టును నిర్వహించారు. ఇందులో మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహించడం,రోడ్లపై చెత్తను వేయడం,రోడ్లపై పశువులను కట్టివేయడం వంటి కారణాలపై మున్సిపల్ అధికారులు పలువురు వ్యక్తులపై 28 కేసులు నమోదు చేసి సంబంధిత వ్యక్తులను న్యాయమూర్తి రామ్మోహన్ ముందు హాజరుపర్చారు.వారికి న్యాయమూర్తి రూ.10వేల360ల జరిమానాను విధించారు. మరోసారి ఇదే తప్పు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని పేర్కొంటూ వారికి ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు.సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నియంత్రణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలకనుగుణంగా అమలు చేయాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు శానిటరీ సూపర్‌వైజర్లు,శానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటరీ సెక్రటరీలు,ప్రతి రోజు ఆయా డివిజన్‌లలో ప్లాస్టిక్ అమ్మే షాపులను తనిఖీ చేసి అందరూ విధిగా ప్లాస్టిక్ బ్యాన్‌ను అమలు చేయాలని ఆదేశించారు. కోర్టు నిర్వహణలో బెంచి క్లర్క్ గేదెల కుమార్,ఎస్‌టిసి క్లర్క్ కొత్వాల్ అఫ్జల్ ఆలి,చారి,సూపరింటెండెంట్ రామకృష్ణ,ఎపిపి సిద్ధిక్ అహ్మద్,జోనల్ కమిషనర్,హెల్త్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు,ఇతర అధికారులు,కక్షిదారులు పాల్గొన్నారు.

## పద్మావతిలో 729 గుండె శస్త్రచికిత్సలు
### ఎస్వీ ఆపన్న హృదయాలయం పథకం ఏర్పాటు

**తిరుమల,అక్టోబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం(గుండె శస్త్రచికిత్సల ఆస్పత్రి)లో ఏడాదికాలంలో 729 గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించి, చిన్నారులకు పునర్జన్మ ప్రసాదించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. పద్మావతి చిన్న పిల్లల హృదయాలయంలో తిరుపతి జెఇఒ వీరబ్రహ్మాం, సిఎంఒ మురళీధర్, చిన్నపిల్లల హృదయాలయం ఆర్‌ఎంఒ డాక్టర్ భరత్‌తో కలసి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ 11న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 70 పడకలు,3 ఆపరేషన్‌థియేటర్లతో ఆస్పత్రిని ప్రారంభించారన్నారు. ప్రారంభమైన ఏడాదిలోనే దేశంలోనే అత్యున్నత వైద్యసేవలు అందించే 10 ఆస్పత్రులలో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. లక్షలాది రూపాయలు ఖర్చుచేసి ఆపరేషన్లు చేయించే స్థోమత లేని పేద తల్లిదండ్రులకు వైఎస్ఆర్ఆరోగ్యశ్రీ క్రింద రాష్ట్ర ప్రజలు, ఆయుష్మాన్‌భారత్ ద్వారా ఇతర రాష్ట్రాల రోగులకు ఉచితంగా చికిత్సలు అందిస్తున్నామన్నారు. ఒక గుండె శస్త్రచికిత్సకు లక్షల రూపాయలు ఖర్చుఅవుతుందని, ఆ ఖర్చును భరించే దాతల కొరకు శ్రీవేంకటేశ్వర ఆపన్న హృదయాలయం స్కీమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్కీంకు విరాళాలు అందించే దాతలకు ఐదు బ్రేక్ టిక్కెట్లు అందిస్తున్నామన్నారు. ఒక పేషెంట్‌కు సర్జరీ చేసిన అవకాశం వస్తుందన్నారు. ఇప్పటివరకు ఎస్వీ ఆపన్న హృదయలయం స్కీమ్‌కు 150మంది దాతలు విరాళాలు ఇచ్చారన్నారు. జీవన్‌దాన్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసినట్లు, దాతలు ఎవరైనా గుండె ఇస్తే పిల్లలకు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఒ చెప్పారు. ప్రముఖ వైద్యనిపుణులు ఆస్పత్రిలో ఉన్నారని ఆయన తెలిపారు. రోగులకు మరింత త్వరితగతిన నాణ్యమైన వైద్య సేవలు అందించవచ్చని చెప్పారు. త్వరలో స్టేట్ ఆఫ్ ద ఆర్ట్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.



## భారత్ జోడోను విజయవంతం చేద్దాం
### మాజీ మంత్రి రఘువీరారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు

**అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో :** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జూడో యాత్ర ఆంధ్రలో ప్రవేశించనుండటంతో మడకశిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి రఘువీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్వగ్రామం నీలకంఠాపురంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి అతని స్వగృహంలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్‌జోడో పాదయాత్ర ఈ నెల 14వ తేదిన కర్ణాటక రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం అనంతపురంజిల్లా రాయదుర్గం నియోజకవర్గం డి హీరేహాళ్ మండలం మొలకలమూరు గ్రామంలో ఆ యాత్ర ప్రవేశం కానుంది. అందుకు ఈ యాత్రలో వస్తున్న వారికి స్వాగతం పలికి రఘువీరారెడ్డితోపాటు నియోజకవర్గంలో దాదాపు 50వాహనాల్లో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నట్లు అందుకు అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. దేశంలో భారతీయ జనతాపార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రజలపై ధరభారం మోపడం, ఆ పార్టీ అనుసరిస్తున్న ప్రజా బ్యతిరేక నిర్ణయాల గురించి ప్రజలకు తెలియ జేయడానికి రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్ర చేపట్టారని అందులో భాగంగా మన రాష్ట్రంలో ఈ నెల 14తేదీన ఉండటంతో అక్కడికి వెళ్లి వారికి స్వాగతం పలికి, దాదాపు తొమ్మిది కిలోమీటర్ల మేర మన రాష్ట్రంలో అనంతపురం జిల్లాలో పాదయాత్ర చేరుతుందని పేర్కొన్నారు. ఈ యాత్రలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన మండల కన్వీనర్లు, ముఖ్యనాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పిటిసిలు తదితరులతో ఈ యాత్రపై రఘువీరారెడ్డి చర్చించారు.



జోడో యాత్రకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో చర్చిస్తున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

## రేపూడి విఆర్వో సస్పెన్షన్

**ఎ కొండూరు, అక్టోబరు 11 ప్రభాత వార్త :** ఎన్‌టిఆర్‌జిల్లా ఎ కొండూరు మండలం పాతరేపూడి గ్రామానికి చెందిన బోదనపు వెంకయ్యకు చెందిన సాగు భూమి రికార్డులను తారుమారు చేసి, ఆ సన్నచిన్నకారు మృతికి కారణ మైన విఆర్వో ఎస్‌కె నాగుల్ మీరాను రికార్డుల అవకతవకల పరిశీలన అనంతరం సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఢిల్లీరావు విలేకరులకు తెలిపారు. ఈ విఆర్వో తో పాటు గతంలో పనిచేసి బదిలీపై వెళ్ళిన తహశీల్దార్, ప్రస్తుత ఆర్‌ఐ'లపై కూడా శాఖాపరమైన విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పురాణం అప్పయ్యనుండి 99లో కొనుగోలు చేసిన బోదనపు వెంకయ్యకు భూమి రిజిస్ట్రేషన్ కాకుండా, భూస్వామి అప్పయ్యకు వత్తాసుపలికి, అవినీతికి పాల్పడిన విఆర్వో'ను కలెక్టర్ విధుల నుండి సస్పెండ్ చేయడం పట్ల మండల ప్రజలు, రైతులు కలెక్టర్ ఢిల్లీరావు నిర్ణయాన్ని హర్షించారు. అలాగే గతంలో పనిచేసి బదిలీపై వెళ్లిన తహశీల్దార్‌ను ప్రస్తుతం ఎ కొండూరులో పనిచేస్తున్న రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌పైశాఖాపరమైన చర్యలుతీసుకొని సస్పెండ్ చేయా లని మండలంలో సన్న,చిన్నకారు రైతులు, ప్రజలు కలెక్టర్ ఢిల్లీరావుకు విజ్ఞప్తి చేశారు.

## తాడేపల్లిగూడెంలో రేపు వాసవీ మాత వెండి రథోత్సవం
### చినజీయర్ స్వామి రాక

**తాడేపల్లిగూడెం,అక్టోబర్11,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఈ నెల 13వ తేదీ గురువారం శ్రీ వాసవీ మాత వెండి రథోత్సవం జరగనుంది. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి చేతులు మీదుగా గురువారం సాయంత్రం 3గంటల 6 నిముషాలకు వాసవీ మాత వెండి రథోత్సవాన్ని ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి చెన్ననాగేంద్రరావు, ప్రధాన కార్యదర్శి మండ బ్రహ్మాజీ, కోశాధికారి నున్న బాల త్రిపుర సుందరరావు,ఉత్సవకమిటీ ఛైర్మన్ చలంచర్ల మురళి,కోఛైర్మన్ ఒబిలిశెట్టినటరాజ్, రథోత్సవ కమిటీ ఛైర్మన్ చలంచర్ల హరిప్రసాద్‌లు మాట్లాడారు.

## మిలాద్ ఉన్ నబీ సూఫీ మహాత్ముల ఉర్సు
### విశ్వ మానవ కళ్యాణానికి వేదికగా హిందూ ముస్లిం

**ఎ కొండూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బొగ్దాద్ నఖీబుల్ ఔలియా నిరతాన్నదాత బాబా హాజరత్ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బొగ్దాది బాబా ఆశీస్సులతో జగత్ ప్రవక్త హాజరత్ మొహమ్మద్ ముస్తఫా సల్లాల్లాహు అలైహివ సల్లం వారి జన్మదిన వేడుకలు, అలాగే కలియర్ షరీఫ్‌లో



నఖీబుల్ ఔలియా వద్ద జెండా గంధ మహోత్సవంలో పీఠాధిపతి, భక్తులు

వేంచేసి వున్న హాజరత్ అలావుద్దీన్ అలీ అహ్మద్ సాబిర్ పాక్ (ర.జి) మహాత్ముల ఉర్సు గంధ మహోత్సవాన్ని పురస్కరించుకొని దర్బార్‌లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకొని బాబా వారి భక్తులతో దైవ చింతనతో కళకళలాడుతుంది. ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది జగత్ ప్రవక్త మిలాద్ ఉన్ నబీతో పాటు కలియర్ సాబిర్ పాక్ ఇంకా సూఫీ మహాత్ములు అజ్మీర్ హాజరత్ ఖ్వాజా బాబా, నాగపూర్ బాబా తాజుద్దీన్ మహాత్ముల ఉర్సు ఉత్సవాలు, జెండా గంధ మహోత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా, ఆనందోత్సాహాలతో నఖీబుల్ ఔలియా వారసుడు రెండో పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ ఆధ్వర్యంలో కులమతాల కతీతంగా విచ్చేసిన భక్తులు బాబా దర్బార్‌ను సందర్శించి దువా (వేడుకలు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాజా మొహియుద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని, తద్వారానే మానసిక ప్రశాంతత ఏర్పడి మానవుడిలో అసూయ, ద్వేషం దూరమవుతుందని, అప్పుడే మానవ మనుగడకు సార్ధకత ఏర్పడి సమాజం శాంతి సౌఖ్యాలతో విరాజిల్లుతుందని, ప్రేమ శాంతి కలిగి ఉండాలని అన్నారు. సూఫీ మహనీయుల బాట ఇస్లాం శాంతి బాటకు నిర్వచనమని ఆ బాటను ప్రతి ఒక్కరు అలవర్చుకుని ఇహపర లోకాల్లో ముక్తిమార్గమని అన్నారు. భారతదేశం నలు మూలల నుండి వచ్చిన బాబా వారి భక్తులకు లంగర్ షరీఫ్ (అన్నప్రసాద వితరణ) ఘనంగా నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వాస్తుశిల్పి జాఫర్ సాదిక్, ఖాదర్ బాబు బొగ్దాద్ వేలాదిమంది భక్తులకు ఈ మహాక్రతువులో పాల్గొని ఎటువంటి లోటుపాట్లు రాకుండా లంగర్ షరీఫ్ నిర్వహించారు. అనంతరం అమ్మాజాన్ సమాధిని సందర్శించి భక్తులు ప్రత్యేక దువా చేశారు.

## పదవ బెటాలియన్ ఎస్‌డిఆర్‌ఎఫ్‌లో యోగా, వన్ మినిట్ డ్రిల్ పోటీలు ప్రారంభం

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** పదవ బెటాలిన్ జాతీయ విపత్తుల స్పందన దళం(ఎన్‌డిఆర్‌ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణాజిల్లా గన్నవరం మండలం,కొండపావులూరు గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహి స్తున్నారు.సౌత్ సెంట్రల్ జోన్ యోగా,వన్ మినిట్ డ్రిల్ పోటీల ఈ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నాయి.10వ బెటాలియన్ కమాండెంట్ జాహీద్ ఖాన్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోటీలను ఆయనే ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడలలో పాల్గొనడానికి వచ్చిన ఎన్‌డిఆర్‌ఎఫ్ ఒడిస్సా, మహారాష్ట్ర, తమిళనాడులకు చెందిన మూడు,నాలుగు,ఐదు,పదో బెటాలియన్ జవాన్లు ఫ్లాగ్ మార్చ్ చేసి ముఖ్య అతిథికి సైనిక వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ జాహీద్ ఖాన్ మాట్లాడుతూ ఈ యోగ,వన్‌మినిట్ డ్రిల్ పోటీల ముఖ్య ఉద్దేశ్యం విపత్తుల సమయంలో జవాన్లలో శారీరక,మానసిక ధృఢత్వాన్ని పెంచడానికి, పోటీతత్వాన్ని పెంచడానికి ఉపయోగపడతా యన్నారు. వన్ మినిట్ డ్రిల్ పోటీల్లో 11 ఈవెంట్స్ ఉంటాయని, ఇందులో విపత్తుల సమయంలో ఉపయో గించే పరికరాలపై పోటీ ఉంటుందని పోటీలు నియమ నబంధనలకు లోబడి జరుగుతాయన్నారు.బుధవారం నిర్వహించే ఈ యోగా పోటీల్లో ఐదు ఈవెంట్స్ ఉంటాయని 1.యోగసనా2.కళాత్మక యోగ 3.కళాత్మక యోగ జంటగా 4.రిథమిక్ యోగ 5.యోగా నృత్య పోటీలుంటాయన్నారు. యోగా,వన్ మినిట్ డ్రిల్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు విన్నర్,రన్నర్స్‌కి గోల్డ్ మెడల్స్,సిల్వర్ మెడల్స్‌తో సత్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదో బెటాలియన్ రెండో కమాండెంట్ నిరంజన్ సింగ్,డిప్యూటీ కమాండెంట్స్ జఫూల్ ఇస్లాం,సుఖీంద్ దత్త,అఃలేష్ చౌబీ,ఇనస్పెక్టర్ గోపాల కృష్ణ,ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు,సబార్డినేట్ అధికారులు,జవాన్లు పాల్గొన్నారు.



పదవ బెటాలియన్ ఎస్‌డిఆర్‌ఎఫ్‌లో యోగా,వన్ మినిట్ డ్రిల్ పోటీలు ప్రారంభ కార్యక్రమంలో కమాండెంట్ జాహీద్ ఖాన్

వార్త


మంచిదారిలో పోటీ ఎప్పుడూ మంచిదే. భావ చౌర్యం చేసే పోటీ మాత్రం మంచిది కాదు.

-జాన్ లాసెటర్

# చేజారుతున్న శాంతిభద్రతలు!

శాంతిలేనిదే అభివృద్ధి లేదు. ఎంత అభివృద్ధి చేసినా,మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతిభద్రతలు లోపించిన నాడు అవన్నీ బూడిదలో పోసిన పన్నీరే. పూర్వం ఎందరో రాజులు శాంతిభద్రతలు కాపాడడంలో విఫలమై రాజ్యాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత శాంతిభద్రతలు కాపాడేందుకు పాలకులు ఎంతోప్రాధాన్యత ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర చూసినా హోంమంత్రిగా ఎవరు ఉన్నా శాంతిభద్రతల విభాగం ఒక్క సందర్భంలో తప్పా ముఖ్యమంత్రి వద్దనే కొనసాగుతున్నది. దేశవ్యాప్తంగా ఒకటి,రెండు దశాబ్దాలుగా నేరాలసంఖ్య ఊహించని రీతిలో పెరిగిపోతున్నాయి. హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలతోపాటు సైబర్ నేరాలు కూడా లెక్కకు అందడం లేదు. చట్టమన్నా, చట్టాన్ని కాపాడే అధికారులన్నా ప్రజల్లో విశ్వాసం కాదు భయభక్తులు కూడా ఉండాలి. అవి సన్నగిల్లితే హత్యలు,దోపిడీలు ప్రారంభమై అరాచకం ప్రబలుతుంది. ఇటీవల జరిగిన, జరుగుతున్న హత్యలు, దోపిడీలు, అత్యాచారాలు, తదితర నేరాలు చూస్తుంటే చట్టాలన్నా, ఆ చట్టాలను కాపాడే పోలీసులన్నా భయభక్తులు సన్నగిల్లుతున్నాయేమోననిపిస్తున్నది. మొన్న కాకినాడ జిల్లాలో ప్రేమను నిరాకరించిందని ఇరవైరెండేళ్ల యువతిని పట్టపగలు అందరు చూస్తుండగా ఒక యువకుడు గొంతుకోసి ఇష్టానుసారంగా నరికి హత్యచేశాడు. ఒక దశలో ఆ యువతి అటూఇటూ కదలకుండా కాళ్లతో తొక్కిపెట్టి కత్తితో గొంతుకోశాడు. ఆ యువతి అక్కడికక్కడే ప్రాణాలు వదిలింది. పొలాల్లో పనిచేస్తున్నవారు పరుగెత్తుకుంటూ వచ్చి ఆ యువకుడిని పట్టుకొని చెట్టుకు కట్టేశారు. ఆ యువకుడిలో ఏమాత్రం పశ్చాత్తాపం లేదు. పోలీసులకు అప్పగించమని డిమాండ్ చేస్తున్నాడంటే అర్థం చేసుకోవచ్చు. చివరకు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఇక ఉత్తరప్రదేశ్‌లో మొన్న బహిర్భూమికి వెళ్లిన దళిత మైనర్ బాలికపై లైంగికదాడి చేశారు. ఇక రాజస్థాన్‌లో అజీమిర్ జిల్లాలో దళితమహిళను బందీగా ఉంచి సామూహిక అత్యాచారానికి కొందరు కామాంధులు పాల్పడ్డారు. అత్యాచారానికి పాల్పడిన వీడియోను తీసి బయటపెడతామని, డబ్బులు వసూలు చేశారు. పోలీసులు కేసు నమోదుచేసి నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇక జైపూర్‌లో మరో దారుణం జరిగింది. వందేళ్లకుపైగా వయసు ఉన్న వృద్ధురాలి కాళ్లను నరికి వెండి కడియాలు ఎత్తుకుపోయారు. తీవ్ర రక్తస్రావంలో పడివున్న వృద్ధురాలిని కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇలాంటి కేసులు నిత్యం జరుగుతూనే ఉన్నాయి.ఇక కన్నుకు కన్ను, కాలుకు కాలు అనే అటవీక న్యాయాన్ని అనుసరిస్తూ కొందరు హత్యాపరంపరను కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ పాతబస్తీలో ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా మరెన్ని నిబంధనలు విధిస్తున్నా అవేమీ పని చేయడం లేదు. వెంటాడి ప్రజలందరూ చూస్తుండగానే ఈ రాక్షసకాండ కొనసాగిస్తున్నారు. ఇక రాయలసీమలో ఫ్యాక్షన్ తగ్గినట్లు కన్పిస్తున్నా నిన్న హిందూపురంలో ఇంటిదగ్గర కాపుకాచి కారుదిగి లోపలికి వస్తున్నరాజకీయ నేతను కళ్లల్లో కారం చల్లి దారుణంగా హత్యచేశారు. పల్నాడులో అదేరోజు కారుతో గుద్ది హత్యచేశారని మృతిని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇలాంటి హత్యలు, అత్యాచారాలు నిత్యం జరుగుతున్నాయి. గతంలో కడప జిల్లాలో వందలాది మంది ప్రజలు చూస్తుండగా పట్టపగలు ఒక వ్యక్తిని మరొక వ్యక్తి కదలకుండా పట్టుకోగా ఇంకొకరు వేటకొడవలితో అత్యంత కిరాతకంగా కర్కశంగా చనిపోయేవరకు నరికి ఆ తర్వాత తాపీగా నడిచిపోయారు. కొందరు ఈ కిరాతకాన్ని వీడియోలో చిత్రీకరించారు. అలా చంపిన నిందితులు నేరుగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయారు.ఈ హత్యలుఫ్రాక్షన్ కారణంగా జరుగుతున్నాయా? మరే ఇతర కారణాలు? ఏదిఏమైనా ఇవి హత్యలే. అందులోనూ ప్రజలు ప్రత్యక్షంగా వీక్షిస్తుండగా నరికి చంపుతున్నారంటే శాంతిభద్రతలు ఎంత భద్రంగా ఉన్నాయో చెప్పకనే చెబుతున్నాయి. బాధితులు ఎంతటి నేరస్తులైనా నడిరోడ్డులో అంత పాశవికంగా చంపుతుంటే వందలాది మంది వీక్షించారే తప్ప ఒక్కరైనా కాపాడే ప్రయత్నం చేయకపోవడం బాధాకరం. సాధారణ వ్యక్తులు హత్యకు గురైతే పోలీసులు కేసులు నమోదు చేసుకోవడం, కోర్టుకు పంపడంతో చేతులు దులుపుకుంటున్నారు.అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. కోర్టుల్లో జరుగుతున్న జాప్యం ఒక కారణం కాగా, అవసరమైన సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానాల ముందు రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన విజయవాడ నడిబోడ్డులో జరిగిన ఆయేషా కేసు పరిశీలిస్తే దర్యాప్తులోని డొల్లతనమే చెప్పకనే చెబుతున్నది. ఎనిమిదేళ్లు శిక్ష అనుభవించిన తర్వాత ఆ యువకుడికి ఆ కేసుతో సంబంధంలేదనిన్యాయస్థానం తీర్పు ఇచ్చింది నిర్దోషిగా బయటకువచ్చాడు. కానీ అసలు దోషిఎవరు?దర్యాప్తులో ఎందుకు ఇలా జరిగింది? కారణాలేమిటి?కారకులు ఎవరు? అన్నీప్రశ్నలే.ఇలా ఎన్నోకేసులు కోర్టుల్లో వీగిపోతున్నాయి. ఇందుకు రాజకీయాలతోపాటు ఎన్నో కారణాలున్నాయి. రాజకీయాలకు అతీతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకొని త్రికరణశుద్ధిగా అమలు చేస్తే ఇవి రూపుమాపడం పెద్దకష్టం కాక పోవచ్చు. అంతేకాని హంతకులను రక్షించడానికి కేసును నీరుగార్చడానికి అధికారులు తమ చదువును, తెలివిని అధికారాన్ని ఉపయోగిస్తే శాంతిభద్రతలు ప్రశ్నార్థకంగా మారుతాయి. ఈ నేరాల పరంపర ఇలా కొనసాగుతూనే ఉంటుంది.

పేరుపోతే తిరిగి సంపాదించడం కష్టం. జీవితానికి అత్యంత విలువైన ఆభరణాలలో ఒకటైన ప్రవర్తనను కోల్పోవడం అంటే సర్వస్వాన్ని కోల్పోవడమే.



జె.హావెస్

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహం లింకన్

## ప్రజావాక్కు



### ప్రాథమిక పాఠశాలలకు గదుల కొరత

రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాథమిక పాఠశాలలు, గదుల కొరతతో ఇబ్బందులు పడుతున్నవి.ప్రాథమికపాఠశాలలు రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో మండలాల్లో దాదాపుగాప్రాథమిక పాఠశాలకు విద్యార్థులకు సరిపోయేవిధంగా తరగతిగదులు లేకపోవడంతో చెట్ల కింద ఆరుబయట విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించే పరిస్థితి దాపురించింది. ప్రతి యేటా బడ్జెట్లో విద్యారంగానికి అధిక మొత్తంలో నిధులు కేటాయించినా ప్రాథమిక పాఠశాల రూపురేఖలుమారడంలేదు. అనేకప్రాథమిక పాఠశాలలో కరోనా అనంతరం విద్యార్థుల సంఖ్య అధికంగా పెరిగింది. విద్యార్థుల సంఖ్య అనుగుణంగా తరగతి గదులు లేకపోవడం వలన విద్యార్థులు నానాఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు కూడా సతమతమవుతూ ఒక గదిలోనే ఐదు తరగతులను కూర్చుండబెట్టి విద్యాబోధనగావిస్తూ తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంస్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల జాబితాలను సేకరించి ప్రతి తరగతికి ఒక్కో తరగతి గది ఏర్పాటు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జయశంకర్,భూపాలపల్లిజిల్లా

### దొందుదొందే

పది సంవత్సరాల పాటు దేశాన్ని పట్టి పీడించే జన జీవనాన్ని అతలాకుతలం చేసిన యుపిఏ పాలనను మరచిపోవడం దేశ ప్రజలకు సాధ్యంకాదు. వారికి సంబంధించినంతవరకు అది వారికొచ్చిన పీడకల.పీడకలలు మళ్లీమళ్లీ రావాలని వారు కోరుకోలేదు. కాని వెనువెంటనే ఎన్డీయే రూపంలో మరింత భయంకరమైన పీడకల వారి ప్రమేయం లేకుండానే వచ్చేసింది. ఆ కల ప్రజలకు భరించలేనంత బాధ కలిగించింది. ఆ బాధ మళ్లీ కలగకుండాఉండాలంటే 2024ఎన్నికలలో ఈ రెండుకూటములు ఓడిపోవాలి. పేద ప్రజలకు మంచి చేయగల ప్రభుత్వం కేంద్రంలో ఏర్పాటుకావాలి.అలాకాక బిజెపి, కాంగ్రెస్‌లలో ఏ ఒక్క పార్టీ అధికారాన్ని చేపట్టినా ప్రజలకు కష్టాలు తప్పవు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### సకాలంలో వేతనాలు ఇవ్వాలి

ప్రతినెలసకాలంలో జీతాలురాక ప్రభుత్వ ఉద్యోగులు అష్టకష్టాలు పడుతున్నారు. దాదాపుగా పదిహేను తారీఖు వరకు జీతాలు జమవుతున్న పరిస్థితి. రావలసిన బకాయిలు ఎప్పుడు వస్తాయో తెలియని అయోమయం.పండుగలు జరుపుకోవాలంటే ఒకటోతారీఖున జీతాలు పడితేనే కుటుంబ సభ్యులందరితో ఆనందంగా జరుపుకునే వేడుక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీతాలు ఇస్తే ఉద్యోగులకు ఊరట.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, సిద్దిపేట

### భారంగా ఆలయ సేవా రుసుములు

కుటుంబ సభ్యులందరూ ప్రతి యేడాది తమ ఇష్ట దైవాలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడం పరిపాటి.కరోనా కారణంగా రెండేళ్లపాటుపుణ్యక్షేత్రాల సందర్శనకుదూరమైన భక్తులు ఇప్పుడు తీర్థయాత్రలకు క్యూకడుతున్నారు. భక్తుల తాకిడి పెరగడంతో దేవాలయ అధికారులు ఆదాయ మార్గాన్ని పెంచుకునేందుకు అన్వేషిస్తున్నారు.వివిధ రకాల సేవలను రెట్టింపు చేసేశారు. ప్రత్యేక దర్శనాలు, అభిషేకాలు, ప్రసాదాలు, వాహన పూజలు, తలనీలాల టికెట్ ధరలు భారీగా పెంచేశారు. వసతి గదుల రుసుము, వాహనాల టోల్‌గేట్ రుసుములు రెట్టింపయ్యాయి. పూజా సామాగ్రి ధరలు కూడా పెరిగాయి. ఇటీవల ఆర్టీసీ బస్సుఛార్జీలు కూడా భారీగా పెరగడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు పుణ్యక్షేత్రాల సందర్శనకు వెళ్లాలంటే భయపడుతున్నారు.

- చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### హరిస్తున్న పౌరుల హక్కులు

రాజకీయంలో పాలకులు పార్టీలపరంగా ప్రజామోదాన్ని బట్టి ఎన్నుకోబడుతుంటారు. ఆయా పాలకులు వారి పార్టీ అధిష్టాన సిద్ధాంతాలకు,ఒడంబడికలకు,అభిమానానికి కట్టుబడిఉంటారు. ప్రజలకందే సదుపాయాలపై పార్టీల సిద్ధాంతాల ప్రభావముండదు. ఆ ప్రాంతంఅభివృద్ధికి ఎవరు కృషి చేస్తే వారిని ఆయా ప్రాంత వాసులు కనీస కృతజ్ఞతతో అభిమానించి ఆనందిస్తుంటారు. చెడుజరిగితే అదే పంథాలో పుంఖానుపుంఖాలుగా విమర్శలు కూడా గుప్పిస్తుంటారు.ఇవి పౌరులఅభిప్రాయాన్ని వ్యక్తం చేసే కనీస హక్కులు. ఈ భావాభిప్రాయ వ్యక్తీకరణ పౌరునుది కాని పార్టీదికాదు.వీలుంటే మంచిచెడులు వివరించి ఆకట్టుకోవాలితప్ప రాజకీయ ప్రమేయంతో పార్టీలకంట గట్టుకొని బెదిరింపులకు పాల్పడితే పౌరుల హక్కులు హరించినట్లే. ఇది విజ్ఞులు, మేథావివర్గం గ్రహించగలిగి ముందుకు సాగాలి.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### క్రీడా మైదానాలు ఉండాలి

నేడు కొన్ని పాఠశాలలు,కాలేజీలు కేవలం విద్యాబోధనకు మాత్రమే ప్రాముఖ్యం ఇస్తూపిల్లల శారీరకఆరోగ్యం మీద దృష్టిపెట్టడం లేదు. ఇదివరకు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వ్యాయమా తరగతులుండేవి. అందువల్ల పిల్లలు శారీరకంగా కూడా దృఢంగా ఉండేవారు. నేడు విద్యాసంస్థలు కూడా ఈ విషయం మీద దృష్టిపెట్టాలి. తల్లిదండ్రులు కూడా క్రీడామైదానాలు ఉన్న స్కూళ్లు, కాలేజీలలో తమ పిల్లలని చేర్పించాలి. విద్యతోపాటు పిల్లలకు మానసిక ఉల్లాసం కలిగించాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉప ఎన్నికల్లో ఉచితాల ఉప్పెన రానున్నదా?

వచ్చేతరాల ప్రయోజనాల గూర్చి ఆలోచించాల్సిన నాయకగణం తక్షణ ఎన్నికల ప్రయోజనాలనే పరమావధిగా భావిస్తున్నాయనడానికి రాష్ట్రంలోని పార్టీల ఎన్నికల వాగ్దాన పత్రాలు అద్దంపడుతున్నాయనేది అక్షర సత్యం. జనాకర్షణ పథకాలను ప్రారంభించిన తరువాత వాటిని విమరించడం, ప్రజలను మరిపించడం అంత తేలికకాదు. కొత్తవాటిని పెట్టకపోయినా, ఉన్నవాటిని ఊడగొట్టకుండా చూడాల్సిన అవసరం ఏర్పడుతుంది. జనాకర్షణ పథకాల అమలులో ప్రజాధనం ఇతోధికంగా దుర్వినియోగమవుతున్నందున ఇకముందైనా తాము వాటికి వ్యతిరేకమని, శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల జీవన ప్రమాణస్థాయిని పెంచడమే తమ లక్ష్యమని ప్రకటించే స్థాయికి పార్టీలు ఎదగాలి.

డా॥చాగంటి బుచ్చయ్య

మునుగోడులో ఉప ఎన్నికల అలజడి ముంచుకొస్తున్నది. ప్రధాన పార్టీలన్నీ ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టాయి. స్వేచ్ఛాయుత, నిష్పక్షిక ఎన్నికలు ప్రజాస్వామ్యానికి జీవకర్రలాంటివి. గత కాలపు ఎన్నికల్లో వినవచ్చిన ఆదర్శాలు అటకెక్కినాయి. సిద్ధాంత, రాద్ధాంతాలు కనుమరుగయినాయి. తదనంతర కాలపు ఎన్నికల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సమాలోచనలలో ఎన్నికల హామీల పత్రాలు అలరారుతుండేవి. రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాల అభివృద్ధికోసం వివిధ పార్టీలు చేపట్టిన చర్యలు ప్రముఖ చర్చనీయాంశంగా ఉండేవి. ప్రస్తుతం ఇవన్నీ చారిత్రక సత్యాలుగా మారాయి.కాగా ప్రస్తుతం ఎన్నికల తరుణంలో అన్నిపార్టీలు తమఎన్నికల ప్రణాళికలను ప్రకటించడం ఆనవాయితీగా మారింది.వీటన్నింటిలో జనాకర్షణ పథకాలే ప్రముఖంగా ఉంటున్నాయనేది నిర్వివాదాంశం. ఒకవైపు దేశవ్యాప్తంగా ఉచితాలను నిలిపివేయాలని అటు సుప్రీంకోర్టు, ఇటు ఎలక్షన్ కమిషన్ సూచనలు చేస్తుంటే ఈఅంశాన్ని పెడచెవినపెట్టి అనేకనూతన ఉచితాలను పంచడంలో పార్టీలు ఒక దానితో మరొకటి పోటీపడుతున్నాయి. ప్రజల తక్షణ అవసరాల కోసం లక్షలకొద్ది ప్రజాధనాన్ని ఏరులుగా పారిస్తున్నాయి.పార్టీలన్నీ జనాకర్షణ పథకాలే జయకేతనాలని భావిస్తున్నట్లు ఉంది. ఆరునూరైనా, అవాంతరాలెన్ని ఎదురైనా జనాకర్షక విధానాలు అప్రతిహతంగా కొనసాగిస్తామని అన్ని పార్టీలు పోటాపోటీగా ప్రకటనలు చేస్తున్నాయి. ఫలితంగా రాష్ట్రప్రగతి కోసం పనిచేస్తాం, ప్రగతి సాధిస్తాం వంటి మాటల స్థానంలో ఇచ్చుకోవడం, పుచ్చుకోవడం అంశాలు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయని గమనించాలి. పార్టీలన్నీ వనరులను దృష్టిలో పెట్టుకొని వాగ్దానాలు చేయాలని, వనరుల దన్నులేని వాగ్దానాలు నీటి మీద రాతలేనని, పార్టీన్ని ఎడాపెడా జనాకర్షణ పథకాలను చేపట్టడంలో పోటీపడితే దీర్ఘకాలిక అభివృద్ధి ప్రగతి పథకాలకు వనరుల కొరత ఏర్పడే ప్రమాదముందని, పర్యావసానంగా ప్రజల వద్దనుండి వసూలు చేసిన పన్నులు పంపకాలకు, అప్పులతో అభివృద్ధికిక్రృషి చేయాల్సిన అగత్యం ఏర్పడింది. దీర్ఘకాలికంగా రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టక తప్పని స్థితి దాపురిస్తుందని హెచ్చరిస్తున్న వారున్నారు. సిద్ధాంతాలు దీర్ఘకాలిక విధానాల కంటే తాత్కాలికంగా లబ్ధిని చేకూర్చే విధానాలు పథకాల ద్వారా నేడు ఓటర్లను ఆకట్టుకొనే ప్రయత్నంలో రాష్ట్రంలోని పార్టీలు నిమగ్నమై ఉన్నాయి. ఒక్కొక్క పారీ ఒక్కటికి బదులుగా రెండు మూడు హామీ పథకాలను విడుదల చేయడం మరింత ఆసక్తికరమైన అంశంగా భావించాలి. ఎన్నికలు రాగానే పార్టీలన్నీ కొత్త ప్రణాళికతో వాగ్దానాల జడివానలతో ఓటరు ముందుకు వస్తున్నాయి. గెలిచిన తరువాత హామీల తీరు హామీలదే. ప్రభుత్వం తీరు ప్రభుత్వానిదే. నిబద్ధత, చట్టబద్ధత లేని ఈవాగ్దానాలు ఏమైనాయని వెనక్కి తిరిగి ఆలోచించే తీరిక, ఓపిక అధికార పార్టీకి కొరవడుతున్నది. వీటిని గురించి ఓటు వేసిన ఓటరు కానీ, ఎన్నుకోబడిన నాయకుడు గాని వైరిపక్షంగాని పట్టించుకున్న పాపాన పోలేదు. మళ్లీ ఎన్నికలొస్తేనే వాగ్దానాల గొడవ వాటికి గుర్తొస్తుంది. కాగా మతిమరపు మానవ లక్షణమైనందున పాత వాగానాలకు నీళ్లొదిలి కొత్త నినాదాలతో మళ్లీ ఓటరు ముందుకు రాగలుగుతున్నాయి.నిలదీసే చైతన్యంగల ఓటర్లు లేనంతవరకు పార్టీలు నింపాదిగా పబ్బం గడుపుకోగలుగుతున్నాయి. ఎన్నికల బరిలో విజయసాధన కోసం సబ్సిడీలను సాధనాలుగా ఎంచుకుంటే జనాకర్షణ పథకాలే జాతీయవిధానాలుగా మారే ప్రమాదమున్నది. ఒక్క మాటలో పార్టీలన్నీ జనాకర్షణ పథకాలపైనే జైత్రయాత్ర కొనసాగించడానికి యత్నిస్తే రాష్ట్రంలో ముందుతరాల వారికి మనం ఇచ్చేది అప్పులతో కూడిన అంధకారబంధమైన రాజకీయ వారసత్వమే తప్పవేరొకటి కాదని గ్రహించాలి. ఈ నేపథ్యంలో తక్షణ అవసరాలను సమకూర్చడం ద్వారా అందలమెక్కాలనే విధంగా పరిణామం చెందిన పార్టీల నాయకులు ప్రవృతిని మరింత విశ్లేషించాల్సిన



అవసరం ఎంతైనా ఉంది. బ్రిటిష్ పాలనకు చరమగీతం పాడి దేశంలో రాజకీయ ప్రజాస్వామ్యాన్ని ఏర్పర్చుకున్నాం కాని ఆర్థిక ప్రజాస్వామ్యం లేని రాజకీయ ప్రజాస్వామ్యం నిరర్థకం అని గ్రహించడానికి ఎంతోకాలం పట్టలేదు. ఫలితంగా ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పే ప్రయత్నాలు ప్రారంభించాము. ప్రణాళికలే దేశ ప్రగతికి సిసలైన మార్గమని నెహ్రూ నమ్మారు. ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసాయం, పారిశ్రామిక రంగాల ప్రగతికి పటిష్టమైన పునాదులు వేయడం జరిగింది. 1955లో కాంగ్రెస్ సామ్యవాదరీతి సమాజస్థాపనే తన లక్ష్యమని తీర్మానించింది. సంక్షేమ రాజ్యస్థాపనే ప్రభుత్వ ధ్యేయమైనప్పటికీ సంక్షేమ కార్యక్రమాలకు, జనాకర్షణ పథకాలకు మధ్య స్పష్టమైన తేడాను నాటి ప్రభుత్వం గుర్తించిందని గమనించాలి. నెహ్రూ అనంతరం దీర్ఘకాలం దేశపాలనా భారాన్ని నిర్వహించిన ఇందిరాగాంధీసంక్షేమ రాజ్యస్థాపనకు తోడ్పడే ఆదేశసూత్రాల అమలుకే అధిక ప్రాధాన్యతను ఇచ్చింది. సంక్షేమ రాజ్యసేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంకోసం ఆమె ఎంతో కృషి చేశారు. కాగా 1975 జులైలో ప్రవేశపెట్టిన 20సూత్రాల పథకంలో జనాకర్షణ పథకాలు లక్షణాలు కొన్ని గోచరించాయని గమనించాలి. 1977లో ఓటమి, 1980లో తిరిగి అధికారంచేపట్టిన తర్వాత పథకాలలో బలహీన వర్గాలకు రుణసహాయం, ఇళ్లస్థలాల పంపకం, పౌష్టికాహార సరఫరా పథకం వంటివి నూతన 20 సూత్రాల పథకంలో స్థానం సంపాదించుకున్నవి. తదనంతరపు గరిబీ హటావో నినాదం ప్రజాభిమానాన్ని చూరగొని జనాకర్షక పథకాలు చేపట్టడానికి తెరలేపిందనవచ్చు. కాగా 1984లో అధికారంలోకి వచ్చిన రాజీవ్ గాంధీ నాయకత్వంలోని ప్రభుత్వం నూతన ఆర్థిక విధానాల అమలుకే అధిక ప్రాధాన్యతనను ఇచ్చింది. కాగా కాంగ్రెస్‌పార్టీ దేశంలో అనేకరాష్ట్రాలలో కోల్పోయిన అధికారాన్ని తిరిగి పొందగలిగింది. కానీ తమిళనాటమాత్రం పొందలేకపోయిందని గమనించాలి. కారణం ఆ రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు చేపట్టిన జనాకర్షణ పథకాలు జనాదరణకు నోచుకోవడమే. మధ్యాహ్నభోజన పథకాన్ని అక్కడి ప్రజలు మహాప్రసాదంగా భావించారు.బడిపిల్లలకు భోజన పథకం సబ్సిడీ బియ్యం ఉచిత దోవతులు, చీరల పంపకాలతో ప్రారంభమై నేడు టి.వీలు, లాప్‌టాప్‌లు పంచేదశకు జనాకర్షణ పథకాలు చేరుకున్నాయి. తమిళనాడులోని జనాకర్షణ పథకాల పట్ల జనానికి ఉన్న ఆకర్షణను పసిగట్టిన ఎన్టీరామారావు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో వీటికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం సాధించిన తిరుగులేనివిజయాల్లో ఈపథకాలే ప్రముఖ పాత్ర వహించాయనేది జగద్వితమే. తదనంతరం ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో సబ్సిడీలరద్దు, స్వావలంబనమే ముద్దు అనే నినాదం తెరపైకి వచ్చింది. సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి కనీసం రెండు పూటల అన్నానైనా అందివ్వాలనేదే తమ సబ్సిడీ విధానం వెనుక ఉన్న తాత్విక పునాది అని నాటి ప్రభుత్వం తమ విధానాలను సమర్థించుకున్నది. కాగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మొదటి ముందస్తు ఎన్నికల్లో ఇరుపార్టీలు పోటాపోటీగా జనాకర్షణ సేద్యంతో ఓట్ల పంట పండించడానికి ప్రయత్నించాయి. అణగారిన వర్గాలను ఆదుకోవాల్సిన అవసరమున్నప్పటికి ఓటర్లలో ఉచిత వరాల పట్ల మొగ్గుచూపే మనస్తత్వం దీర్ఘకాలంలో అభిలషణీయమైన విధానం కాదనేవారున్నారు. ఇటువంటి విధానాలు ప్రజలలో పరాధీనత భారాన్ని పెంచుతాయని 'చేపలు పట్టడం నేర్పడానికి బదులుగా చేపలను పట్టి ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నది. అనుత్పాదక పథకాలపై పెట్టే ఖర్చు ఆ తరువాత ఆర్థిక వ్యవస్థను గుదిబండలా తయారు చేస్తుందని అంటున్నారు. వచ్చేతరాల ప్రయోజనాల గూర్చి ఆలోచించాల్సిన నాయకగణం తక్షణ ఎన్నికల ప్రయోజనాలనే పరమావధిగా భావిస్తున్నాయనడానికి రాష్ట్రంలోని పార్టీల ఎన్నికల వాగ్దాన పత్రాలు అద్దంపడుతున్నాయనేది అక్షర సత్యం. జనాకర్షణ పథకాలను ప్రారంభించిన తరువాత వాటిని విమరించడం, ప్రజలను మరిపించడం అంత తేలిక కాదు. కొత్తవాటిని పెట్టకపోయినా, ఉన్నవాటిని ఊడగొట్టకుండా చూడాల్సిన అవసరం ఏర్పడుతుంది. జనాకర్షణ పథకాల అమలులో ప్రజాధనం ఇతోధికంగా దుర్వినియోగమవుతున్నందున ఇకముందైనా తాము వాటికి వ్యతిరేకమని, శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రజల జీవన ప్రమాణస్థాయిని పెంచడమే తమ లక్ష్యమని ప్రకటించే స్థాయికి పార్టీలు ఎదగాలి. ●

# తెలుగుభాషను బతికించుకోవాలి!


సి.హెచ్.ప్రతాప్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భాషా సంస్కృతుల పరిరక్షణ దిశగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టిందన్నది నిర్వివాదాంశం. తెలుగు భాషా సంఘాన్ని పూర్తిగా పునరుద్ధరించి వాటికి నిర్దిష్టమైన కార్యక్రమాలను రూపొందించి, పర్యవేక్షణకు ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారు. అధికారికంగా అంతర్జాతీయ తెలుగుభాషా సమావేశాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. ప్రముఖ తెలంగాణ కవుల అముద్రిత రచనలను ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వెలుగులోనికి తీసుకురావడం,తెలంగాణ కవులు,కళాకారులను గౌరవించి వారికి గౌరవ వేతనాలను అందించడం,కాళోజీ ,దాశరథిల పేరిట ప్రతిష్టాత్మక అవార్డుల ప్రదానం,ఆరోగ్య విశ్వవిద్యాలయానికి కాళోజీ పేరు పెట్టడం, తెలంగాణ తెలుగు సాహిత్య అకాడమీ పునః ప్రారంభం వంటి చర్యలద్వారా రాష్ట్రప్రభుత్వం తెలుగు సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించే చర్యలు చేపట్టింది. రాష్ట్రప్రభుత్వం నుండి తెలుగు భాష,సాహిత్య పరిరక్షణకు మరిన్ని క్రియాశీలక చర్యలు ఆశిస్తుండగా,ఈవిద్యాసంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించడం తెలుగు భాషాభిమానులకు కొరుకుడు పడని విషయం అయింది. ఎందరోవిద్యావేత్తలు, శాస్త్రవేత్తలు మాతృభాషలోనే కనీసం పదవ తరగతి వరకు విద్యాబోధనసాగాలని సూచిస్తున్నారు. మాతృభాషలో విద్యాబోధన వలన కలిగే ప్రయోజనాల గురించి ప్రపంచ దేశాలలో కూడా ఎన్నో విస్తృత పరిశోధనలు జరిగాయి. అబ్దుల్ కలాం, శ్రీనివాసన్ రామానుజం, స్వామినాథన్, ఆర్‌కె మీనన్, సర్వేపల్లిరాధాకృష్ణన్,ఎందరో శాస్త్రవేత్తలు, మేధావులు మాతృభాషలోనే చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం తెలుగు భాషాభిమానులకు మింగుడుపడని విషయం. పాశ్చాత్య సంస్కృతి వేగంగా చొచ్చుకొస్తున్న వేళ తెలుగు భాష కాస్తంతైనా బతికిబట్టకట్టగలుగుతోంది అంటే అదిప్రభుత్వ పాఠశాలల దయ వలనే. ప్రాథమిక స్థాయిలో తెలుగులోనే విద్యాబోధన జరిగేలా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్యలు తీసుకోవాలి. తెలుగు భాషాదీపం ఆరిపోకుండా ఉండాలంటే కనీసం ప్రాథమికోన్నత స్థాయి వరకైనా తెలుగు మాధ్యమంలోనే చదవాలని నిబంధన రావాలి. అంతేగాక ఇంటర్మీడియేట్, డిగ్రీస్థాయిలో ద్వితీయ భాషగా సంస్కృతాన్ని ఎంచుకునే అవకాశాన్ని రద్దు చేయాలి. విద్యార్థులందరూ విధిగా తెలుగునే చదివి తీరాలనే నిబంధన పెట్టాలి. తెలుగును 'ద్వితీయ భాష' అని పిలవడమే ఎంతో అసహ్యంగా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ద్వితీయ భాష కావడం ఏమిటి? ఎక్కడి నుంచో వచ్చిన ఆంగ్లం ప్రథమ భాష కావడం ఏమిటి? ఇది మనల్ని అవమానించుకోవడం కాదా? ఈ తీరు మారాలి. జాతి జనులలో తెలుగుభాషా పునాదులు గట్టిపడాలంటే ప్రాథమిక పాఠశాలలోనే తెలుగు భాషా ఉపాధ్యా యులను నియమించాలి. అలాగే భాషాభివృద్ధికి కృషిచేయడానికి తెలుగు భాషకు ఒక మంత్రిత్వశాఖను కేటాయించాలి.అధికార భాషా సంఘానికి కూడా హైకోర్టుకున్న అధికారాలను ఇవ్వాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగును అమలుపర్చకపోతే జరిమానాలు విధించే అధికారం, శిక్షలు వేసే అధికారం, ఉద్యోగులను సస్పెండ్ చేసే అధికారం అధికారభాషా సంఘానికి ఉండాలి. అప్పుడు కాని తెలుగు భాష అమలు సవ్యంగా సాగదు. త్వరగా అంతరించిపోయే భాషలలో తెలుగు భాష కూడా ఉందని యునెస్కో రెండేళ్ల క్రితమే హెచ్చరించినా మాతృభాషను పరిరక్షించుకోవడానికి చేస్తున్న కృషి అతిస్వల్పం. 2020 నుండి నేటివరకు నిరాదరణ కారణంగా ఉన్నో దిన, వార, పక్ష, మాస పత్రికలతోపాటు చాలా ఆన్‌లైన్ పత్రికలు మూతపడినట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. ప్రసార మాధ్యమాలు, సినిమాల ద్వారా తెలుగు భాష దారుణంగా ఖూనీ అవుతోంది. స్కూళ నుండి తెలుగు నెమ్మదిగా మాయమవుతూ పరభాషలు వేగంగా ప్రవేశిస్తున్నాయి. తెలుగువారి ఇళ్లలో తెలుగు తప్ప ఇతర భాషలే వినవస్తున్నాయి. తెలుగు భాషకు నిస్సందేహంగా ప్రమాద ఘంటికలు మొగుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలుగు వారందరూ త్వరగా మేల్కొని భాషను బతికించుకునే ప్రయత్నం చేయాలి. ●

# ఆత్మహత్యల్లో కూలీలే అధికం!

రావుశ్రీ

జాతీయ నేర రికార్డ్స్ బ్యూరో (యన్.సి.ఆర్.బి) 2021 నివేదిక ప్రకారం దేశంలో 2021లో 1,64,033 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు అని తెలిపింది. వీరిలో 42,004 మందిరోజువారీ కూలీలే ఉండుట అత్యంత బాధాకరమైన విషయం. ఆత్మహత్యల సంఖ్యలో 2014లో 12 శాతంగా ఉన్న రోజువారీ కూలీలు నేడు అనగా 2021 నాటికి 25 శాతం ఉండుట దేనికి సంకేతం?ఒకపక్క సెనెక్స్ నిఫ్టీ సూచికలు పైపైకి, మిలియనీర్ల సంఖ్య వేల సంఖ్యలో పెరగడం, జీఎస్టీ వసూలు ప్రతి నెలా లక్ష రూపాయలు పైబడి ఆర్జించుట, బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను పక్కకు నెట్టి మనదేశం ముందుకు వెళ్లడం పైకి చూడడానికి, మాధ్యమాల్లో ముందు వరుసలో ఉండుట చూస్తూ ఉంటే మన అభివృద్ధి మేడిపండు చూడ మేలిమై ఉండు అనే చందంగా ఉంది అని అనుటలో సందేహం లేదు.కనీసం రోజుకు ఒక పూట తిండి లేని జనం కోకొల్లలుగా ఉన్నారు. ఆకలి కేకలు, పోషకాహార లోపంతో దేశంలో సగం మంది జనం ఆక్రందన చెందుతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. దీనికి ప్రధాన కారణం ఉద్యోగ ఉపాధిఅవకాశాలు లేకపోవడం. నిరుద్యోగం రోజురోజుకు సరికొత్త రికార్డు సృష్టిస్తుంది. అధిక ధరలు, నిత్యావసర వస్తువులు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు సామాన్య మానవుడి నడ్డి విరుస్తున్నాయి. దీనికి తోడు గత రెండు సంవత్సరాలు కొవిడ్ కారణంగా పలు పరిశ్రమలు, నిర్మాణ రంగం కుదేల్ అయింది. రోజువారీ పనులు 'ఈవెంట్ ఇండస్ట్రీ' పర్యాటకరంగం వంటివి అన్‌స్కిల్ వర్కర్లకు,సెమీ స్కిల్డ్ వర్కర్లకు పని కల్పించేవిగా ఉండేవి. ఈ కరోనా కాలంలో లాక్ డౌన్, కర్ఫ్యూలతో మొత్తంవ్యవస్థ చిందరవందరగా మారి, వలస కూలీల బతుకులు దుర్భరం అవుతున్నాయి. దిక్కుతోచని పరిస్థితుల్లో ఆఖరి శరణ్యంగా ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. క్రెడిట్ కార్డులు వినియోగం, లోన్‌యాప్‌లు వాడుతూ తిరిగి చెల్లించే పరిస్థితి లేక వందల కొద్దీ ప్రజలు బతుకులు ముగించుట మనం కళ్లారా చూస్తూనే ఉన్నాం. 2021 ఆత్మహత్యల విశ్లేషణ చేస్తే 25.6 శాతం మంది డైలీ వేతనజీవులే (రోజువారీ కూలీలే), 14.1 శాతం గృహిణులు, 12.3 శాతం స్వయం ఉపాధి పొందుతున్న వారు, 9.7శాతం వేతనజీవులు, 8.4శాతం నిరుద్యోగులు, ఎనిమిది శాతంస్టూడెంట్స్, 6.6 శాతం రైతులు, 0.9 శాతం పదవీ విరమణ చేసిన వారు, మిగిలిన 14 శాతం ఇతర వర్గాలకు చెందినవారు. సాక్షాత్తు దేశరాజధాని న్యూఢిల్లీలో ఒక సెంటర్ వద్ద ఉదయాన్నే 200 మంది పనుల కోసం గుమిగూడి ఉంటారు. కేవలం ఒకరికి లేదా ఇద్దరికి మాత్రమే పని దొరుకుతుంది. మిగిలిన వారంతా నిరాశతో వెనుదిరుగుతారు. ఆకలితో పడుకుంటున్నారని తెలిపారు. వారానికి కనీసం రెండు రోజులు



కూడా పని దొరకడం లేదు అని తెలిపారు.కొవిడ్ అనంతరం కూడా నేటికీ అన్ని రంగాలు పూర్తిస్థాయిలో పని ప్రారంభం కాలేదు. అదే సమయంలో స్వస్థలాలకు వెళ్లిన వలస కార్మికులు తిరిగి రాలేదు. దీంతో వ్యవసాయ రంగంలో పనులు చేయడం వల్ల ప్రచ్ఛన్న నిరుద్యోగం పడగ విప్పింది. కష్టానికి తగ్గ వేతనాలు రాక, కుటుంబాలు పోషించడం కత్తిమీద సాములా తయారైంది. దీంతో పిల్లలు చదువులు కొండెక్కినాయి. వివిధ రకాల అనారోగ్యాలు, తల్లిదండ్రుల సంరక్షణ వేతన జీవులపై పెనుప్రభావం చూపుతూ, నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 32 శాతం కుటుంబ సమస్యలతో, ముఖ్యంగా ఒడిషాలో 4,033 మంది అతి ఎక్కువగా కుటుంబ సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నారు. అనారోగ్యంతో ఎక్కువగా ఆత్మహత్య చేసుకున్న వారు పంజాబ్, సిక్కింలో అధికంగా ఉన్నారు. మొత్తం ఆత్మహత్యల్లో ఎక్కువగా 1,09,749 మంది వివాహితులు. మహారాష్ట్రలో అధికంగా 22,207 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. నూటికి 72 శాతం పురుషులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అదే సమయంలో మహిళలు 27 శాతం ఉంటున్నారు. 2020 నుంచి 2021 నాటికి 7.2 శాతం ఆత్మహత్యలు పెరిగాయి అని నివేదికలు చెబుతున్నాయి. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద అర్హులైన వారికి ప్రభుత్వాలు ఆహార ధాన్యాలు ఇవ్వడం ద్వారా కొంతమంది బతుకులు సజీవంగానే ఉన్నా 2011 సెనెక్స్ జనాభా లెక్కల ప్రకారం ఇచ్చుట వలన ఈ దశాబ్దకాలంలో పెరిగిన జనాభాకు సరిగా అందకపోవడంతో ఆకలి బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. జెయన్‌యు అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ రోజువారీ కూలీల బతుకులు చిందరవందర అయ్యాయి అని, నిర్మాణరంగం కుదేల్ అవుటచే పనులు దొరక్క వీరి జీవితాలు దుర్భరం అవుతున్నాయి అని తెలిపారు.కేవలం ఈ ఏప్రిల్-జులై నెలల మధ్య కాలంలో నిర్మాణ రంగం 15శాతం వేగం మందగించింది. ఇటువంటి పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా అర్బన్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ స్కీం అమలు చేసి ప్రతీ ఒక్కరికీ పని కల్పించాలి అని పలువురు పేర్కొంటున్నారు. ఆత్మనిర్భర్ భారత్, గతిశక్తి వంటి పథకాల ద్వారా ఎమ్ఎస్ఎమ్ఇ పరిశ్రమలను బలోపేతం చేయాలి. ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేయాలి. పైపై అభివృద్ధి సూచికలు చూసి మురిసిపోకుండా, వాస్తవంగా దేశంలో ఉన్న పేద మధ్యతరగతి సామాన్య ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులు గుర్తించి, వారి అభివృద్ధికి కృషి చేయాలి. విద్య, వైద్య రంగాలకు నిధులు ఎక్కువగా కేటాయించి ఖర్చు చేయాలి. ప్రజల అందరికీ సామాజిక, ఆర్థిక భద్రత అందించడానికి ఇకనైనా పటిష్ట ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. పన్నుల వ్యవస్థ పునఃసమీక్ష చేయాలి. స్వాతంత్ర్య సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్యవ్యవస్థ నిర్మించడమే నేటి పాలకుల భుజస్కంధాలపై ఉన్న అత్యంత ప్రాధ్యాత కలిగిన అంశం. దేశ శతాబ్ది ఉత్సవాల నాటికైనా భారత ప్రజలందరికీ కూడు, గూడు, గుడ్డ అందించడానికి నేటి పాలకులు కంకణం కట్టుకోవాలి. అదే అందరి ఆశయం కావాలి. ●

# వరద పీడిత పాకిస్థాన్‌లో నోబెల్ గ్రహీత పర్యటన



**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** బాలికలు విద్యావంతులు కావాలని, బాలికా విద్యపై విస్తృత ప్రచారంచేసి తాలిబన్ మిలిటెంట్ల కాల్పులకు గురైన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మలాలా యూసఫ్‌జాయ్ పదేళ్ల తర్వాత మళ్లీ పాకిస్థాన్‌లో పర్యటనకు వచ్చారు. ఇటీవల పాకిస్థాన్‌లో సంభవించినప్రకృతివైపరీత్యాల్లో జరిగిన అపార నష్టంనుంచి కోలుకునేందుకు అంతర్జాతీయ మానవతా సాయం అవసరమని ప్రపంచానికి చాటిచెప్పేందుకే ఆమె పాకిస్థాన్‌లో పర్యటించారు. బాలికావిద్యపై ఆమె విస్తృత ప్రచారంచేస్తుండగా తాలిబన్ మిలిటెంట్లు ఆమెతలకు ఎక్కుపెట్టి కాల్పులుజరిపారు. అప్పటినుంచి ఆమెప్రాణరక్షణకోసం బ్రిటన్‌లో చికిత్సలు పొందింది. ప్రపంచ విద్యా న్యాయవాదిగా ఆమె నోబెల్ శాంతిబహుమతిని కూడా పొందింది. నోబెల్‌పురస్కారం పొందిన పిన్నవయస్కురాలిగా కూడా ఆమె గుర్తింపుపొందారు. ఆమెపై దాడిజరిగే సమయానికి ఆమె వయసు 15 ఏళ్లు.తర్వాత పదిసంవత్సరాలకు ప్రస్తుతం పాకిస్థాన్‌లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాల బాధిత కుటుంబాలను సందర్శించేందుకు ఆమె పాక్‌లో అడుగుపెట్టారు. పాకిస్థాన్ వరదల ప్రభావంపై అంతర్జాతీయ దృష్టిని మళ్లించేందుకు తనవంతు కృషిచేసేందుకే ఆమె రెండోసారి పాకిస్థాన్‌లో పర్యటిస్తోంది. పాకిస్థాన్‌లోప్రకృతి విపత్తులు సంభవించి అత్యధికభాగం వరదనీటి అడుగునే ఉండిపోయాయి. సుమారు 80 లక్షలమంది జనాభా ఇపుడు ఆరోగ్యసంక్షోభం ఎదుర్కొంటున్నారు. 2800 కోట్ల డాలర్లవరకూ ప్రకృతివైపరీత్యాలకారణంగా నష్టం వాటిల్లినట్లు పాక్‌ప్రభుత్వంకూడా అంచనావేసింది.

గత ఏడాది ఆఫ్ఘనిస్తాన్‌లో మిలిటెన్సీ తాలిబన్‌పాలన ప్రారంభం అయినప్పటినుంచి సరిహద్దుల వెంబడి మళ్లీ తాలిబన్ మిలిటెన్సీ పెరుగుతోంది. ఇదిలా ఉంటే ముందురోజు పాఠశాల బస్సుపై జరిపిన దాడిలో ఒక డ్రైవర్‌ను కాల్చివేసారు. మరో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఆ స్కూలునుంచే రెండువేలమంది విద్యార్థులను బయటికిపంపించివేసారు. ఈఘాతుకం పాకిస్థాన్ తాలిబన్ల పనేనని స్థానికులు నిందించినా తాలిబన్లు మాత్రం తాము కాదని ప్రకటించారు.

# భారత్ ఆర్థికవృద్ధి 6.8% మాత్రమే

## వృద్ధిరేటు తగ్గించిన ఐఎంఎఫ్




**వాషింగ్టన్, అక్టోబరు 11:** అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ (ఐఎంఎఫ్)భారత ఆర్థికసంవత్సరం వృద్ధి అంచనాలను 6.8శాతంగా నిర్ణయించింది. 60 బేసిస్‌పాయింట్లు కోత విధించి జిడిపి వృద్ధిరేటు తగ్గుతుందని ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా జీవన వ్యయ సంక్షోభం పెరుగుతోందని, ద్రవ్యోల్బణ సంక్షోభ ఛాయలు ప్రపంచ వ్యాప్తంగా నెల కొనడంతో ఆప్రభావం భారత్ పైనే ఉంటుందని అంచనా వేసింది. అంతకుముందు జులైలో వేసిన అంచనాలకంటే 0.6పర్సంటేజి పాయింట్లు తగ్గించినట్లు వెల్లడించింది.ప్రపంచ ఆర్థిక ముఖచిత్ర నివేదికలను జులైలో విడుదలచేసింది. ఆనాడు భారత వృద్ధిరేటు 7.4శాతంగా ఉంటుందని అంచనా వేసింది. 80 బేసిస్ పాయింట్లుపెరుగుతాయనిక ఊడా వెల్లడించింది. అయితే ఇతర అంతర్జాతీయ సంస్థల తరహాలోనే ఇపుడు ఐఎంఎఫ్ కూడా భారత జిడిపి వృద్ధిరేటును 7శాతంలోపే ఉంటుం దని వెల్లడించింది. ప్రపంచబ్యాంకు, భారతీయ స్టేట్‌బ్యాంకులు కూడా ఇదే గణాంకాలను ప్రకటించాయి. ఐఎంఎప్ మాత్రం 2024 ఆర్థిక సంవత్సరానికి 6.1శాతంగా ఉంటుందని ప్రకటించింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ తీవ్రస్థాయి సవాళ్లను ఎదుర్కొంటున్నదని, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర, ద్రవ్యోల్బణం కారణంగా జీవన వ్యయ సంక్షోభంపెరగడం చైనాలో ఆర్థిక మందగమనం వంటివి చవిచూస్తామని ఐఎంఎప్ ఆర్థిక ప్రతినిధి పియర్రీ ఒలివర్ గౌరించాస్ వెల్లడించారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికవృద్ధి 2022 సంవత్సరానికిగాను స్థిరంగా 3.2శాతం వద్దనే ఉంటుందని, 2023లో మాత్రం 20 బేసిస్ పాయింట్లు తగ్గి 2.7శాతంగా ఉంటుందని తెలిపింది. మరో 25శాతం వరకూ తగ్గి ఒకదశలో రెండుశాతానికి కూడా చేరవచ్చని అంచనావేసింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో మూడోవంతు 2023లోనే తగ్గుతుందని అమెరికా, యూరోపియన్ యూనియన్, చైనాలు ఆర్థికవృద్ధికి విఘాతం కలిగిస్తాయని అంచనావేసింది. 2023లో ప్రపంచదేశాల్లో అనేకమందిప్రజలు మాంద్యం తరహా పరిస్థితులు ఎదుర్కొనవచ్చని కూడా హెచ్చరించింది. అంతర్జాతీయ ద్రవ్యోల్బణం 4.7శాతంగా ఉంటే ఇపుడు 2022లో 8.8శాతానికి చేరుతుందని, 2023లో 6.5శాతంగా ఉండవచ్చని అంచనావేసింది. 2024లో ద్రవ్యోల్బణం 4.1శాతానికి దిగిరావచ్చని కూడా ఐఎంఎఫ్ వివరించింది. రెండుత్రైమాసికాలు ప్రపంచంలోని మూడోవంతు దేశాల్లోప్రతికూల అభివృద్ధిని నమోదుచేసాయని ఐఎంఎఫ్ వెల్లడించింది. అనేక దేశాలకు 2022కంటే 2023 మరింత అధ్వాన్నంగా మారుతుందని తెలిపింది. ఇప్పటికే ఆర్థిక వృద్ధిపరంగా భారతీయ స్టేట్‌బ్యాంకు 6.8శాతం, ప్రపంచ బ్యాంకు 6.5, సిటీగ్రూప్ 6.7శాతం, ఐఎంఎప్ 6.8, ఫిట్చ్‌ఏడు, ఇండియా రేటింగ్స్ 6.9, ఆసియా అభివృద్ధి బ్యాంకు ఏడు, రిజర్వుబ్యాంకు ఏడుశాతంగా ఉంటుందని అంచనావేసిన సంగతితెలిసిందే.



# భారత్ పాక్‌ల మధ్య విమాన, రైలు సర్వీసులు నిలిపివేత

**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** భారత పాకిస్థాన్ దేశాలమధ్య నిర్వహించిన విమానసర్వీసులు, రైలు సర్వీసులను నిలిపివేసామని, ఈ రెండు సర్వీసులను పునరుద్ధరించేప్రతిపాదన ఏదీపరిశీలనలో లేదని పాకిస్థాన్ రైల్వే విమానయానశాఖ మంత్రి ఖ్వాజాసాద్ రఫీక్ వెల్లడించారు. 2019లో జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపదిని రద్దుచేయాలని భారత్ తీసుకున్న చర్య తర్వాత రెండుదేశాలమధ్య విమానసర్వీసులు, భూమి అనుసంధానం కూడా నిలిపివేసామని, సంఝౌతా ఎక్స్‌ప్రెస్,లాహోర్ ఢిల్లీ బస్సు సర్వీసులను కూడా నిలిపివేసినట్లు తెలిపారు. రెండుదేశాలమధ్య సంబంధాలు కొనసాగేందుకు ముందే పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌సంస్థ లాహోర్‌నుంచి న్యూఢిల్లీకి వారానికి రెండుసార్లు విమాన సర్వీసులు నడుపుతున్నట్లు ప్రకటించారు. 2017లో వాణిజ్యకారణాలకారణంగా కరాచీనుంచి ముంబైకి పాక్ ఎయిర్‌లైన్స్ వారానికి ఒకసారి విమానసర్వీసును ట్రాఫిక్ తగ్గడంతో నిలిపివేసింది. 2016లో పఠాన్‌కోట్ వైమానిక దళస్థావరంపై పొరుగుదేశంలోని తీవ్రవాదగ్రూపులుజరిపిన ఉగ్రదాడి తర్వాత భారత్‌పాకిస్థాన్‌లమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. యూరిలోని భారత ఆర్మీక్యాంపుపై దాడితోసహా తదుపరి దాడులు సంబంధాలను మరింత దెబ్బతీసాయి. 2019 ఫిబ్రవరి 26వ తేదీ పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు మరణించినందుకు ప్రతిస్పందనగా భారత యుద్ధవిమానాలు పాకిస్థాన్‌లోపల ఉన్న జైషే మహ్మద్ ఉగ్రవాదశిక్షణా శిబిరాన్ని ఢీకొట్టిన తర్వాత ఈ బంధం మరింత క్షీణించింది. 2019 ఆగస్టులో జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలను ఉపసంహరించుకోవడంతోపాటు రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజిస్తున్నట్లు భారత్‌ప్రకటించిన తర్వాత సంబంధాలు క్షీణించాయి. భారత దేశ నిర్ణయం తర్వాత పాకిస్థాన్ న్యూఢిల్లీతో దౌత్యబంధాలను తగ్గించి భారత రాయబారిని బహిష్కరించింది. అప్పటినుంచి భారత్ పాకిస్థాన్‌లమధ్య వాణిజ్యబంధాలు కూడా తెగిపోయాయి.

# ఆస్కార్ రేసులోని 'ఛెల్లో షో' బాలనటుడు

# రాహుల్ కోలీ కన్నుమూత

## కేన్సర్ వల్ల మరణం, 14 తర్వాత అంత్యక్రియలు



**ముంబయి, అక్టోబరు 11:** భారత్ తరఫున ఆస్కార్ బరిలోకి దిగుతున్న 'ఛెల్లో షో' బాల నటుల్లో ఒకరైన రాహుల్ కోలీ కన్నుమూశాడు. కొన్నాళ్లుగా క్యాన్సర్‌తో పోరాడుతున్న రాహుల్ ఈ నెల 2న మరణించినట్లు ఆయన తండ్రి రాముకోలీ తెలియజేశారు. రాముకోలీ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. మరో రెండు రోజుల్లో సినిమా విడుదల కానుండగా రాహుల్ మరణించడం చిత్రబృందాన్ని కలిచివేసింది. రాహుల్‌కు ఇప్పుడు 15 ఏళ్లే. ఈ నెల 14న సినిమా విడుదల కానుంది. అదేరోజున తమ కుటుంబం సినిమా చూస్తుందని రాముకోలీ తెలిపారు. ఆ తర్వాతే అంత్యక్రియలు నిర్వహిస్తామన్నారు. ఈ సినిమాలో రాహుల్ కోలీ రైల్వే సిగ్నల్‌మ్యాన్ కుమారుడు. చిత్ర ప్రధాన పాత్రధారి సమయ్(భవిన్ రాబారి)కి క్లోజ్ ఫ్రెండ్‌గా నటించాడు. కొన్నాళ్లుగా క్యాన్సర్‌తో బాధపడుతున్న రాహుల్ కోలీ, చనిపోయే తరుణంలో ఈ సినిమాలో నటించాడు. సినిమాని అమితంగా ఇష్టపడే తొమ్మిదేళ్ల కుర్రాడి కథతో ఛెల్లో షో రూపొందింది. ఈ సినిమా దర్శకుడు నళిన్‌పాన్ బాల్య అనుభవాలు ఈ సినిమా కథకు ఆధారమని చెబుతున్నారు. ఈ సినిమాలో ప్రధాన పాత్ర అయిన సమయ్‌గా భవిన్ నటించాడు. గుజరాతీ భాషలో తీసిన ఈ సినిమాను ఇంగ్లీష్‌లోకి లాస్ట్ ఫిల్మ్ షోగా అనువదించారు. అది ఈ నెల 13న విడుదల కానుంది. ఈ చిత్రాన్ని తొలిసారి గతేడాది జూన్ 10న ట్రిబెకా చిత్రోత్సవాల్లో ప్రదర్శించారు. ఈ సినిమా ఇప్పటికే స్పెయిన్‌లో జరిగిన వల్లాడోలిడ్ అంతర్జాతీయ చిత్రోత్సవంలో గోల్డెన్ స్పైక్ పురస్కారంతోపాటు పలు అవార్డులను అందుకుంది. ఇప్పుడు భారత్ తరఫున ఆస్కార్ 2023కు ఉత్తమ విదేశీ చిత్రంగా బరిలోకి దిగుతోంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1954, మృతులు 5

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,16,394


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1954 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,16,394కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,60,198 మంది కోలుకోగా 27,374మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,28,822కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,24,985కి చేరగా, 79,74,195మంది వరకు కోలుకున్నారు. 1,48,358మంది ప్రాణాలు కోల్పోయారు .కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68, 13,848కి చేరింది.అందులో 67,37,381మంది కోలుకున్నారు. 71,267మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,65,800కి చేరింది. అందులో 40, 22, 821మంది కోలుకున్నారు. 40,288మంది మర ణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,87,255కి చేరింది. అందులో 35,44,637మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

# రెండు బుల్లెట్లు దిగబడినా వీరోచితంగా పోరాడిన శునకం

**శ్రీనగర్, అక్టోబరు 11:** మాతృదేశాన్ని రక్షించుకునే క్రమంలో ప్రాణాల మీదకు వచ్చినా మన సైనికులు వెనకడుగు వేయకుండా వీరోచితంగా పోరాడతారు. వారి శిక్షణలో ఓ శునకం కూడా అదే తరహాలో పోరాడి వృత్తిపై తన నిబద్ధతను చాటుకుంది. జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో భద్రతా బలగాలు, ఉగ్ర వాదులకు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఓ జాగిలం తీవ్రంగా గాయపడింది. గాయాలైనప్పటికీ అది వారితో పోరాడడంతో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. లష్కరే తోయిబాకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులు దక్షిణ కశ్మీర్‌లోని తంగపావా ప్రాంతంలో నక్కినట్లు సైనికులకు సమాచారం అందింది. దీంతో తనిఖీలు చేపట్టిన భద్రతా బలగాలు వారిని గుర్తించే పనిని జాగిలానికి అప్పగించారు. దానిపేరు జూమ్, దానికి ఎంతో కఠిన శిక్షణ ఇచ్చాం, నిబద్ధతకు మారుపేరుగా ఉండేది, గతంలో జరిగిన ఎన్నో ఆపరేషన్లలో కీలకంగా వ్యవహరించినట్లు అధికారులు వెల్లడించారు. తనిఖీలు చేపట్టగా జూమ్ ఉగ్రవాదులను గుర్తించి వారిపై దాడిచేసింది. పోరాటం చేసే క్రమంలోనే రెండు తుపాకీ బుల్లెట్లు దిగబడ్డాయి. అయినా వెరవకుండా అది పోరాటం సాగించింది. జూమ్ వల్ల వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న దళాలు టెర్రరిస్టులను హత మార్చాయని తెలిపారు. అనంతరం దాన్ని ఆర్మీ ఆసుపత్రికి తరలించి చికిత్సనందిస్తున్నారు. ఇదే ఘటనలో సైనికులు కూడా గాయపడినట్లు తెలుస్తోంది. జూమ్ ఒక్కటే కాకుండా పదుల సంఖ్యలో జాగిలాలకు ఇండియన్ ఆర్మీ అత్యంత కఠినమైన శిక్షణను అందిస్తోంది. వీటివల్లే గతంలోనూ, ప్రస్తుతం పలువురు ఉగ్రవాదుల దాడులను ఇండియన్ ఆర్మీ నిరోధించగలుగుతోంది.

# ఉక్రెయిన్‌కు అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు

## సరఫరా చేస్తామని జోబైడెన్ హామీ



**వాషింగ్టన్, అక్టోబరు11:** ఉక్రెయిన్‌కు అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను సరఫరా చేస్తామని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తెలిపారు. రష్యా క్షిపణులతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీతో బైడెన్ సోమవారం ఫోన్ సంభాషణ జరిపారు. ఆ సందర్భంగా జెలెన్‌స్కీకి బైడెన్ ఈమేరకు హామీ ఇచ్చారు. అయితే, ఏ రకమైన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఉక్రెయిన్‌కు సరఫరా చేసేది శ్వేతసౌధం వెల్లడించలేదు. గతంలో ఉక్రెయిన్‌కు నేషనల్ అడ్వాన్స్‌డ్ సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ సిస్టమ్స్(ఎన్ఏఎస్ఏఎంఎస్)ను ఇచ్చేందుకు అమెరికా ఆమోదం తెలిపింది. ఎన్ఏఎస్ఏఎంఎస్ వ్యవస్థ రష్యా ప్రయోగిస్తున్న క్రూజ్ క్షిపణులను సమర్థవంతంగా ఎదుర్కోగలదు. ఈ సందర్భంగా అమెరికాకు చెందిన ఓ సీనియర్ అధికారి గతంలో తాము ఉక్రెయిన్‌కు తరలించిన కొన్ని ఆయుధాల జాబితాను వెల్లడించారు. వీటిలో 1400 స్టింగర్ క్షిపణులు, నిఘా కోసం వినియోగించే మల్టిఫుల్ రాడార్లు ఉన్నాయి. వీటితోపాటు ఎస్..300 వ్యవస్థను అందించారు. ఇవేగాక ఆగస్టులో బైడెన్ మరో ప్యాకేజీని ప్రకటించారు. వాటిలో 8 ఎన్ఏఎస్ఏఎంఎస్ వ్యవస్థలున్నాయి. వీటిలో రెండు వ్యవస్థలు రెండు నెలల్లో ఉక్రెయిన్‌కు చేరే అవకాశముంది. ఉక్రెయిన్‌పై ఇటీవల జరిగిన క్షిపణి దాడులను బైడెన్ తీవ్రంగా ఖండించారు. దాడుల్లో గాయపడినవారికి సానుభూతి తెలిపారు. రష్యావి మతిలేని చర్యలని విమర్శించారు. ఉక్రెయిన్ ఆత్మరక్షణకు అవసరమైన సాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అందస్తామని బైడెన్ చెప్పారని శ్వేతసౌధం వెల్లడించింది. అంతేగాక ఉక్రెయిన్‌పై యుద్ధానికి పాల్పడుతున్న రష్యా తగిన మూల్యం చెల్లించుకునేలా మిత్ర దేశాలతో కలిసి ప్రయత్నాలు చేస్తున్నామని జెలెన్‌స్కీకి వివరించారు.

## మహాకాళ్ కారిడార్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

# ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ ఆలయంలో పూజలు

**భోపాల్, అక్టోబరు11:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని నగరంలో మహాకాళ్ కారిడార్ ప్రాజెక్ట్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ మంగళవారం ప్రారంభించారు. సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి చేరుకున్న ప్రధాని తొలుత మహాకాళ్ మందిరంలో పూజలు చేశారు. ఆ తర్వాత మహాకాళేశ్వర్ ఆలయంలో మహాకాళ్‌లోక్ కారిడార్ ఫేజ్ 1ను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ..ఉజ్జయిని పవిత్ర ఆధ్యాత్మిక నగరమని కొనియాడారు. ఈ ఆలయం చరిత్రకు ఓ సాక్షాత్కారంగా నిలుస్తుందన్నారు. శ్రీ మహాకాళ్‌లోక్ ఆలయంలోని దివ్యత్వాన్ని జాతికి అంకితమిస్తున్నామన్నారు. శివుడు అన్నిచోట్లా ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్, కేంద్ర విమానయానశాఖమంత్రి జ్యోతిరాదిత్య సింధియా పాల్గొన్నారు.900 మీటర్ల పొడవుతో నిర్మించే ఈ కారిడార్‌కు అంచనా వ్యయం రూ.856 కోట్లుగా నిర్ణయించారు. ఫేజ్ 1 నిర్మాణానికి రూ.351 కోట్లు కేటాయించారు. పాత రుద్రసాగర్ చుట్టూ కారిడార్ నిర్మిస్తారు. శిల్పకళ ఉట్టిపడేలా 108 స్తంభాలు ఏర్పాటు చేస్తారు. శివుడు, శక్తి దేవతకు చెందిన 200 విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. మ్యూజికల్ ఫౌంటెన్‌ను నిర్మిస్తారు. ఆలయాన్ని ఏకకాలంలో రెండు లక్షలమంది దర్శించుకునేందుకు వీలుగా సౌకర్యాలు కల్పిస్తారు. 12



జ్యోతిర్లింగాల్లో ఒకటైన ఉజ్జయిని మహాకాళ్ మందిరం వద్ద మహాకాళ్ కారిడార్‌ను ప్రారంభిస్తున్న సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని వేలాది ఆలయాలను సుందరంగా అలంకరించారు. దీపాలు వెలిగించారు. ఆ రాష్ట్ర ప్రజలు తమ ఇళ్లలోనూ దీపాలు వెలిగించారు.


# 26 / 11 ఉగ్రదాడుల మాస్టర్ మైండ్ సాజిద్ మిర్‌ను అమెరికాకు అప్పగించకుండా పాక్ నాటకీయత

## దర్యాప్తులో తమ సైన్యం పాత్ర బయటపడుతుందన్న భయం




**వాషింగ్టన్, అక్టోబరు11:** ముంబయిలో జరిగిన 26 బై 11 ఉగ్రదాడుల మాస్టర్ మైండ్ సాజిద్ మిర్ విషయంలో పాకిస్థాన్ నాటకీయత ప్రదర్శిస్తోంది. అతడి వివరాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(ఎఫ్‌బిఐ)కి అందించడంలో జాప్యం చేస్తోంది. అంతర్జాతీయంగా ఆర్థిక ఆంక్షలు విధించే ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్స్ గ్రే లిస్ట్ నుంచి పాక్ బయటపడాలంటే సాజిద్ వివరాలను ఎఫ్‌బిఐకి అందించాల్సిందే. సాజిద్‌మిర్ లష్కరే తోయిబాకు చెందిన ఉగ్రవాది. ప్రస్తుతం ఈ సంస్థ ఐక్యరాజ్యసమితి ఆంక్షల జాబితాలో ఉంది. ఒక డానిష్ పత్రిక కార్యాలయం, అందులోని ఉద్యోగులపై దాడికి 2008లో ఉగ్రకుట్ర పన్నినట్లు అతనిపై ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో 2011లో ఇల్లినాయిస్ కోర్టు అతనిపై వారెంట్ జారీ చేసింది. దాంతోపాటు ముంబయిపై దాడులు జరిపిన కేసులోనూ ప్రశ్నించేందుకు సాజిద్‌ను తమకు అప్పగించాలని పాక్‌ను ఎఫ్‌బిఐ కోరింది. అయితే, అతణ్ని అప్పగించడం వల్ల ఉగ్రవాదుల వెనుక తమ సైన్యం, లష్కరే తోయిబా ఉన్న విషయాలు బయటకు వస్తాయని పాక్ భయపడుతోంది. యువతకు ఉగ్రశిక్షణ ఇచ్చాడన్న ఆరోపణలు కూడా సాజిద్‌పై ఉన్నాయి. ఇండియన్ ముజాహిదీన్‌ను ఏర్పాటు చేయడంలో కూడా అతడి పాత్ర ఉన్నట్లు సమాచారం. సాజిద్‌ను గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించకుండా పాక్‌తోపాటు చైనా అడ్డుకుంటున్నాయి. గతంలో ఓసారి ఐరాసలో చైనా తన వీటో హక్కును కూడా సాజిద్ కోసం వినియోగించడం గమనార్హం. ముంబయిలో ఉగ్రదాడి జరిపినపుడు నారిమన్ పాయింట్ వద్ద చాబాద్ హౌస్‌లో యూదులపైనా దాడులు జరిగాయి. దాంతో, యూదులకు రక్షణ కల్పించే ఇజ్రాయెల్ కూడా సాజిద్ కోసం గాలిస్తోంది. ఆ సమయంలో యూదులను తలపై కాల్చాలని సాజిద్ ఉగ్రవాదులకు సూచించినట్లు ఆరోపణలున్నాయి. ఇప్పటికే సాజిద్ తలపై ఇజ్రాయెల్ 5 మిలియన్ డాలర్ల రివార్డును ప్రకటించింది. గత పదేళ్లుగా సాజిద్ చనిపోయాడని పాక్ నాటకమాడింది. ఆ తర్వాత అమెరికా ఒత్తిడిమేరకు అతణ్ని అరెస్ట్ చేసింది. ప్రస్తుతం ఓ కేసుకు సంబంధించి సాజిద్‌కు 15 ఏళ్ల శిక్ష పడగా పాక్ జైలులో ఉన్నాడు.

# రష్యా డిమాండ్ తిరస్కరిస్తూ భారత్ ఓటు



**మాస్కో, అక్టోబరు 11:** ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో జరిగిన ఓటింగ్‌లో రష్యా డిమాండ్‌ను తిరస్కరిస్తూ భారత్ ఓటు వేసింది. ఉక్రెయిన్‌లోని లుహాన్స్క్, దొనెట్స్క్, ఖేర్సన్, జపోరిజియా ప్రాంతాలను రష్యాలో విలీనం చేసుకోవడాన్ని ఖండిస్తూ అల్బానియా తీర్మానం ప్రతిపాదించింది. దీనిపై రికార్డెడ్ ఓటింగ్ నిర్వహించాలని కోరింది. కానీ రష్యా మాత్రం ఈ తీర్మానంపై రహస్య బ్యాలెట్ ద్వారా ఓటింగ్ చేపట్టాలని డిమాండ్ చేసింది. కానీ మాస్కో డిమాండ్‌పై ఓటింగ్ నిర్వహించగా, 107 దేశాలు తిరస్కరించాయి. వీటిల్లో భారత్ కూడా ఉంది. రికార్డెడ్ బ్యాలెట్‌కు అనుకూలంగా న్యూఢిల్లీ ఓటు వేసింది. కేవలం 13 దేశాలు మాత్రమే రష్యాకు అనుకూలంగా మద్దతు తెలిపాయి. మరో 39 దేశాలు ఓటింగ్‌కు దూరమయ్యాయి. వీటిల్లో రష్యా, చైనా కూడా ఉండడం విశేషం. మరోవైపు అల్బానియా తీర్మానం స్వీకరించే అంశాన్ని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (యుఎన్‌జిఎ) పునఃపరిశీలించాలని రష్యా కోరింది. కానీ యుఎన్‌జిఎ మాత్రం తీర్మానం స్వీకరించే విషయాన్ని పునః పరిశీలించకూడదని నిర్ణయించింది. భారత్ సహా మొత్తం 104 దేశాలు ఇందుకు అనుకూలంగా ఓటు వేయగా, 16 దేశాలు వ్యతిరేకించాయి. మరో 34 దేశాలు గైర్హాజరయ్యాయి. ఈ పరిణామాలపై రష్యా శాశ్వత ప్రతినిధి వాసిల్లీ నెబెన్జియా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐక్యరాజ్యసమితి సభ్యత్వం భారీ మోసానికి చిహ్నంగా మారిందని వ్యాఖ్యానించారు. అధ్యక్ష స్థానంలోని వ్యక్తి ఇందుకు కీలక సూత్రధారి అని పేర్కొన్నారు.

# ఫేస్‌బుక్ మాతృసంస్థపై రష్యాలో నిషేధం




**మాస్కో, అక్టోబరు 11:** ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటాను రష్యా ఉగ్రవాదులు, వేర్పాటువాదుల జాబితాలో చేర్చినట్లుప్రకటించింది. రష్యాకు చెందిన ఫెడరల్‌సర్వీస్ ఫర్ ఫైనాన్షియల్ మానిటరింగ్ సంస్థ రోజ్‌ఫిన్ మానిటరింగ్ ఈమేరకు రష్యాక సిఫా రసులు చేయడంతో ప్రభుత్వం వీటిని ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చింది. సంస్థ అమెరికా కేంద్రంగా ఉన్న టెక్నాలజీ దిగ్గజంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మెటా గ్రూపు పరిధిలో ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌సంస్థలుపనిచేస్తున్నాయి. ఉక్రెయిన్‌లో రష్యా మిలిటరీ చర్యలు కొనసాగిస్తున్న తరుణంలో మెటా అనుబంధంగా ఉన్న ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్‌లపై నిషేధం ఆంక్షలు విధించింది. రస్సోఫోబియాను పెంచుతోందని రష్యా సంస్థలు ఆరోపించాయి. దీనిపై మెటా సంస్థ రష్యాలోని మాస్కోకోర్టులో అప్పీలు చేసింది. అయినా కూడా కోర్టు అప్పీలును తిరస్కరించింది. మార్చిలో ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేసిందన్న ఆరోపణలపై నిషేధం విధించింది. ఉక్రెయిన్‌వాసులు చేసిన పోస్టులేకానీ మెటా సంస్థ ఎంతమాత్రం బాధ్యత వహించదని తేల్చింది. ఫేస్బుక్ ఇన్‌స్టాగ్రామ్‌సంస్థలు రష్యాలో అప్పటినుంచి అటే గత మార్చినుంచి పనిచేయడంలేదు. రష్యావాసులకు అందుబాటులో లేవు. ఇన్‌స్టాగ్రామ్ రష్యాలో అత్యంత ప్రాచుర్యం పొందిన సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్. వ్యాపారప్రకటనలు, అమ్మకాలకు కీలకంగా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని బిలియన్లమంది మెటాసంస్థ యాప్‌ను వినియోగిస్తారు. జాతీయ స్థాయి ఉగ్రవాదులు లేదా అతివాద భావజాలం ఉన్న వ్యక్తులుసంస్థల జాబితాలో రష్యాచేర్చడం వల్ల ఇపుడు రష్యాలో ఈరెండు యాప్‌లు పనిచేయవు. అంతేకాకుండా తాలిబన్, ఇతర రష్య విపక్ష గ్రూపులకు సంబంధించి మద్దతిస్తున్నదన్న భావజాలంతోనే రష్యా నిషేధించిందని చెపుతున్నారు.

# వేర్పాటువాద నేత అల్తాఫ్ షా కన్నుమూత



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** కశ్మీర్ వేర్పాటువాద నేత అల్తాఫ్ అహ్మద్ షా మృతి చెందారు. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. అల్తాఫ్ చనిపోయిన విషయాన్ని ఆయన కుమార్తె రువా షా ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఒక ఖైదీగా తన తండ్రి చనిపోయారని ఆమె ట్వీట్ చేశారు. తీవ్రవాదులకు నిధులు అందిస్తున్నారనే ఆరోపణలతో 2017లో ఆయన అరెస్ట్ అయ్యారు. కిడ్నీ కేన్సర్‌తో బాధ పడుతున్న ఆయన ఈ నెల ప్రారంభంలో ఎయిమ్స్‌లో చేరారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి మరింత విషమించి మృతి చెందారు.

# 62.71 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

## 65.62 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు స్వల్పంగా పెరుగుతున్నాయి. కొత్తకేసుల్లో ఉధృతి నెమ్మదించింది. ప్రపంచదేశాల్లో మంగళవారం నాటికి 62.71 కోట్లమందికి కరోనాసోకి 65.62 లక్షలమంది చనిపోయారు. మరో 38,698 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.68 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.36 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.98 కోట్లమందికిపైగా కరోనా కేసులునమోదయి 19.26 లక్షల మరణాలు సంభవించాయి. మరో 10,009 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.09 లక్షలమంది ఇప్పటికీవైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.68 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 7755 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 11.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.37 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.10 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 14.82 లక్షలమంది చనిపోయారు. మరో 9637 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 18.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 43.23 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.42 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 13.30 లక్షల మరణాలు సంభవించాయి.మరో 10,196 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# అప్పు చేసి హాస్టళ్ల నిర్వహణ!

# బడ్జెట్ ఉన్నా డైట్ బిల్లులు పెండింగ్

## తెలిసినా పట్టించుకోని అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల వేల్ఫేర్ ఉన్నతాధికారులు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** ప్రతి నెల సకాలంలో మంజూరు కావాల్సిన డైట్ బిల్లులు గత కొన్ని నెలలుగా పెండిగ్‌లో వున్నాయి. బడ్జెట్ వచ్చినప్పటికీ కూడా బిల్లులు మంజూరు చేయడంలో ఆయా సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో వార్డెన్లు చేసేదేమి లేక అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి హాస్టల్స్‌ను నడుపుతుండటం గమనార్హం. అనంతపురం, శ్రీ సత్యసాయి జమ కాకపోవడం గమనార్హం. అంతే కాకుండా కొత్తగా ఏర్పాటైన గుత్తి ఏఎస్‌డబ్ల్యూవో పాయింట్ పరిధిలోని హాస్టల్స్‌కు కూడా బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. ఇక ఎస్టీ వేల్ఫేర్‌లోని 20 హాస్టల్స్‌కు కూడా గత మూడు నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. కొన్ని రోజుల క్రితమే బడ్జెట్ వచ్చినప్పటికీ కూడా బిల్లులు మంజూరు చేయడానికి సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఉన్నతాధికారులు అదిగో...ఇదిగో అంటూ నెలలు తరబడి కాలయాపన చేస్తున్నరని పలువురు వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొక వైపు అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చిన వారు తమ అప్పు వడ్డీతో సహా వెంటనే చెల్లించాలని ఒత్తడి చేస్తుండటంతో వార్డెన్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఇప్పటికైనా ఆయా సంక్షేమ శాఖల జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడి పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు, జీతాలు వెంటనే చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని, ఇక నుంచైనా ప్రతి నెల సకాలంలో చెల్లించడానికి కూడా చర్యలు తీసుకోవాలని పలువురు వార్డెన్లు కోరుతున్నారు. ఈ విషయంపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి ఎస్సీ వేల్ఫేర్ అనంతపురం జిల్లా డీడీ వై.విశ్వమోహన్‌రెడ్డికి ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు. బిల్లులు పెండింగ్ ఉన్న మాట వాస్తవమే : శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ వేల్ఫేర్ డిఎస్‌డబ్ల్యూవో శివరంగప్రసాద్ జిల్లాల విభజన తర్వాత శ్రీ సత్యసాయి జిల్లాలోని 36 ఎస్సీ హాస్టల్స్‌కు గత మూడు నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. కొన్ని రోజుల క్రితమే బడ్జెట్ వచ్చింది.


హాస్టల్ విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు

జిల్లాలోని ఎస్సీ వేల్ఫేర్‌లో 85, ఎస్టీ వేల్ఫేర్‌లో 20, బీసీ వేల్ఫేర్‌లో దాదాపు 120 హాస్టల్స్ వున్నాయి. ఇందులో వేలాది మంది పేద విద్యార్థులు వసతి పొంది చదువుకుంటున్నారు. 2022-23 విద్యా సంవత్సరం జూలై 5వ తేదీ ప్రారంభం అయ్యింది. ఎస్సీ వేల్ఫేర్‌లోని హిందూపురం, కదిరి, పుట్టపర్తి ఏఎస్‌డబ్ల్యూవో పాయింట్ల పరిధిలోని హాస్టల్స్‌కు జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మూడు నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. ఆ మూడు డివిజన్లోని హాస్టల్స్‌కు డైట్ బిల్లులకు సంబంధించిన బడ్జెట్ దాదాపు పది రోజుల క్రితమే కార్యాలయాలకు వచ్చినప్పటికీ కూడా సంబంధిత అధికారులు ఆ బిల్లులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయి. అంతే కాకుండా అనంతపురం, కళ్యాణదుర్గం, తాడిపత్రి, ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో పరిధిలోని హాస్టల్స్‌కు డైట్ బిల్లులు మంజూరు చేస్తూ బిల్లులు పాస్ చేశారు. కానీ నేటికి ఆయా వార్డెన్ల ఖాతాల్లో నగదు వార్డెన్లు ఆరోపణలు చేస్తున్నారు. అంతే కాకుండా 16 మంది ఎస్టీ హాస్టల్ వార్డెన్లకు, అందులో పనిచేస్తున్న 36 మంది వర్కర్లకు మూడు నెలలుగా కనీసం జీతాలు కూడా చెల్లించకపోవడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇక బీసీ వేల్ఫేర్‌లోని హాస్టల్స్‌కు సంబంధించి సెప్టెంబర్ నెల డైట్ బిల్లు రెండు వారాలకు పైగా గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్లు పలువురు వార్డెన్లు ఆరోపిస్తున్నారు. దీంతో ఆయా వార్డెన్లు హాస్టల్స్ నిర్వహణ కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి నడుపుతున్నారు. ఎస్టీ వేల్ఫేర్‌లో అయితే డైట్ బిల్లులతో పాటు జీతాలు కూడా చెల్లించకపోవడంతో కుటుంబ పోషణతో పాటు, హాస్టల్స్ నిర్వహణ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం జీతాలైనా వస్తే దానిని హాస్టల్స్ నిర్వహణకు సర్దుబాటు చేసుకోవచ్చునని, అవి కూడా మూడు నెలలుగా చెల్లించకుండా సంబంధిత జిల్లా

టెక్నికల్ సమస్య వలన బిల్లులు చెల్లించడం ఆలస్యం అవుతోంది. బిల్లులు చెల్లించడానికి చర్యలు తీసుకుంటాం. డైట్ బిల్లులు, జీతాలు రాలేదన్న మాట వాస్తవమే : అనంతపురం డిటిడబ్ల్యూవో అన్నాదొరై జిల్లాల విభజన తర్వాత పలు టెక్నికల్ సమస్యల వలన 20 హాస్టల్స్‌కు డైట్ బిల్లులు, 16 మంది వార్డెన్లు, 36 మంది వర్కర్లకు జీతాలు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. టెక్నికల్ సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నాం. ఆ సమస్య తీరిన వెంటనే బిల్లులు, జీతాలు చెల్లిస్తాం. మా దృష్టికి రాలేదు : బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బు కొఠారి, శ్రీ సత్యసాయి జిల్లా డిబిసిడబ్ల్యూవో నిర్మల జ్యోతి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని బీసీ హాస్టల్స్‌కు సంబంధించిన సెప్టెంబర్ నెల డైట్ బిల్లు నేటికి మంజూరు కాలేదన్న విషయం మా దృష్టికి రాలేదు. ఈ విషయంపై ఆయా ఏబీసీడబ్ల్యూవోలతో తెలుసుకొని వెంటనే మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటాం.



# ఎక్కడైనా.. ఎంతటి వారైనా ఉపేక్షించొద్దు

## వాగులు, వంకల్లోనూ ఆక్రమణలా?

**అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం, అక్టోబర్ 11 ప్రభాతవార్త బ్యూరో:** ఆక్రమణలు ఎక్కడ జరిగినా.. ఎవరు చేసినా.. ఎంత పెద్ద వారైనా ఎవరికీ సంబంధించిన వారైనా ఏ పార్టీ వారైనా ఉపేక్షించ వద్దని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. అధిక వర్షాల కారణంగా రుద్రంపేట పంచాయితీలో పలు కాలనీలో జలమయమయ్యాయి. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే అనంత ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా రుద్రంపేట నుంచి ఆలమూరుకు వెళ్లే రోడ్డులో బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులతో పరిస్థితిని సమీక్షించారు. ఇక్కడ నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో వాహన రాకపోకలను ఆపివేశారు. హిటాచీతో నీటి ప్రవాహం కొనసాగేలా వంకలో పూడికను తీయించారు. రుద్రం పేట పై తట్టు ప్రాంతాల్లోని కక్కలపల్లి, బుక్కచెర్ల, ఆలమూరు, కాటిగాని కాలవ చెరువులు పొంగిపొర్లుతుండడంతో నీరు నగరంలోకి ప్రవేశిస్తోందని ఎమ్మెల్యే అనంత తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రధానంగా వంకలు, వాగుల్లో ఆక్రమణల కారణంగానే ఇలాంటి పరిస్థితి వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొన్నేళ్లుగా ప్రభుత్వ భూములను ఆక్రమించేస్తున్నారు. చివరకు వాగులు, వంకలను కూడా వదలడం లేదన్నారు. అందువల్లే ఈ రోజు ఈ దుస్థితి వచ్చిందన్నారు. వారం క్రితం రుద్రం పేటలో వర్షాల వల్ల జనం ఇబ్బంది పడ్డారన్నారు. ఇప్పుడే కలెక్టర్, రెవెన్యూ అధికారులతో మాట్లాడా. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఆక్రమణలను తొలగించి అనంతపురం నగరాన్ని కాపాడండి అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అనంతరం విశ్వశాంతి నగర్‌లో ఎమ్మెల్యే అనంత పర్యటించారు. ఆ ప్రాంతమంతా జలమయం కావడంతోపాటు స్థానికులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్డిఓ మధుసూధన్, తహశీల్దారు శ్రీధర్‌మూర్తితో కలిసి సహాయ చర్యలు చేపట్టారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారుల సాయంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

పై తట్టు ప్రాంతాల్లోని చెరువులు నుంచి నీటి ఉధృతి మరింత పెరిగే అవకాశ: ఉందని, ప్రజలకు పునరావాసం కల్పించాలని ఆర్డిఓ మధుసూధన్‌కు సూచించారు.

ఎమ్మెల్యే వెంట సర్పంచు పద్మావతి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్‌బాషా, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్ని విజేత శ్రీకాంత్ జట్టుకు ట్రోఫీ అందజేత



**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో నిర్వహించిన క్రిస్టియన్ పేట ప్రీమియర లీగ్ క్రికెట్ టోర్నమెంట్స్‌లో విజేతగా నిలిచిన శ్రీకాంత్ జట్టుకు మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు ట్రోఫీ అందజేశారు. పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం రాత్రి బహుమతి ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైస్‌చైర్మన్ ప్రభాకరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, స్థానిక ఎంఎల్ఏ-ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను క్రీడాకారులను ప్రోత్సహిస్తూ యువతకు అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. క్రీడాకారులు భవిష్యత్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా తమ ప్రతిభను ప్రదర్శించి జగ్గయ్యపేటకు ఖ్యాతి తేవాలని ఆకాంక్షించారు.

# తిరుపతి, హుబ్లీ మీదుగా తిరిగే ఇంటర్ సిటికి గ్రీన్ సిగ్నల్

**- ఈ నెల 17 నుండి తిరుపతి నుంచి**

**- 18 నుండి హుబ్లీల నుండి ప్రారంభం**

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11 ప్రభాతవార్త :** ప్రాణాంతక కోవిడ్-19 నేపథ్యంలో నిలిపివేసిన తరుపతి-హుబ్లీ-తిరుపతి ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను తిరిగి నిర్వహించేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. ప్రస్తుతం రేణిగుంట-గుంతకల్లు-రేణిగుంటల మధ్య తిరిగే 07657/58 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను అటువైపు తిరుపతి వరకు, ఇటువైపు హుబ్లీ వరకు పొడిగిస్తూ సంబంధిత అధికారులుఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి నుంచి హుబ్లీ వెళ్ల నెంబర్ 07657 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17 నుంచి, హుబ్లీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07658 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రారంభం కానున్నాయి. తిరుపతి నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07657 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతిరోజు ఉదయం 6:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, రేణిగుంట 6:30/32, కోడూరు 07:04/05, ఓబుళవారిపల్లె 7:31/32, పుల్లంపేట 07:44/45, రాజంపేట 07:54/55, నందలూరు 08:09/10, ఒంటిమిట్ట 8:24/25 , కడప 08:58/09:00 కమలాపురం 9:22/23, ఎర్రగుంట్ల 09:39/40, ముద్దనూరు 9:54/55, కొండాపురం 10:15/16, తాడిపత్రి 10:49/50, గుత్తి 12:03/05, గుంతకల్లు మధ్యాహ్నం 01:10/20, బళ్లారి 02:50/55, తోరణగల్లు 03/40/42, హాస్పేట్ సాయంత్రం 04:25/30, కొప్పళ్ 05:18/20, గదగ్ 06:23/25, హుబ్లీకు రాత్రి 9:10 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో హుబ్లీ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07658 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18 నుంచి ప్రతిరజు ఉదయం 6:00 గంటలకు హుబ్లీ నుంచి బయల్దేరి, గదగ్ 07:03/05, కొప్పల్ 08:03/05, హాస్పేట్ 9:00/05, తోరణగల్లు 09:43/45, బళ్లారి 11:35/40, గుంతకల్లు మధ్యాహ్నం 12:55/1:05, గుత్తి 01:43/45, తాడిపత్రి 2:34/35, కొండాపురం 03:17/18, ముద్దనూరు 03:37/38, ఎర్రగుంట్ల 03:53/55, కమలాపురం 04:11/12, కడప సాయంత్రం 05:18/20, ఒంటిమిట్ట 05:44/45, నందలూరు 06:14/15, రాజంపేట 06:27/28, పుల్లంపేట 6:37/38, ఓబుళవారిపల్లె 06:44/45, కోడూరు 07:09/10, రేణిగుంట 8:58/09:00, తిరుపతికు రాత్రి 9:50 గంటలకు చేరుకుటుంది. ఈ రైళ్లు మార్గ మద్యంలో మా మందూరు, బాలపల్లె, శెట్టిగుంట, అనంతరాజుపేట, హస్తావరం, మంటపంపల్లె, భాక్రాపేట, కనమలపల్లె, కృష్ణాపురం, గంగయ్యపల్లె, ఎర్రగుడిపాడు, కలమల, మంగపట్నం, రేగడిపల్లె, వంగనూరు, చల్లవారిపల్లె, కోమళి, జక్కలచెరువు, పాతకొత్తచెరువు, నక్కనదొడ్డి, తిమ్మనచెర్ల, బంటనహాళ్ళు, బెవినహాళ్ళు, టి.సాకిబండ, వీరాపర్, హాగరి, హద్దినగుండు, బళ్లారి కంటోన్‌మెంట్ దరోజీ, గాదిగనూరు, మునీరాబాద్, హట్నాహాల్టు, గెనిగేర, భాణాపూర్, బన్నికుప్ప, హులొల్కోటి, అణ్ణిగేరి, శిశ్వనహళ్లి రైల్వే స్టేషన్‌లలో నిలుస్తాయి.

## రాఘవేంద్రస్వామిని దర్శించుకున్న కర్ణాటక ముఖ్యమంత్రి

**ముఖ్యమంత్రికి మొమెంటో అందించిన పీఠాధిపతి**

**ఘనంగా స్వాగతం పలికిన శ్రీమఠం అధికారులు**


ముఖ్యమంత్రికి మొమెంటో అందిస్తున్న పీఠాధిపతి

**మంత్రాలయం, అక్టోబర్ 11, ప్రభాత వార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్పలు మంగళవారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. శ్రీమఠంఆనవాయితీ ప్రకారం వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో, శేషవస్త్రం, ఫల, పుష్ప, మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదిచారు. వీరివెంట రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్లు వెంకటేష్ జోషి, ఎస్‌కె శ్రీనివాసరావు, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి. ద్వారపాలక అనంతస్వామి, డిఎస్‌పి వినోద్‌కుమార్, సిఐ భాస్కర్, ఎస్ వేణుగోపాల్ రాజు ఉన్నారు.

## రహదార్లపై గోవులను వదిలేసే వారికి పది రోజుల డెడ్‌లైన్

**- హెచ్చరించిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర**


గోశాలను సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** గోవుల సంరక్షణపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాటిని పురవీధుల్లోకి వదిలివేస్తూ రోడ్డు ప్రమాదాలకు కూడా కారణం అవుతున్న గోవుల యజమానులకు ఈనెల 20 వరకు గడువు ఇస్తున్నామని, ఎవరి గోవులను వారి తమ ఇండ్లవద్ద ఉంచుకోవాలని లేకుంటే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర హెచ్చరించారు. మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం పరిధిలోని బలుసుపాడు సమీపంలోని త్రిపురవరం గోశాలను ఆయన సందర్శించారు. అక్కడి గోవులకు మంచినీటి సదుపాయం లేక ఇబ్బందులు వాటిల్లుతున్న వైనంపై విచారణచేసి ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో వెంటనే సంప్రదించారు. త్వరలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని తద్వారా సమస్య పరిష్కారం కానుందని హామీ ఇచ్చారు. అలాగే జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో కూడా గోవులను వీధుల్లోకి వదిలివేస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈనెల 20వ తేదీ తర్వాత రోడ్లపై తిరిగే గోవులను గోశాలలకు పంపివేస్తామన్నారు. సంబంధిత యజమానులకు జరిమాన విధించటం జరుగుతుందన్నారు. కాగా ఈకార్యక్రమంలో కౌన్సిలర్ వి మనోహర్, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు తన్నీరు నాగేంద్ర, కాశీ కిషోర్, కాటగాని నరసింహారావు, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ పదోన్నతులకు పాలక మండలి ఆమోదం

**సుదీర్ఘకాలం తర్వాత ఎఎన్‌యులో జరిగిన సమావేశం**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు11, ప్రభాతవార్త:** ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న ఆచార్యుల పదోన్నతులకు పాలకమండలి పచ్చజెండా ఊపింది. కొన్ని సంవత్సరాల తర్వాత ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ సమావేశం జరగటం గమనార్హం. పాలకమండలి ఛైర్మన్, ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, చర్చించి ఆమోదించిన అంశాలను వీసి ప్రభాతవార్తకు వెల్లడించారు. ఇందులో సి.ఎ.ఎస్ పదోన్నతులకు ఆమోదం లభించింది. 13మంది అసోసియేట్ ప్రొఫెసర్‌లు ప్రొఫెసర్‌లుగా పదోన్నతులు పొందారు. అలాగే ముగ్గురు అసిస్టెంట్ ప్రొఫెసర్‌లకు అసోసియేట్ ప్రొఫెసర్‌లుగా పదోన్నతి లభించింది. కాగా గతంలో పాత సర్వీస్ ఆధారంగా ప్రొఫెసర్‌లుగా పదోన్నతులు పొందిన వారి పదోన్నతులు సరైనవేనా? కాదా? అనే అంశాలను పాలకమండలి చర్చించినట్లు చెప్పారు. పాత సర్వీస్ అంశంపై ప్రభుత్వం జీ.ఓ ఇవ్వనుందని ఆ జీ.ఓ ప్రకారం తదుపరి నిర్ణయం పాలకమండలి తీసుకుంటుందని వివరించారు. ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ప్రారంభించిన ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్- మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ కోర్సులకు, ఎం.ఫార్మశీలో ఫార్మకాగ్నసీ కోర్సులకు పాలకమండలి ఆమోదం లభించినట్లు వీసి వివరించారు. అలాగే నూతనంగా అరబిక్ కోర్సును ప్రారంభించే అంశంపై చర్చించామని, కోర్సు వివరాలతో కూడిన డి.పి.ఆర్‌ను ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించారు. ముగ్గురికి కారుణ్య నియామకాలు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారన్నారు. సైన్స్, ఆర్ట్స్ కోర్సుల్లో కాంట్రాక్ట్ పోస్టుల నియామకాలపై చర్చించినట్లు వీసి చెప్పారు. రెక్టార్, రిజిస్ట్రార్‌లకు పూర్తి బాధ్యతలు: ఇప్పటి వరకు ఇన్‌చార్జిలుగా బాధ్యతలు నిర్వహించిన రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ బి.కరుణలకు పూర్తి బాధ్యతలు అప్పగించేందుకు పాలకమండలి ఆమోదం లభించింది.




వీరు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆయా పదవుల్లో పూర్తిస్థాయి బాధ్యతల్లో కొనసాగుతారని వీసి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శ్యామలారావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య హేమచంద్రారెడ్డి, రెక్టార్ వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ కరుణ, పాలకమండలి సభ్యులు ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, డా॥ సయీద్ మస్తాన్ అలీ, డా॥ పి.వి.కృష్ణ, డా॥ గురవయ్య, డా॥జి.ఎ.షాలినీ, కె.సాంబిరెడ్డి, ఆచార్య రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి జిల్లా కలెక్టర్

## డిసెంబర్‌లో సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలి

**మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించండి: కలెక్టర్**

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన పక్కాగృహాల పథకంలో చేపట్టిన ఇళ్ళ నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసి డిసెంబర్ మాసంలో సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఇక్కడి డిబి రెసిడెన్సి సమావేశం హాలులో అధికారులతో సమీక్షించారు. నవ రత్నాలు, పేదలకు పక్కాగృహాలు, గడప గడపకు మన ప్రభుత్వం ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు, ఎపి టిడ్కొ ఇళ్ళ పురోగతిపై డివిజన్ స్థాయి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హౌసింగ్ లే అవుట్లలో మౌళిక సదుపాయాలైన విద్యుత్ డ్రైనేజి, మంచినీటి సదుపా యాలకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని సూచించారు. ఇక ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు బాధ్యతా యుతంగా పని చేసి సత్ఫలితాలను సాధించాలన్నారు. అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గడప గడపకు వెళ్ళినపుడు ప్రజల ఆవేదను పరిగణలోకి తీసుకొని ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలని కలెక్టర్ దిశ దెశ నిర్దేశం చేసారు. పేదల ఇళ్ళ ప్రారంభానికి సిద్ధం చేయాలి: ప్రభుత్వం నిరుపేదలకు గూడు సదుపాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇక్కడ పేదల ఇళ్ళకు శ్రీకారం చుట్టారన్నారు. శ్రీకాళహస్తి తిరుపతి నియోజకవర్గాల పేద ప్రజలకు ఇక్కడ పక్కాగృహాల అవకాశం కల్పించారని వివరించారు. జిల్లాలో 71,855 ఇళ్ళు చేపట్టారని అయితే ప్రస్తుతం 15,466 ఇళ్ళు వివిధ దశల్లో ఉందని వాటిని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి డిసెంబర్‌నాటికి సామూహిక గృహ ప్రవేశాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 5526ఇళ్ళు పూర్తి అయినట్లు హౌసింగ్ అధికారులు చెబుతున్నారని వాటితో పాటురూఫ్ లెవల్‌లో 4177 ఉన్నాయని మరో 5763 పై కప్పుస్థాయిలో ఉన్న ఇళ్ళను పూర్తి చేయటానికి లబ్దిదారులను పనులు చేపట్టిన వారిని చైతన్య వంతుల్ని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్దిదారుల నుంచి పిర్యాదులు రాకూడదు: ప్రభుత్వం చేపట్టిన పక్కాగృహాల కాలనీల్లో ఎక్కడా మౌళిక సదుపాయాలకు సంబంధించి ఫిర్యాదులు రాకూడదని కలెక్టర్ కింది స్థాయి ఉద్యోగులను హెచ్చరించారు. కాలనీల్లో మంచినీటి సదుపాయాలు, లైటింగ్, డ్రైనేజ్‌కు సంబంధించిఎలాంటి ఫిర్యాదులు రాకూడదని పూర్తి అయిన ఇళ్ళకు సత్వరమే మంచినీటి సౌకర్యం కల్పనలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పర్యవేక్షించాలని ఎంపిడిఓలు తహశీల్దార్లు శ్లాబ్‌స్థాయి పై కప్పు స్థాయి ఇంటి లబ్దిదారులతో సమన్వయంతో పైప్‌లు కొని సిద్ధం చేయాలని ఆదేశించారు. అలసత్వంను సహించేది లేదన్నారు. అలాగే విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించి ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇల్లు కట్టుకునేందుకు రుణం కావాలని కోరే లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వార ఆర్థిక సహాకారం డి ఆర్ డిఎ, మెప్మా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దలేఅవుట్‌లు ఉన్న చోట కేటగిరి 3 కింద కాంట్రాక్టర్లు గుర్తించి ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.

## దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపుల్లో రూ.3కోట్ల 95 లక్షలు ఆదాయం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గమ్మకు హుండీల ద్వారా సమర్పించిన కానుకనలను మంగళవారం లెక్కింపు ప్రారంభించారు. ఈ మొదటిరోజు లెక్కింపుల్లో రు.3కోట్ల 95లక్షల 6వేల 500ల నగదుతో పాటు బంగారం 532 గ్రాములు, వెండి 13కెజిల 680 గ్రాములు వున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ ధర్భముళ్ళ భ్రమరాంబ తెలిపారు. హుండీల లెక్కింపును ఇఓ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ 12, 13 తేదీల్లో కూడా హుండీ లెక్కింపులు జరుపుతామన్నారు.

- ఈనెల 25న దుర్గమ్మ ఆలయం మూసివేత: ఈనెల 25న పాక్షిక సూర్యగ్రహణం వున్నట్లు ఆలయ వైదికులు నిర్ణయించినందున ఆ మేరకు ఉదయం 11 నుండి 26 ఉదయం వరకు ఆలయం మూసివేస్తున్నట్లు ఇఓ డి భ్రమరాంబ తెలిపారు. అలాగే 26వ తేదీ ఉదయం కవాట ఉద్ఘటన చేసి ఆలయ సంప్రోక్షణ, దేవతా మూర్తులకు స్నపనాభిషేకం నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ఆలయంలోకి భక్తులను అనుమతిస్తామన్నారు. ఈ సందర్భంగా ఈనెల 25 తేదీన ఉదయం ఆర్జిత సేవలన్నింటిని ఉదయం 10 గంటల లోగా నిర్వహించి ముగిస్తామన్నారు. అలాగే 26వ తేదీ నిర్వహించే ఆర్జిత సేవలని న్నంటిని నిలిపివేస్తున్నామన్నారు. 26 సాయంత్రం కేవలం శ్రీ అమ్మవారికి నిర్వహించే పంచహారతులను మాత్రమే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.



-ఘాట్‌రోడ్డు మూసివేత: ఎడతెగని వర్షాలవల్ల భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా ఘాట్‌రోడ్డును మూసివేస్తున్నట్లు ఇఓ డి భ్రమరాంబ మంగళవారం తెలిపారు.

# రాష్ట్రపతి ఆమోదంతో డాక్టర్ ఎండి నాయక్‌కు పిసిఎండి పదవి

## – ఆదేశాలు జారీ చేసిన రైల్వే బోర్డు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే మెడికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఎండి.నాయక్‌కు ప్రిన్సిపాల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదముద్ర వేశారు. రైల్వే జోన్‌లో హైయర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్‌లో మెడికల్ డైరెక్టర్‌గా పనిచేస్తునే, మరోపక్క, గుంతకల్లు రైల్వే డివిజన్‌లో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నాయక్‌కు రైల్వే వైద్య విభాగంలో శిఖాగ్రమైన పిసిఎండిగా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వ పంపిన ప్రతిపాదనను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదం తెలపడంతో డాక్టర్ నాయక్‌కు పిసిఎండిగా పదోన్నతి కల్పించి సదరన్ రైల్వేలో పోస్టింగ్ కల్పించారు. ఈ మేరకు రైల్వే బోర్డు ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం ప్రత్యేక డైరెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పిసిఎండి డాక్టర్ నాయక్ నేపథ్యం : దక్షిణాదిలో ప్రారంభమైన తొలి రైల్వే స్టేషన్ రాయపురం సమీపంలోని పెద్దబిడిగి గ్రామంలో మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1969లో వారి కుటుంబం నాటి కడప జిల్లాలోని నందలూరు (నాగిరెడ్డిపల్లి)కి నివాసం మార్చారు. అక్కడ ఉంటునే ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం, ఎంబిబిఎస్, డిటిడిసి కోర్సులు పూర్తి చేసి 1986/87లో రైల్వే వైద్య విభాగంలో ఎడిఎంఒగా సర్వీసులో చేరారు. 1991లో డిఎంఒగా పదోన్నతిపై విజయవాడ డివిజన్‌కు బదిలీ అయ్యారు. 1992-94 మధ్య కాకినాడలో రంగరాయ ప్రభుత్వ వైద్య కళాశాలలో సర్జన్ పిజి కోర్సు పూర్తి చేసి 1994లో గుంతకల్లు డివిజన్ రైల్వే ఆసుపత్రిలో జనరల్ సర్జన్‌గా బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి అదనపు సిఎంఎస్‌గా 2015 వరకు పనిచేశారు. ఈ సమయంలో గుంతకల్లు రైల్వే డివిజనల్ ఆసుపత్రిలో దాదాపుగా 8 వైద్య విభాగాలలో తీవ్రమైన కొరత ఉన్నప్పటికీ తన అపారమైన అనుభవంతో అన్ని తానై రైల్వే సిబ్బంది, వారి కుటుంబాల ఆరోగ్యం, సంక్షేమానికి విశేష కృషి చేశారు. అసలే 8 విభాగాలకు వైద్యులు లేక ఎలాగో అలా నెట్టుకొస్తున్న పరిస్థితుల్లో డాక్టర్ నాయక్‌ను సిఎంఎస్‌గా పదోన్నతిపై నాందేడ్ డివిజన్‌కు బదిలీ చేశారు. ఈ సమయంలో రైల్వే సిబ్బంది చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలువురి ప్రాణాలు కోల్పోయారు. వైద్యులు, పేషంట్లు లేక ఆర్థో, చిల్డ్రన్, ఫీమేల్ సర్జికల్ తదితర వార్డులను మూసివేశారు. 2016 సికింద్రాబాద్‌లోని లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రిలో చీఫ్ సర్జన్‌గా బదిలీ అయ్యారు.

2018 ఆగస్టులో గుంతకల్లు సిఎంఎస్‌గా బదిలీపై విచ్చేసి ఈ ఏడాది ఆగస్టు వరకు పని చేస్తూ దక్షిణ మధ్య రైల్వే మెడికల్ డైరెక్టర్‌గా సికింద్రాబాద్‌కు బదిలీ అయ్యారు. ఓ పక్క మెడికల్ డైరెక్టర్‌గా, మరో పక్క గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సిఎంఎస్‌గా అదనపు విధులు హై, బాధ్యతలు నిర్వర్తిస్తున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వం డాక్టర్.నాయక్ సేవలను గుర్తించి పిసిఎండిగా పదోన్నతి కల్పించి సదరన్ రైల్వే జోన్‌కు నియమించింది.

# ఉద్యోగుల మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీంను పొడిగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

## రాష్ట్ర జెఏసి అమరావతి నాయకులు బొప్పరాజు, వైవి రావు

**సచివాలయం. అక్టోబర్ 11. ప్రభాతవార్త.** ఉద్యోగులకు మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీమ్‌ను పొడిగిస్తూ 11.10.2022న ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఏపీ జెఏసీ అమరావతి పక్షాన బొప్పరాజు మరియు వైవీ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లుకు సంబంధించి వైద్య ఖర్చులు తిరిగి చెల్లించే మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీమ్ 31.07.2022తో కాలపరిమితి ముగిసింది. రీయంబర్స్‌మెంట్ కొనసాగింపు ఉత్తర్వులు 1.08.2022 నుండి లేనందున నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో వైద్యం చేయించుకున్న ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారన్నారు. దీంతో మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీమ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, గ్రూపు ఆఫ్ మినిస్టర్స్‌ని, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, ఈహెచ్‌ఎస్ సీఈఓ లను కలిసి తక్షణమే మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీమ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఏపీ జెఏసీ అమరావతి పక్షాన కోరడం జరిగిందన్నారు. మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని 11.10.2022న ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రతి సారి ఉద్యోగులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రస్తుతం ఇచ్చిన 31.03.2023 గడువు తేది ముగిసే లోపు మరలా మెడికల్ రీయంబర్స్‌మెంట్ స్కీమ్‌ను పొడిగిస్తూ ఉత్తర్వులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మెడికల్ రీయంబర్స్‌మెంట్ కొనసాగింపు ఉత్తర్వులు కొరకు ఎదురు చుస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు వెంటనే ప్రభుత్వం ఆమోదం కొరకు క్లైమ్ ప్రధానంగా 1.08.2022 తరువాత వైద్యం చేయించుకున్న ఉద్యోగులు వారి బిల్లులు ప్రొసెస్ చేసుకోవాలని ఏపీ జెఏసీ అమరావతి పక్షాన బొప్పరాజు మరియు వైవీ రావు కోరారు.

# దాగుడుమూతలు ఆడుతున్న బిజెపి, టిఆర్ఎస్

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు రెండు దాగుడు మూతలు ఆడుతున్నాయంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్తిని పాల్వాయి స్రవంతిని అధిష్టానం నియమించిందన్నారు. అదిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని, తాను కూడా ప్రచారంలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి గురించి మునుగోడు నియోజకవర్గ ప్రజలకు అందరికి తెలుసునన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయం, చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజలకు తెలియాలన్నారు. అనుకోకుండా ఉప ఎన్నిక వచ్చిందన్నారు. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవకుండా కుట్ర చేస్తున్నారన్నారు. బిజెపి, టిఆర్ఎస్ ఒక రాజకీయ చీకటి వ్యవమారం నడుస్తుందన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతుందన్నారు.

**కాంగ్రెస్ పార్టీ గెలవకూడదని కుట్ర: ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

ఇది కెసిఆర్, మోడి, అమిత్ షా మధ్య జరుగుతున్న వ్యవహారం అన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసిన క్షణాల్లోనే ఆమోదించడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ వంద కోట్లు, బిజెపి వంద కోట్లు సిద్ద ంచేసుకున్నాయన్నారు. టిఆర్ఎస్, బిజెపి దగ్గర ఉన్న డబ్బు వాళ్లు సంపాదించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వద్ద డబ్బుల లేదనాన్నరు. ఇలా వందల కోట్లు ఖర్చు పెట్టడం కాంగ్రెస్ పార్టీ చరిత్రలో లేదన్నారు. ఉపాధి హామి ద్వారా పని కల్పిచింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. పది రోజుల్లో విపరీతంగా డబ్బులు పంచుతున్నారన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కెసిఆర్‌ది, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాని మోడి డైరక్షన్‌లో పనిచేస్తుందన్నారు. టిఆర్ఎస్, బిజెపి వాళ్ల దగ్గర డబ్బులు తీసుకుని కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. బిజెపి, టిఆర్ఎస్ దగ్గర నోట్లు ముద్రించే మిషన్లు ఉన్నాయా? అవి ప్రజల సొమ్ము అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తమ్ముడు ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు, అందుకే రాలేకపోవచ్చు అన్నారు. ప్రచారానికి రాను అని అదిష్ఠానానికి ఆయన ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. ఒక్క కుటుంబంలో రెండు, మూడు పార్టీలు ఉన్న సందర్భాలు ఉన్నాయన్నారు.

చండూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం తగుల బెట్టడంలతో ఇద్దరి చేయి ఉందన్నారు. కెసిఆర్ దగ్గర రాష్ట్ర, బిజెపి దగ్గర కేంద్ర పోలీసులు ఉన్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర పోలీసులు డమ్మీ అని కార్యాలయం తగుల బెట్టారన్నారు. పోలీసుల్లో కొందరు టిఆర్ఎస్, బిజెపి కార్యాకర్తలు గుండాలుగా మారి దాడులు చేయిస్తున్నారన్నారు. అధికారంలో ఎవరు ఉంటే వాళ్ల మాటే పోలీసులు వినాలన్నారు. పోలీసులు కూడా ఇంత నీచమైన పరిస్తితుల్లో ఉండవచ్చునన్నారు. పోలీసు ఉన్నతాధికారులు ఇవన్ని చేయిస్తారన్నారు. కాంగ్రెస్ కార్యాలయం తగలబెట్టడంలో పోలీసులు ప్రమేయం ఉందన్నారు. డిజిపి ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరిని వదలం అన్నారు.

# 'మా హక్కులు, మా భవిష్యత్' నినాదంతో పురోగమించాలి

## బాలికలకు మహిళా, శిశు సంక్షేమ మంత్రి సత్యవతిరాథోడ్ హితవు



**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** 'మా హక్కులు, మా భవిష్యత్' అనే నినాదంతో భవిష్యత్‌లో బాలికలు ముందుకు పయనించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భగా మంగళవారం హైదరాబాద్‌లోని మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో శిశువిహార్‌లో బాలికలకు డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడపిల్లలు సగర్వంగా తలెత్తుకునేలా చేశారన్నారు. తమ ప్రభుత్వం ఆడపిల్లలకు అన్ని విధాలుగాను అండగా నిలిచిందని చెప్పారు. గర్భం దాల్చినప్పటి ఉండి పిల్లలు పుట్టి, వారికి వివాహం చేసేంత వరకూ అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. బాల్య వివాహాలు పూర్తిగా అరికట్టే ఉద్దేశ్యంతో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తీసుకొచ్చామని, దీంతో 18 ఏళ్ల నిండితేనే పెళ్లి చేయాలనే ఆలోచన ప్రతీ ఒక్కరిలోనూ వచ్చిందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా భరోసా, షీ టీం, సఃకేంద్రాలు బాలికలకు, మహిళలకు భద్రతా ఉన్నాయని చెప్పారు. ఈ అవకాశాలను ఆడపిల్లలు అందిపుచ్చుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్య, జాయింట్ డైరక్టర్లు లక్ష్మీదేవి, సునంద తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఎంసెట్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్

## నేటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్..

## 13 వరకు ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంసెట్-2022 ఇంజనీరింగ్ సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్ మంగళవారంనుంచి ప్రారంభమైంది. మొదటి రోజు 3374 మంది విద్యార్థులు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. సెకండ్ ఫేజ్‌లో 22,820 సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. నేడు(బుధవారం) కూడా విద్యార్థులు తమ వివరాలను అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. నేటి నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం కానుంది.

నేడు(బుధవారం), రేపు(గురువారం) విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. అక్టోబర్ 16న సీట్ల కేటాయింపు చేస్తారు. అక్టోబర్ 16 నుంచి 18 వరకు సీట్లు పొందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

# పాలిటెక్నిక్ సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లింపునకు 20 వరకు అవకాశం

## సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి శ్రీనాథ్

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కొన్ని ఓల్డ్ బ్యాచ్‌లకు సంబంధించిన పాలిటెక్నిక్ విద్యార్థులకు నిర్వహిస్తున్న సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లింపుకు గడువును పెంచారు. ఓల్డ్ స్కీమ్స్ అయిన సీ-09, సీ-14, సీ-16 విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి సప్లిమెంటరీ పరీక్షలు రాసుకోవడానికి అవకాశం కల్పించిందని సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి డాక్టర్ శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి డిసెంబర్‌లో పరీక్షలను నిర్వహించడానికి ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చినట్టు తెలిపారు.

అయితే వారికి సప్లిమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించడానికి ఈ నెల 20 వరకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ప్రభుత్వం మరోసారి వారికి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించడానికి అనుమతించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకునట్టు తెలిపారు.

# 2019-20లో పనిచేసిన విద్యా వలంటీర్లకు వేతనాలు మంజూరు

## రూ. 5.76 కోట్లను విడుదల చేసిన పాఠశాల విద్య డైరక్టర్

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 2019-20 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు వేతనాలను మంజూరు చేశారు. 2019-20 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 20 జిల్లాల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు చెల్లించాల్సిన గౌరవ వేతనాలను మంజూరు చేస్తూ పాఠశాల విద్య డైరక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. 20 జిల్లాల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు రూ. 5,76,99,000ను విడుదల చేస్తూ సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. 2019-20 విద్యా సంవత్సరంలో 20 జిల్లాల్లో పనిచేసిన విద్యా వాలంటీర్లకు వెంటనే వారి హాజరు మేరకు వారి అకౌంట్స్‌లో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన జిల్లా విద్యా శాఖ అధికారుల(డీఈవో)ను ఆదేశించారు. వేతనాల చెల్లింపు ఆలస్యం కాకుండా చూడాలని ఆదేశించారు.



# 'పంచారామాలు అభిషేక ద్రవ్యాల' అంశంపై విశాఖ శారద పీఠాధిపతి సారధ్యంలో సమీక్ష

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 11 ప్రభాతవార్త:** విశాఖ శారదపీఠాధిపతి సారథ్యంలో పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి 'పంచారామాలు-అభిషేక ద్రవ్యాల' అనే అంశంపై మంగళవారం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా స్వామి కీలక అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశానికి ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, ఇతర అర్చకులు, వేదపండితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి ఉపదేశమిస్తూ లింగాలను' కాపాడుకోవాల్సిన బాధ్యత అర్చకులపై ఉందన్నారు. అర్చకుల సమస్యలపై స్పందించుటకు ఎప్పుడూ శారదపీఠం అందుబాటులో ఉందన్నారు. వత్తిడులకు లొంగక అర్చకులు సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుటకు వెనుకాడకూడదన్నారు. ఆలయాల్లో పూరాతన సంప్రదాయాలకు పెద్ద పీట వేయాలన్నారు. నేడు భక్తుల్లో భక్తి భావం పెరిగిందన్నారు. లింగాలను కాపాడుకొనుటకు వెండి బంగారు ఆభరణాలతో బంధించకూడదన్నారు. సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించాలని సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం గుడిమల్లాంలోని పరశురామేశ్వరాలయం పురావస్తుశాఖ పర్యవేక్షణలో ఉండేదని 2003లో చంద్రబాబునాయుడు హయాంలో పురావస్తు శాఖ సారథ్యంలో ఆలయంను మరమ్మత్తు పేరుతో చర్యలు తతీసుకుంటే యాసిడ్‌ల ప్రభావంతో అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటిలో 6గురు మృతి చెందారు. ఇక పంచారాల్లో శ్రీకాళహస్తి ఆలయంలో లా ఐదు కాలాల్లో అభిషేకాలు నిర్వహించలేము. పంచారామాల్లో అలా చేయలేము. కాబట్టి సంప్రదాయాలు కాపడటానికి ధర్మపరిరక్షణ, మానవజాతి మనుగడ, ప్రస్తుత జీవన విధానంలో మార్పులు వచ్చాయి. స్వయంభువు లింగాలనుకాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీశైలంలో గతంలో లింగాన్ని కాపాడుకొనుటకు నాణేములతో రక్షించుటకు నిర్ణయించారు. తర్జన భర్జనల తరువాత ఓ నిర్ణయానికి వచ్చారు. దానికి అప్పటి దేవాదాయశాఖ అధికారి ఆజాద్ కకూడా అంగీకరించారు. కానీ దానిని అక్కడి అర్చకులు రాజకీయం చేసారు. దాంతో తమ ప్రతిపాదన మూలపడింది. దాని వల్ల ధర్మానికి లింగానికి నష్టం వాటిల్లింది. అలాంటి విధానాలకు స్వస్తి చెప్పాలి. లింగాల రక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని స్వామి అన్నారు. పాత తరానికి సంప్రదాయాలు, వివరాలు తెలుసు కాబట్టి వారికి అవగాహన ఉంటుంది. సంప్రదాయాలు, సిద్దాంతాలకు కట్టుబడి ఉండాలి. ఏ సమయంలో అంటే ఆ సమయంలో అభిషేకాలు జరపరాదని సూచించారు. ఎవరైన రాజకీయ పలుకుబడిని ఉపయోగించితాము తెచ్చిన పాలతోనే అభిషేకం చేయాలంటే అర్చకులు సంప్రదాయాలకు విరుద్ధంగా చేయకూడదు. అక్కడి సంప్రదాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

సంప్రదాయాలకు సంబంధించి అర్చకులు ఎవ్వరికి భయపడకూడదు. అర్చకులకు మద్దతు శారదపీఠం ఉంటుంది. కాబట్టి సంప్రదాయాలు కాడండి అని స్వామి పిలుపు నిచ్చారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు: శారదపీఠం పీఠాదిపతులు ఏర్పాటు చేసిన సమావేశానికి శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి ఇఓ వికె సాగర్‌బాబు, అర్చకులు, వేదపండితులు హాజరయ్యారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను పీఠాధిపతికి అందించారు. ఆలయం నుంచి ఉప ప్రధానార్చకులు సంబందం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, వేదపండితులు సురేష్‌వైదీశ్వర, కృష్ణమూర్తి గురుకుల్, దక్షిణామూర్తి తదితరులు హాజరయ్యారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో బ్యాంకుల తోడ్పాటు అభినందనీయం

## ఎస్ఎల్‌బిసి సమావేశంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన

**సచివాలయం, అక్టోబర్11, ప్రభాతవార్త:** రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో బ్యాంకులు అందిస్తున్న సహకారం అభినందనీయమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మంగళవారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో అన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకుల రుణ ప్రణాళిక వివిధ బ్యాంకులు సాధించిన ప్రగతి, సాధించిన లక్ష్యాలను సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తుందని.. రైతులకు పంట రుణాలు, కౌలు రైతులకు రుణాలు అందించాలని కోరారు.

పారిశ్రామికవేత్తను ప్రోత్సహించేందుకు, టిడ్కో గృహాల లబ్ధిదారులకు రుణాలు అందించాలన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల రుణ ప్రణాళిక మొత్తం రూ.3,19,480 కోట్లు అందించాలన్నారు. వ్యవసాయానికి రూ. 1,64,000 కోట్లు అందించాల్సి ఉండగా రూ.53 వేల కోట్లు మాత్రమే అందించారన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకునే బ్యాంకర్లు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ఆర్థిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్న కృషిలో బ్యాంకుల సహకారం అందిస్తుందని అభినందించారు.

ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో తగిన సహకారం అందించడం ద్వారా ఉపాధికి మార్గం సులభం అవుతుందని ఈ దిశగా బ్యాంకర్లు ఆలోచించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్, ఆప్కాబ్ ఎండీ ఆర్ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎల్‌బిసి సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన

# ట్రాఫిక్ పోలీసు అధికారులతో కొత్వాల్ భేటీ

## కొత్త నియమాల అమలుకు అందరు కృషి చేయాలని ఆదేశం

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** జంట నగరాలలో కొత్తగా అమల్లోకి తెచ్చిన ట్రాఫిక్ నియమాల అ మలుకు సంబంధించి సిటీ కొత్వాల్ నగర ట్రాఫిక్ పోలీసు అధికారులతో మంగళవారం సమీక్షించారు. పబ్లిక్‌గార్డెన్స్ వద్ద గల ట్రాఫిక్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ సమావేశంలో కొత్త నియమాల అమలు తీరుతెన్నులను ఆయన ఈ సందర్భంగా సమీక్షించడంతో పాటు ట్రాఫిక్ పోలీసు అధికారులకు అనేక అంశాల పై దిశా నిర్దేశం చేశారు. ట్రాఫిక్ పోలీసు అధికారుల విధులు కఠినంగా వుంటాయని, ఇదే సమయంలో అనేక సవాళ్లతో కూడుకుని వుంటుందని, ఈ క్రమంలోనే ఒత్తిళ్లు తలెత్తుతాయని ఆయన అన్నారు. కొత్తగా అమల్లోకి తెచ్చిన రోప్ నియమాలు కచ్చితంగా అమలు కావాల్సిందేనని, సిటీ ట్రాఫిక్ వ్యవస్థను దారిలోకి తేవాల్సిందేనని, ఈ విషయంలో ఎలాంటి మొహమాటం పనికిరాదని, అందరు సమిష్టిగా కృషిచేసి ఫలి తాలను రాబట్టాలని ఆయన ఆదేశించారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహనదారులు కచ్చితంగా గీత దాటకుం డా చూడాలని, ఇదే సమయంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ విషయంలో కఠినంగా వుండాల ని ఆయన కోరారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణ విషయంలో కఠినంగా వుండాలని, పాదచారుల కోసం నిర్మించిన వీటిని కచ్చితంగా వారికోసమే వుండేలా చూడాలని, ఈ సందర్భంగా ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గవద్దని ఆయన ఆదేశించారు. ప్రతిరోజూ ఆయా ప్రాంతాలలోని జంక్షన్లను అధికారులు సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి, వాస్తవాలను తెలుసుకుని వీలునుబట్టి మార్పులు చేర్పులు చేయాలని ఆయన సూచించారు.

ఫ్రీ లెఫ్ట్ విధానిన్ని కూడా కఠినంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజల ను ఇబ్బందులకు గురిచేయరాదని, వాహనదారులతో గౌరవంగా మెలగాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్, డిసిపిలు ప్రకాష్ రెడ్డి, కరుణాకర్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో కొత్వాల్ ఆనంద్ గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా సంస్థ (టిటిఐ)ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను ఆయన నేరుగా చూశారు. దీంతో పాటు మందుబాబులకు అక్కడి అధికారులు ఇస్తున్న కౌన్సిలింగ్‌ను పరిశీలించారు.



ట్రాఫిక్ పోలీసు అధికారులతో జరిగిన భేటీలో కొత్త నియమాలకు సంబంధించిన పోస్టర్‌ను చూపుతున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ సహా ఇతర అధికారులున్నారు

# ఇన్వెస్ట్‌మెంట్ మోసం కేసులో 12 మంది సైబర్ నేరగాళ్ల అరెస్టు

## పట్టుబడిన వారిలో నలుగురు చైనీయులు

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్ (పెట్టుబడుల గోల్‌మాల్) కేసులో నగర సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. వీరి లో నలుగురు చైనా దేశానికి చెందిన వారు కాగా ఐదుగురు ఢిల్లీకి చెందిన వారు.

మిగతా ముగ్గురు హైదరాబాద్‌కు చెందిన వారు. వీరంతా కలిసి ఒక ముఠాగా ఏర్పడి జంట నగరాలతో పాటు దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలకు చెందిన వారిని ఒక పద్ధతి ప్రకారం టార్గెట్ చేసి వారి నుంచి సుమారు 600 కోట్ల రూపాయల వరకు పె ట్టుబడుల పేరిట వసూళ్లకు పాల్పడినట్లు సైబర్ క్రైం పోలీసులకు అందిన ఫిర్యాదుపై రంగంలో దిగిన అధికారులు 12 మందిని కటకటాల్లో నెట్టారు. బాధితుల్లో హైద రాబాద్‌కు చెందిన వారు వందల సంఖ్యలో వున్నట్లు సమాచారం.

# బిజెపి నేతలు మాట్లాడుతున్న తీరు ఆమోదయోగ్యంగా ఉందా?

## ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** బిజెపి నేతలు మాట్లాడుతున్న తీరు ఆమోదయోగ్యంగా ఉందా? అంటూ రాష్ట్ర మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. బిజెపి ఎంపిల ప్రకటనలపై ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఎందుకు మౌనం వహిస్తున్నారంటూ నిలదీశారు. మోడికి చెవులు ఉన్నప్పటికీ, చెవిటి వాడిలా మౌనంగా ఉండటం దారుణం అన్నారు. ప్రధాని మౌనాన్ని ట్విట్టర్ వేదికగా ఎండగట్టారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా బిజెపి ఎంపిలు చేసిన వ్యాఖ్యలను మంత్రి కెటిఆర్ తన ట్వీట్‌కు జతపరిచారు. బిజెపి ఎంపి వర్మ హిందూ సభలో మాట్లాడుతూ ఓ వర్గాన్ని పూర్తి నిషేదించాలని వ్యాఖ్యానించారన్నారు. మరో ఎంపి ప్రాగ్యా ఠాకూర్ గాంధీని చంపిన గాడ్సేను దేశ భక్తుడిగా వర్ణిస్తారన్నారు. ఇంకో ఎండి బండి సంజయ్ మసీదులను తవ్వి చూడాలని, అందులో శివలింగాలు బయటపడితే వాటిని ముస్లింలకు అప్పగించాలని కామెంట్ చేస్తారన్నారు. బిల్కిన్ బానో రేపిస్టులు సంస్కారులు అని కొందరు పేర్కొంటున్నారని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## డిఎలు మంజూరు చేయాలి మంత్రి హరీశ్‌రావుకు టిఎన్‌జిఒ నేతల విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీఎన్‌జీవో కేంద్ర సంఘం నేతలు ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా డీఏలు మంజూరు చేయాలని, ఈహెచ్‌ఎస్ స్కీం అమలు చేయాలని కోరుతూ టీఎన్‌జీవో కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిల్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ మంగళవారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో హైదరబాద్ నగర శాఖ కార్యదర్శి శ్రీకాంత్, కేంద్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు తదితరులు ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి ఉద్యోగులకు మేలు చేయాలని కోరారు. టీఎన్‌జీవో సంఘం నేతలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై మంత్రి హరీష్ రావు స్పందిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్‌తో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తానని మంత్రి హామి ఇచ్చినట్టు టీఎన్‌జీవో అధ్యక్షులు రాజేందర్ తెలిపారు.

## అంతరిక్షంలో రియల్ లొకేషన్లలో!



అంతరిక్షంలో ఇపుడు ఓ సినిమానే నిర్మించబోతున్నారు. ప్రముఖ యాక్షన్ స్టార్ టామ్ క్రూజ్ హీరోగా స్పేస్‌లో ఓ సినిమా తెరకెక్కటానికి రెడీ అవుతోంది.. ఏవిధమైన గ్రాఫిక్స్ లేకుండా సినిమాలో ప్రధాన సన్నివేశాలను అంతరిక్షత కేంద్రంలోని రియల్ లొకేషన్స్‌లో చిత్రీకరించాలని మేకర్స్ భావిస్తున్నారు.. అంతే కాదు చాలా ఆసక్తికరమైన టైటిల్ కోసం పరిశీలన చేస్తున్నారు. ఎలాంటి డూప్‌లు లేకుండా యాక్షన్ సన్నివేశాల్లో అదరగొట్టే టాక్ క్రూజ్ అంతరిక్షంలో సైతం అదరగొడతారని మేకర్స్ భావిస్తున్నారు.. దీనికి సంబంధించి యుఎఫ్ఇజి చైర్మన్ మాట్లాడుతూ, సినిమాలో ఎక్కువశాతం భూమిపై చిత్రీకరణ ఉంటుందని, ప్రధాన పాత్రను మాత్రం అంతరిక్షంలోకి తీసుకెళ్తామన్నారు. ఆ రకంగా స్పేస్వాక్ చేసిన మొదటి పౌరుడు టామ్ క్రూజ్ అవుతాడని అన్నారు. టామ్ ఇపుడు స్పేస్‌లోనే విన్యాసాలకు రెడీ అవ్వటంతో అక్కడెలాంటి సాహసాలకు ప్రదర్శిస్తారో అన్న ఉత్సాహం, అందోళన సైతం అభిమానుల్లో నెలకొంది..

## నా కంటే ఎక్కువ నేర్చుకుంటున్నారు. నాకు నేర్పిస్తున్నారు....



### నమ్రత బ్యూటిఫుల్ పోస్ట్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు కుటుంబానికి ఓ ప్రత్యేకత ఉంది.. వారు తమ ఫ్యామిలీతో ఎపుడు హ్యాపీ మూమెంట్స్‌తో ఎంజాయ్ చేస్తూ ఉంటారు.. తాజాగా మహేష్‌బాబు భార్య నమ్రత తన ఇద్దరు పిల్లలు గౌతమ్, సితారతో కలిసి జర్నీలో ఉండగా ముగ్గురూ కలిసి ఉన్న సెల్ఫీని షేర్ చేసుకున్నారు. మా ముగ్గురులో ఎలాంటి తేడాలు లేవని, కానీ వారు ఇపుడు 'రోజురోజుకీ మరింత అందంగా మనసుతోపాటు బయట కూడ మారుతున్నారు. ఇపుడు వాళ్లు నా కంటే ఎక్కువ నేర్చుకుంటున్నారు. నాకు నేర్పిస్తున్నారు." వీళ్లు నా టీర్ అంటూ నమ్రత ఈ బ్యూటిఫుల్ పోస్ట్‌ను షేర్ చేశారు..

## 'పాపతో పైలం'. 'హంట్' నుంచి సాంగ్

సుధీర్‌బాబు హీరోగా భవ్య క్రియేషన్స్ పతాకంపై వి.ఆనంద ప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం హంట్... మహష్ దర్శకత్వం వహిస్తున్నారు.. శ్రీకాంత్, భరత్ ప్రధాన పాత్రలు పోషించారు..హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా నిర్మిస్తున్నారు. సినిమాలో పాపతో పైలం.. పాటను విడుదల చేశారు.. పటాకా




సాంగ్ ఆఫ్ ది ఇయర్ అంటూ విడుదల చేసిన పాపతో పైలం..లో సుధీర్‌బాబుతోపాటు అపరారాణి స్టెప్పులు వేశారు.. మరోసారి చిత్రంలో ఆమె సందడి చేసింది.. ఇందులో సుధీర్‌బాబు, అప్సరా రాణితోపాటు శ్రీకాంత్ భరత్ కూడ డ్యాన్స్ చేశారు.. ఈపాటకు యశ్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. జిబ్రాన్ సంగీతం అందించారు. మంగ్లీ, నకాష్ అజీజ్ ఆలపించారు.. కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. విడుదలైన కొన్ని క్షణాల్లోనే ఈ పాట వైరల్ అయ్యింది.. విజువల్స్ చాలా రిచ్‌గా అన్పించాయి.. ఇదొక స్టైలిష్ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా నిర్మిస్తున్నామని శ్రీకాంత్, భరత్ పోలీసు ఆఫీసర్ రోల్స్‌లో నటిస్తున్నారని మేకర్స్ తెలిపారు.. టీజర్‌కు ఇప్పటికే మంచి స్పందన వస్తోందన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

## 'జిన్నా'లో విష్ణు మంచు, సన్నీపై రొమాంటిక్ మాస్ మసాలా...



విష్ణు మంచు హీరోగా నటిం చిన తాజా చిత్రం జిన్నా. పద్మశ్రీ గ్రహీత, కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు ఆశీస్సులతో ఎవిఎ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ సంస్థలు రూపొంది స్తున్నాయి.. సన్నీ లియోన్, పాయల్ రాజ్‌పుత్ కథానా యికలు.. సూర్య దర్శకత్వం వహిస్తు న్నారు.. ఈచిత్రానికి జి.నాగేశ్వరరెడ్డి మూల కథ అందిం చారు. కోన వెంకట్ స్క్రీన్‌ప్లే రాశారు.. ఆయన క్రియేటివ్ ప్రొడ్యూసర్ కూడా.. దీపావళి సందర్భంగా అక్టోబర్ 21న సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది.. తాజాగా మంచు విష్ణు, సన్నీలియోన్ కలిసి చేసిన మంచి మాస్ మసాలా పాట.. జారు మిఠాయి... లిరికల్ వీడియోను విడుదల చేశారు. ఈ పాటను చూస్తుంటే యువత ఉర్రూత లూగేస్తారని తెలుస్తోంది.. అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.సింహా, నిర్మల రాథోడ్ ఆలపించారు. ఈ రొమాంటిక్ పాటకు ప్రేమ్ రక్షిత్ మాస్టర్ తన మాస్ స్టెప్పులతో ప్రాణం పోశారు..విడుదలైన ట్రైలర్‌కు ఇప్పటికే 3 కోట్ల వ్యూస్‌తో మంచి స్పందన వచ్చింది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై అంచనాలు పెరిగాయి.. విష్ణు మంచు ఈ చిత్రంపై బాగా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.. అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధంగా ఉంది..

## న్యూయార్క్ మేయర్...తగ్గేదేలే!



ఇటీవల ప్రతిష్టాత్మక 'తానా' ఉత్సవాలు అమెరికాలో వైభవో పేతంగా జరిగాయి. ఈ వేడుక లకు న్యూయార్క్ మేయర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తానా వేడుకల్లో పలువురు తెలుగు ప్రజలు, సెలబ్రిటీలు హాజర య్యారు.. ప్రముఖ యాంకర్ నటి అనసూయ భరద్వాజ్‌తోపాటు గాయని మంగ్లీ కూడ పాల్గొ న్నారు. విశేషం ఏంటంటే న్యూ యార్క్ మేయర్‌తో కలిసి అన సూయ బతుకమ్మ సంబరాలను నిర్వహించటం ప్రత్యేక ఆకర్షణ అయ్యింది.. ఆయనతో కలిసి సెల్ఫీలు దిగి ఉత్సాహంగా కన్పిం చారు.. కాగా పుష్ప సినిమాలో పాపులర్ అయిన సిగ్నేచర్ ఎక్స్ ప్రెషన్‌ను ఏకంగా మేయర్‌తోనే నటింపజేసింది అనసూయ.. దీంతో మేయర్ ..తగ్గేదేలే.. అంటూ ఆయనతో పాటు ఆయన ఆనూయాయులు జతకలిపారు. ఆసన్నివేశంతో కూడ ఫొటో ఇపుడు వైరల్ అయ్యింది.. అన సూయ చాలా ఎమోషనల్ అయ్యారు.. ' గౌరవప్రదమైన సంఘటనతో కూడిన సమయం.. బతు కమ్మ పండుగ న్యూయార్క్ నగరంలో తానా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బంగారు బతుకమ్మ వేడుకలను తెలంగాణ ఆడపడుచులా నిర్వహించటం చాలా గర్వంగా భావిస్తున్నానని పేర్కొన్నారామె..

====================

## టీషర్ట్‌పై సందేశం వైరల్




స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు.. సోషల్ మీడియాలో అమ్మడు చాలా యాక్టివ్ అనే విషయం తెలిసిందే. తాజాగా ఓ ఆసక్తిరమైన పోస్ట్‌తో అభిమానులను ఆశ్చర్య పరిచింది.. తన పెట్ డాగ్‌ఫొటోను షేర్ చేస్తూ 'వెనక్కి తగ్గా కానీ.. ఓడి పోలేదు' అని క్యాప్షన్ పెట్టింది.. మరో విశేషం ఏంటంటే తాజాగా ఇన్‌స్టా గ్రామ్ లో పెట్టిన ఓ పోస్ట్ ఇంట్రెస్ట్ కల్గిస్తోంది.




మంగళవారం ఉదయం ఆమె తన ముఖం కన్పించ కుండా. తను వేసుకున్న టీషర్ట్ మాత్రమే కన్పించేలా ఉన్న ఫొటోను షేర్ చేసింది.. ' ఒక వేళ మీరు దీన్ని కూడ వినాల్సి వస్తే.. మీరు ఎప్పటికీ ఒంటరిగా నడవరు' అని పోస్ట్‌చేస్తూ రెడ్ హార్ట్ ఎమోజీని జత చేసింది. ఆమె టీషర్ట్‌పై 'యువ విల్ నెవర్ వాక్ అలోన్'.. (మీరు ఎప్పటికీ ఒంటరిగా నడవలేరు) అనే క్యాప్షన్ ముద్రించబడి ఉంది... కాగా ఇందులో పరోక్ష సందేశం ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.. సమంత తన అనారోగ్యం నుంచి కోలుకోవటానికి తిరిగి పనిలో బిజీ అవ్వటానికి ప్రయత్నిస్తోందని, తాను బలంగా ఉన్నా నని, సపోర్ట్ సిస్టమ్ కూడ ఉందని తెలియజేస్తోందని అంటున్నారు.. కాగా సమంత ఇన్‌స్టాపోస్ట్‌పై సెలబ్రిటీలు, ఆమె స్నేహితులు, అభిమానులు బాగానే స్పందిస్తున్నారు.. 'మోర్ పవర్ టు యూ.. బీ స్ట్రాంగ్' అంటూ అర్ధం వచ్చేలా ఎమోజీలను సానుకూల సందేశాలను పోస్ట్‌చేయటం విశేషం.. సమంత పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.

## స్టార్ ఇండియన్ క్రికెటర్ గెస్ట్‌రోల్



ప్రముఖ క్రికెటర్లు సినిమాల్లో అంతగా కన్పించలేదు.. అయి తే ప్రస్తుతం టీమిం డియా వన్డే ఇంటర్నేషనల్ కెప్టెన్ శిఖర్ ధావన్ ఇపుడు తెరపై ఓ గెస్ట్‌పాత్రలో కన్పించబో తున్నారు. తాజా సమాచారం ప్రకారం బాలీవుడ్‌లో రిలీజ్ కానున్న డబుల్ ఎక్స్ఎల్ మూవీలో శిఖర్ ధావన్ చిన్న అతిథి పాత్రలో అలరించ నున్నారు. ఈచిత్రంలో సోనాక్షి సిన్హా, హుమా ఖురేషి ప్రధానపాత్రల్లో నటించారు. ఈ విషయంపై శిఖర్‌ను ప్రస్తావించగా, దేశం కోసం ఆడే అథ్లెట్‌గా జీవితం ఎపుడూ చాలా హడావుడిగా ఉంటుంది.. మంచి వినోదాత్మక చిత్రాలను చూడటం నాకు ఇష్టమైన వాటిలో ఒకటి..ఈ అవకాశం నాకు వచ్చి కథ విన్నపుడు ఇది నాపై చాలా ప్రభావం చూపింది... ఇది మొత్తం సమాజానికి ఒకింత అందమైన సందేశం.. అందుకే నేను అంగీకరించాను' అని పేర్కొన్నారు. శిఖర్ వ్యాఖ్యలు ఇపుడు వైరల్‌గా మారాయి.

## నవ్వులు గ్యారెంటీ: ఫణి కృష్ణ



ప్రముఖ నిర్మాత కెకె రాధామోహన్ , హీరో ఆది సాయికుమార్ హీరోగా శ్రీసత్యసాయి ఆర్ట్స్ లో మణికృష్ణ సిరికి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం క్రేజీ ఫెలో... ఈచిత్రంలో దిగంగన సూర్యవంశి మిర్నా మీనన్ హీరోయిన్లు, ఈనెల 14న ఈ రిలీజ్ కానుంది.ఈసందర్భంగా దర్శకుడు ఫణికృష్ణ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే. పదేళ్లుగా ఇండ్రస్టీలో ఉన్నాను. షార్ట్‌ఫిల్మ్స్ , యాడ్‌ఫిల్మ్ చేశాను.. చిన్న సినిమాలకు పనిచేశాను.. కళ్యాణ్‌కృష్ణగారి వద్ద రచన విభాగంలో కూడ చేశాను.క్రేజీ ఫెలో కథ రాధామోహన్‌గారికి చెప్పాను. ఆయనకు నచ్చింది. ఆసినిమాతో బిగ్‌స్రీకన్‌పైకి రావటం ఆనందంగా ఉంది.. ఇది క్యారెక్టర్ బేస్డ్‌మూవీ... హీరో పాత్రను క్రేజీగా డిజైన్ చేశాం.. చెప్పిన మాటని పూర్తిగా వినకపోతే వచ్చే ప్రాబ్లమ్స్‌ను హిలేరియస్‌గా చూపించాం.. చాలా మంచి వినోదం ఉంటుంది.. ఎంటర్‌టైన్‌మెంట్ ఎపుడు వర్కవుట్ అవుతుందని నమ్ముతాను.. ఆది గారిని ఫుల్‌లెంగ్త్ లవ్ ఎంటర్‌టైనర్‌లోచూసి చాలా రోజులైంది.. చిత్రం చూసిన తర్వాత ప్రేక్షకులు మంచి చిరునవ్వుతో బయటికి వస్తారు. నిర్మాత సినిమాకు కావాల్సింది సమకూర్చారు. మంచి ప్రీపొడక్షన్ వర్క్‌చేశాం.. పక్కాగా చేయటం వల్ల త్వరగా షూటింగ్ పూర్తిచేగలిగాం.. సినిమా బాగుందని తెలిస్తే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారు. ఇది మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.

## మిస్టీరియస్ లవ్‌స్టోరీ..



కర్ణాటక సీనియర్ రాజకీయనేత జమీర్ అహ్మద్‌కుమారుడు జైద్‌ఖాన్, జయతీర్ధ దర్శకత్వం వహించిన పాన్‌ఇండియా చిత్రం బనారస్.. తో సినీరంగ ప్రవేశం చేస్తున్నారు. బనారస్ సిటీ '(వారణాసి) నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన ప్రేమ కథగా రూపొందుతోంది. సోనాల్ మోం టెరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎస్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తిరకరాజ్ బల్లాల్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం నవంబర్ 4న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ , మలయాళ భాషల్లో విడుదల కానుంది.. నాంది సతీష్ వర్మ ఈచిత్రాన్ని తెలుగురాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు. ఈసంద ర్భంగా యూనిట్ సభ్యులు హైదరాబాద్‌లో మాట్లాడారు. జైన్ ఖాన్ మాట్లాడుతూ, తెలుగు ప్రేక్షకులకు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. నవంబర్ 4న ఈచిత్రం విడుదల అవుతుంద న్నారు. కార్యక్రమంలో సోనాల్ మాంటెరో, సతీష్‌వర్మ, తదితరులు మాట్లాడారు

## 'సిరివెన్నెల'కు నివాళిగా 'నువ్వే నువ్వే' అంకితం

త్రివిక్రమ్ శ్రీనివాస్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ స్రవంతి మూవీస్ పతాకంపై రవికిశోర్ నిర్మించిన చిత్రం నువ్వే నువ్వే.. తరుణఫ్, శ్రియశరణ్ జంటగా నటించారు. ప్రకాష్‌రాజ్, చంద్ర మోహన్, సునీల్, రాజీవ్‌కనకాల, తనికెళ్ళ భరణి, అనితాచౌదరి తదితరులు నటించారు. ఈచిత్రం విడుదలై 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎఎంబి సినిమాస్‌లో స్పెషల్ షో వేశారు. ఈ ప్రదర్శనకుయూనిట్ హాజరైంది.. త్రివిక్రమ్ మాట్లాడుతూ, వనమాలి హౌస్‌లో నువ్వే కావాలి షూటింగ్ జరుగుతుంది.. రవికిశోర్‌గారు నేను పక్కన ఖాళీ స్థలంలో నడుస్తూ మాటల మధ్యలోకథ చెప్పా.. ఆయన చెక్ బుక్ తీసి ఒక అమౌంట్ వేసి ఇచ్చారు.. నువ్వే కావాలి రైటర్‌గా ఎంత రెమ్యూనరేషన్ ఇచ్చారో.. దాదాపుగా అంత అమౌంట్ అడ్వాన్స్‌గా ఇచ్చారు. నేను దాంతో బైక్



కొనుకున్నానని అన్నారు. అప్పటికీ నేను రాసిన నువ్వే కావాలి షూటింగ్‌లో ఉందని, నేను ఏం చేయగలనో తెలియదు. కానీ నేను చెప్పిన కథ విని రవికిశోర్‌గారు ఎంతో నమ్మారు..ఆయనకు నేను ఎన్నిసార్లు కృతజ్ఞతలు తెలిపినా సరిపోదని అన్నారు. నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడుతూ, త్రివిక్రమ్ చెప్పిన కథ బాగా నచ్చిందని అన్నారు.. ఇందులో నేను రాముడు అని ఎంతో అప్యాంగా పిలుచుకునే సిరివెన్నెల సీతారామశాస్త్రిగారు లేకపోవటంన ఆయనతో నాకున్న అనుబంధం గురించి చెప్పటానికి మాటలు రావటం లేదన్నారు. సుమారు 80 నుంచి 90 పాటలకు అసోసియేట్ అయ్యామన్నారు.. చాలా పాటలకు రాత్రిళ్లు కూర్చున్నామన్నారు. నా కళ్లలోకి చూసి నచ్చిందో లేదో చెప్పేవారన్నారు. త్రివిక్రమ్ చెప్పినట్టు నువ్వే నువ్వేను ఆయనకు అంకితం ఇస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హీరో తరుణ్, ప్రకాష్‌రాజ్, శ్రియ, నృత్యదర్శకురాలు సుచిత్రా చంద్రబోస్, శంర్, హరి అనుమోలు, మధుమిత, అనితాచౌదరి, శిల్పా చక్రవర్తి,ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తికరమైన విజువల్స్.. రామ్‌సేతు

స్టార్ హీరో అక్షయ్‌కుమార్ ప్రస్తుతం ఈ ఏడాదిలో పలు చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. పాన్ ఇండియా మార్కెట్‌లో మరో సినిమా 'రామ్ సేతు'తో రాబోతున్నారు. ఈచిత్రానికి అభిషేక్ శర్మ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం ప్రారంభం నుంచి అంచనాలు భారీగా ఉన్నాయి.. కాగా ఫైనల్‌గా ఈచిత్రానికి సంబంధించి పాన్‌ఇండియా ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ట్రైలర్‌ను పరిశీలిస్తూ.. చాలా ఆసక్తికంగా ఉంది.. సాలిడ్ విజువల్స్‌తో ఆకట్టుకుంటోంది..



రామాయణంకు ఆధారం అయిన రామ్ సేతును దాని చుట్టూ జరిగే అన్వేషణలో అక్షయ్‌కుమార్ , సత్యదేవ్ తదితరులు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి? అనే విధంగా ట్రైలర్ కననఇపస్తోంది. సన్నివే శాలకు అనుగుణంగా భారీ విజువల్స్ చాలా బాగా ఉన్నాయి. ఈచిత్రానికి బిజార్జ్ స్కోర్‌ప్రత్యేకంగా నిలిచింది.. ఈచిత్రం పాన్‌ఇండియస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'నిన్నేచూస్తు'. గీతాలు విడుదల



శ్రీకాంత్ గుర్రం, బుజ్జి (హేమలతారెడ్డి) జంటగా రాబోతున్న చిత్రం 'నిన్ను చూస్తు'.. ఈచిత్రానికి కె.గోవర్ధనరావు దర్శకత్వం వహించారు.. వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్‌లో నిర్మితమవుతున్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా ఆడియోను ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ విడుదల చేశారు. ఈ పాటలకు మంచి స్పందన వస్తోంది. ఈచిత్రం ఈనెల చివరి వారంలో విడుదలకు సిద్ధమైందని నిర్మాత హేమలతారెడ్డి తెలిపారు. ఈచిత్రం ఆడియోను మణిశర్మగారు విడుదల చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.. కుటుంబంలో ఎన్ని సమస్యలున్నా ప్రేమ ఎపుడూ ఓడిపోకూడదు అనే ఆలోచనతో పెద్దలకు ప్రేమి కులకు అర్ధమయ్యేలా ఈచిత్రం ఉంటుందన్నారు. సీనియర్ నటుడు సుమన్, సుహాసిని, భానుచందర్, షాయాజీషిండే గార్ల సపోర్ట్ సినిమాకు ప్లస్ అయ్యిందన్నారు. దర్శకుడు చెప్పిన కథ నచ్చటంతో ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. ఇందులో రమణ్ రాథోడ్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు. ఈనెల 21న ప్రసాద్ ల్యాబ్స్‌లో గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందని చివరి వారంలో విడుదల చేస్తామన్నారు..

# 'అట్లతద్దోయ్.. ఆరట్లోయ్..'

**ఆశ్వయుజ బహుళ తదియ** నాడు వచ్చే పర్వదినం అట్లతదియ. దీనినే ఉయ్యాల పండుగ, గోరింటాకు పండుగ మరియు చంద్రోదయ ఉమావ్రతం అని కూడా అంటారు. స్త్రీలంతా ముందురోజే గోరింటాకు పెట్టుకుని, అట్లకోసం పిండి సిద్ధం చేసుకునే పనిలో హడావిడిగా వుంటారు. అట్లతదియ రోజు ఉదయాన్నే శుచిగా తయారై గౌరీపూజచేసి పది అట్లను నైవేద్యంగా సమర్పిస్తారు. తరువాత ముత్తయిదువులను పిలిచి అట్లను వాయనంగా సమర్పిస్తారు. ఆడవాళ్ళు



'అట్లతద్దోయ్.. ఆరట్లోయ్..' అంటూ సరదాగా పాటలు పాడుతూ ఊయలలూగుతారు. ఆ రోజంతా స్నేహితులు, తోటి ఆడవాళ్లతో ఆనందంగా తమ సంతోషాల్ని పంచుకుంటూ ఉత్సాహంగా గడుపుతారు. దీనివల్ల ఈ వర్షఋతువులో ఇంటిపనులు చేసే ఆడాళ్లకు కారికం వంటి జబ్బులు రాకుండా అంటే ఎక్కువగా నీటిలో ఉండటం వల్ల అరిచేతులు అరికాళ్ళలో వచ్చే మంటలు రాకుండా గోరింటాకు చేస్తుంది. మినుములు రాహువుకు, బియ్యం చంద్రునికి మరియు అట్లు కుజునికి ప్రీతికరమైనవిగా ప్రతీతి. కావున రాహు, చంద్ర, కుజ గ్రహ దోషములన్నీ తొలగిపోతాయని విశ్వసిస్తారు. మినుము తింటే ఇనుము తిన్నట్లు అంటారు. పెద్దలు ఎక్కువగా వంగటం, లేవటం వంటి పనులు దైనందిన పనుల్లో ఆడవాళ్లకు ఎదురవుతుంటాయి. కాబట్టి నడుమునకు బలాన్నిచ్చేందుకు ఈ అట్లను తినటంగా అనుకోవచ్చు.



ఈ వ్రతాన్ని స్వయంగా నారద మహాముని పార్వతీదేవికి చెప్పగా ఆమె శివునికోసం చేసినట్టు పురాణ గాథ. దీనికి సంబంధించిన కథగా ఒక రాజకుమార్తె తన సఖులైన మంత్రి, సైన్యాధికారుల కుమార్తెలతో కలిసి ఈ వ్రతం ఆచరిస్తుండగా, ఉపవాసదీక్ష పూర్తికాకమునుపే నీరసించి పడిపోవటంతో ఆమె అన్నగారు చెల్లెలమీద ప్రేమతో చంద్రుడు వచ్చేసాడనిచెప్పి ఆమెను ఆహారం స్వీకరించాచేసాడని, అందువల్ల ముసలి భర్త ఆమెకు లభించి దుఃఖిస్తుండగా పార్వతీదేవి అనుగ్రహంతో ఈ వ్రతమాచరించి అక్షింతలు అతనిపై చల్లగనే యువకుడైనట్టు చెప్పుకుంటారు. అయితే తార్కికంగా గమనిస్తే, ఆ రోజుల్లో ఆడవాళ్ళు అవిశ్రాంతంగా ఇంటిపనులతో తలమునకలై వుండే వాళ్ళు. నలుగురిలో కలవాలన్నా అత్తగారు, భర్తల అనుమతి కావలసివచ్చేది. అయితే ఇలాంటి వ్రతల పేరుతో అయితే కాదనలేకపోతారు కాబట్టి అనుకోవచ్చు. దాని వల్ల స్నేహితులను, బంధువులను కలుసుకుని మానసిక శారీరక ఆరోగ్యం పొందటానికి ఉద్దేశించినట్లు అర్థమౌతుంది.

- దేగల అనితాసూరి

# లక్ష్యం వైపు సాగడానికి ఎప్పుడూ భయపడొద్దు



**ఓ ఏడాది విరామం తీసుకుంటేనే రేసులో నిలబడటం కష్టమనే ఐటి రంగంలో 13 ఏళ్ల గ్యాప్ తర్వాత కూడా నిలదొక్కుకున్నారావిడ. ఏ స్థాయిలో అంటే.. ఇప్పుడావిడ ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ సంస్థలో 40 వేల మందకి బాస్.. అంతే కాదు.. ప్రతిష్ఠాత్మక 'హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్ ప్రైజెస్ అసోసియేషన్' (హైసియా) అధ్యక్షురాలిగానూ ఎన్నికయ్యారు. ఆవిడే మనీషా సాబూ. మూడు దశాబ్దాల వయస్సున్న ఈ సంస్థకు ఓ మహిళ సారథ్యం ఇదే మొదటిసారి. ఈ హైదరాబాదీ కోడలి ప్రస్థానాన్ని గూర్చి తెలుసుకుందాం..**

నా గురించి చెప్పమంటే.. డ్రీమర్‌ని అంటా. పెద్ద కలలు కనడం వాటిని సాధించేవరకూ ఎంత కష్టమైనా పడట నాకలవాటు. కొత్తగా ప్రయత్నించే వారు. వ్యాపార ఆలోచనలో ఉన్నవారు, విశాల దృక్పథంతో ఆలోచంచే వారు. పెద్దకలలు కని వాటిని సాకారం చేసుకోవడానికి ప్రయత్నించే వారి నుంచీ స్ఫూర్తి పొందుతూంటా. పుట్టింది మహారాష్ట్రలోని ఔరంగాబాద్. నాన్న ప్రభుత్వ ఉద్యోగి. ఆయన బదిలీల వల్ల దేశంలో దాదాపు అన్ని నగరాలూ తిరిగా. మా శ్రీవారు సంజయ్‌ది హైదరాబాదే.

ముగ్గురన్నయ్యలతో సమానంగా నన్ను పెంచారు అమ్మానాన్న. ఎన్‌ఐటి నాగ్‌పూర్ నుంచి ఇంజినీరంగ్, ముంబయిలో ఎంబిఎ చేశా. ముందు నుంచీ నా దృష్టి సాఫ్ట్‌వేర్ రంగంపైనే! కులం, ప్రాంతం, లింగంతో సంబంధం లేకుండా సమాన అవకాశాలు, ప్రపంచంలోని ప్రఖ్యాత నిపుణులతో పని చేయొచ్చున్న ఉద్దేశంతోనే దీన్ని ఎంచుకొన్నా. కానీ చదువయ్యాక సొంత ఊరు వెళ్లిపోయాం. కెరియర్ కంటే పెళ్లి ముఖ్యమని నాన్న ఉద్దేశం. అయినా నేను కెరియర్‌కి ఫుల్‌స్టాప్ పెట్టలేదు. చిన్న చిన్న వ్యాపారాలు చేశా. స్కూళ్లలో కంప్యూటర్ పాఠాలూ బోధించా. ఇలా 13 ఏళ్లు గడిచాక 2001లో కార్పొరేట్ ప్రపంచంలోకి అడుగుపెట్టా. రోజురోజుకీ మారిపోయే రంగం ఇది. ఇన్నేళ్ల గ్యాప్ తర్వాత ప్రయత్నిస్తుంటే తరస్కరణలు సాధారణమే. వాటికి ముందునుంచీ సిద్ధంగానే ఉన్నా. పరిశ్రమ పోకడలను బట్టి తగిన కోర్సులు నేర్చుకుంటూ వచ్చా. అయినా ఆర్థిక రంగంలో అటుపోట్ల కారణంగా సంస్థల మూసివేత, విలీనాలు జరిగేవి. కెరియర్‌లో నిలదొక్కుకోవడానికి కసితో పనిచేసేదాన్ని. బాధ్యతలు తీసుకోవడంలో ముందుండేదాన్ని. ఈ తీరే హైసియాకు సారథిని చేసింది. ఎంఐటి, స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయాల నుంచి మేనేజ్‌మెంట్ కోర్సు చేశా. ఇన్ఫోసిస్ హైదరాబాద్, ఇండోర్‌లకు హెడ్‌ని కూడా 2010లో హైదరాబాద్ విభాగంలో 23 మంది ఉద్యోగులం ఉండే వాళ్లం ఇప్పుడా సంఖ్య 40వేలకు పైనే ఉద్యోగ ప్రస్థానంలో పదిసార్లు ఎక్స్‌లెన్స్ అవార్డుని అందుకున్నా. ఐఎస్‌బి, ఐఐటి, ఇక్ఫాయ్ విద్యార్థులకు ప్రసంగాలనీ ఇస్తుంటాను. తెలంగాణ ప్రభుత్వం నుంచి 'విమెన్ అచీవర్ పురస్కారాన్నీ అందుకొన్నా.

**ఏమిటీ.. హైసియా?** 30 ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ సంస్థ ఐటి పరిశ్రమ, చిన్న, మధ్యతరహా సంస్థల అభివృద్ధి, ఐటి లీడర్‌షిప్, సంబంధిత పాలసీలు మొదలైన అంశాలపై పనిచేస్తుంది. తెలంగాణలో దాదాపు 90 శాతం ఐటి ఉద్యోగులకు ప్రతినిధి.

కొవిడ్.. పెళ్లి, మెటర్నిటీ తర్వాతా ఉద్యోగాన్ని కొనసాగించే వీలును మహిళలకు కల్పించింది. వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం వారికి కెరియర్ బ్రేక్ లేదా ఉద్యోగాన్నే వదిలే పరిస్థితి రాకుండా అడ్డుకుంది. అయితే కొంత ఒత్తిడికి కారణమైందన్నదీ వాస్తవమే. నెట్‌వర్కింగ్, తోటివారి నుంచి నేర్చుకోవడం, ప్రొఫెషనల్‌గా ఎదిగే వీలు లేకుండా పోయింది. అందుకే సంస్థలు హైబ్రిడ్ పద్ధతిని ప్రవేశపెట్టాయి. హైసియా నుంచి మేమూ వివిధ స్థాయిల్లోని కనీసం వెయ్యి మంది మహిళల్లో స్ఫూర్తిని నింపే ప్రోగ్రామ్‌లు, ప్రణాళికల్ని రూపొందిస్తున్నాం.

**స్ఫూర్తిగా నిలవాలని...** హైసియా అధ్యక్షురాలిగా రెండేళ్ల వ్యవధిలో తెలంగాణలో ఐటి పరిశ్రమ వృద్ధిలో కీలకపాత్ర పోషించాలన్నది నా ధ్యేయం. ఇందుకోసం హైసియా సభ్యులు, ప్రభుత్వం, ఇతరులతో కలిసి పనిచేస్తున్నా. ఐటిలో అమ్మాయిల ప్రాధాన్యం పెరగడానికీ కృషి చేస్తున్నా. కాలేజ్ పిల్లలతో మాట్లాడి ఈ రంగంపై అవగాహననూ కల్పిస్తున్నా. ఇప్పటివరకూ ఈ పదవిలో అమ్మాయిలెవరూ లేరు. నాదైన ముద్ర వేయడం ద్వారా మరింత మంది అమ్మాయిలు నాయకత్వహోదాను అందుకునేలా స్ఫూర్తినివ్వాలన్నది లక్ష్యం.

**చుట్టూ చూడండి.. అవకాశాలు బోలెడు..** ఆడవాళ్లకి నేనె చెప్పేదొకటే. కలల్ని కడనానికి, లక్ష్యం వైపు సాగడానికి ఎప్పుడూ భయపడొద్దు. కానీ మనకు కెరియర్‌ను పక్కన పెట్టాల్సొచ్చే పరిస్థితులెన్నో! అలాంటప్పుడు చుట్టూ చూడండి. ఎన్నో ప్రత్యామ్నాయాలు కనిపిస్తాయి. వాటిని అందుకొంటే పరిస్థితుల్లో మార్పు వచ్చినప్పుడు తిరిగి కెరియర్‌ను చక్కగా కొనసాగించొచ్చు. కుటుంబం, బాధ్యతలున్నా మీకంటూ కొన్ని ప్రాధామ్యాలను ఏర్పరచుకోండి. ఏ పని చేసినా మన ముద్ర వేసినప్పుడే విజయం సాధించినట్టు. ❑

# ఇంట్లోనే సహజ క్లీనర్లు !

**క్రిములన్నీ పోవాలి.. ఇల్లు తళతళా మెరవాలని క్లీనర్లకు తెగ ఖర్చు పెడతాం కదా! కానీ వాటిల్లో రసాయనాలు మరింత ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మరి పరిష్కారం? సొంతంగా తయారు చేసుకోవడమే!**



- ఒక చిన్న నిమ్మకాయను తురిమి ఆ పొట్టు, రెండు బిర్యానీ ఆకులు కప్పు నీటిలో వేసి మరిగించండి. ఆరాక రెండు టేబుల్ స్పూన్ల ఎసెన్షియల్ ఆయిల్ కలిపి, స్ప్రే బాటిల్‌లో పోసి ఉంచకోండి. దీంతో కప్‌బోర్డులు వగైరా తుడవండి. మెరవడమే కాదు.. సహజ సువాసన కూడా స్ప్రే చేసే ప్రతి సారీ బాటిల్‌ను షేక్ చేయడం మాత్రం తప్పనిసరి.
- కప్పు నీటికి పావుకప్పు వెనిగర్ రెండు టేబుల్ స్పూన్ల ఎసెన్షియల్ ఆయిల్ కలిపి స్ప్రే బాటిల్‌లో పోయండి. అద్దాలు, కిటికీలను ఈ మిశ్రమంతో తుడిచి చూడండి. తెలిగ్గా శుభ్రపడతాయి.
- అరకప్పు వెనిగర్‌కి 3 టేబుల్ స్పూన్ల చొప్పున ఆలివ్ నూనె, నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ కలిపి ఓ గాజు బాటిల్‌లో పోసి ఉంచండి. ఏదైనా వస్త్రం లేదా దూది మీద దాన్ని చల్లుకొని చెక్క ఫర్నిచర్‌ని శుభ్రం చేయండి. క్రిములు దూరమవ్వడమే కాదు.. చెక్క, మెరుస్తుంది.
- బాత్‌రూమ్‌లో పసుపు వచ్చని మరకలా? కప్పు వెనిగర్‌కి నిమ్మకాయ రసం, రెండు స్పూన్ల బేకింగ్ సోడా, నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ రెండు టేబుల్ స్పూన్ల చొప్పున కలిపి గోడలపై పిచికారీ చేయండి. అరగంట అయ్యాక బ్రష్‌తో రుద్దుతూ కడిగితే సరి!
- కప్పు మరిగించిన నీటికి అరకప్పు వెనిగర్, కొన్ని చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ కలిపి, ఇల్లు తుడిచే నీటిలోకల పండి. దీంతో తుడిస్తే ఫ్లోర్ తెలిగ్గా శుభ్రమవు తుంది. ❑

# తీపి ఎక్కువ తింటే..

బరువు పెరగడం ఒక్కటే కాదు.. తీపితో మరికొన్ని సమస్యలూ ఉన్నాయి..

- మొటిమలు, యాక్నె పెరగడానికి కారణం తీపి ఎక్కువగా తినడమే అంటున్నాయి అధ్యయనాలు. ఇందుకోసం సంప్రదాయ వంటకాలు ఎక్కువగా తినే గ్రామీణులపైనా శుద్ధి చేసిన తీపి పదార్థాలు ఎక్కువగా తినే పట్టణ యువతపైనా అధ్యయనం చేసినప్పుడు..యాక్నె సమస్య పట్టణ ప్రాంతపు టీనేజర్లలోనే ఎక్కువగా కనిపించింది.



- మనసు బాగోలేప్పుడు తీయగా ఉండే కేకులు, పేస్ట్రీలు, చాక్లెట్లు తింటాం కదా! కానీ అవి దీర్ఘకాలంలో డిప్రెషన్‌లోకి నెట్టేస్తాయట.
- ముఖంలో వయసు ఛాయలు కనిపిస్తున్నా, చర్మం సాగిపోయి ముడతలు పడుతున్నా ప్రధాన కారణం చక్కెరలే. ఇవి చర్మం సాగే గుణాన్ని కోల్పయేలా చేస్తాయి.
- వాపులు తలెత్తడానికీ, దంతాల ఆరోగ్యం పాడవడానికీ, అజీర్తి సమస్యలకి కూడా ఎక్కువగా తీపి తినడమే కారణం. అందుకే శుద్ధి చేసిన చక్కెర్లు అంటే పంచదార ఉండే స్వీట్లకి దూరంగా ఉండాలి. ❑

# బుగ్గలకు గులాబీ అందం !

**మెరిసే ముఖానికి కెంపు రంగు అద్దుకున్న బుగ్గలు మరింత అందాన్ని స్తాయి కదూ! అందుకే మేకప్‌లో బ్లష్‌కి ప్రాధాన్యమెక్కువ. అయితే అది సరిగా నప్పినప్పుడే అందం !**




- మీది లేత రంగు చర్మమనుకోండి.. పిచ్, రోజీ పింక్ మ్యాటే లేదా పౌడర్ బ్లష్‌లను ఎంచుకోండి. సహజ గులాబీ రంగు వచ్చేస్తుంది. పసుపు, బంగారు మేనిఛాయా? ముదురు గులాబీ, లేత నారింజ, కాపర్ రంగులను ఎంచు కుంటేసరి.
- చామన ఛాయ వారికి లేత రంగులు నప్పినా.. సహజంగా కనిపించాలంటే నారింజ, టెర్రాకోట, ఇటుకపొడి రంగులు ఎంచుకోవడం మంచిదట. షిమ్మర్‌వి ఎంచుకుంటే మరింత మెరిసిపోవచ్చు. బాగా నలుపు చర్మమైతే ప్లమ్, బర్గండీ, మెరూన్, ఎరుపు రంగులు నప్పుతాయి. పౌడర్ వాటికంటే క్రీమీ బ్లష్‌లను ఎంచుకుంటే మేలు. ❑

## చెలి చిట్కా

బియ్యాన్ని మిక్సీ పట్టేటప్పుడు అందులో చెంచా పంచదార కలిపితే బియ్యపిండి తెల్లగా వస్తుంది.



# సగ్గుబియ్యం - పెరుగు వడలు



**కావలసిన పదార్థాలు :** పెరుగు రెండు కప్పులు, సగ్గుబియ్యం కప్పు, బియ్యం పిండి కప్పు, పసుపు చెంచా, ఉల్లిపాయలు రెండు, కొత్తిమీర కట్ట, కరివేపాకు రెండు రెమ్మలు, పచ్చిమిర్చి నాలుగు, ఉప్పు తగినంత, జీలకర్ర చిటికెడు నూనె పావుకేజీ.

**తయారుచేయు విధానం :** సగ్గుబియ్యాన్ని పెరుగులో రెండు గంటల పాటు నానబెట్టాలి. తరువాత బియ్యం పిండి తీసుకుని నానిన సగ్గు బియ్యాన్ని పిండిలో కలిపి దానిని వడల పిండిలా కలుపుకోవాలి. ఈ మిశ్రమంలో పైన పేర్కొన పదార్థాలన్నింటినీ వేసి బాగా కలపాలి. అనంతరం ఓ బాణలిలో నూనె వేసి కాగిన తరువాత ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న వడల్లా చేసుకుని నూనెలో వేసి ఎర్రగా వేయించి తీసేయాలి. అంతే సగ్గుబియ్యం పెరగు వడలు నోరూరిస్తూ సిద్ధం అవుతాయి. ❑

# పిల్లలు మేకప్ నుంచి దూరంగా..

**కొంతమంది పిల్లలు మేకప్ ఎక్కువగా వేసుకోవడానికి సిద్ధమవుతారు. తల్లి మేకప్ కిట్‌ను తీసుకొని సొంతంగా క్రీంలు సహా లిప్‌స్టిక్ ఏసుకోవడం మొదలు పెడతారు. ఇది చిన్నారులకు పలురకాలు అనారోగ్యాలను తెచ్చిపెట్టే ప్రమాదం ఉందంటున్నారు వైద్య నిపుణులు. మేకప్ నుంచి పిల్లలను దూరంగా ఉంచడం మంచిదని సూచిస్తున్నారు.**

పెద్దవాళ్ల చర్మంతో పోలిస్తే, చిన్నారులది చాలా సున్నితమైంది. మేకప్ ఉత్పత్తుల్లో వినియోగించే రసాయనాల వల్ల పెద్దవాళ్లకన్నా, పిల్లలపై చెడు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మేకప్ ఉత్పత్తుల్లోని ట్యాక్సిన్స్ చిన్నారుల శరీరంలోకి త్వరగా ప్రవేశిస్తాయి. పిల్లల్లో జీవక్రియరేటు శాతం పెద్దల్లో కన్నా అధికంగా ఉంటుందని పలు అధ్యయనాలు కూడా తేల్చి చెప్పాయి. ఇటువంటప్పుడు చిన్నారులు లిప్‌స్టిక్ వంటివి వినియోగిస్తే వారి చర్మం పెద్దల్లోకన్నా 10 శాతం ఎక్కువగా పీల్చుకోవడానికి అవకాశం ఉంది. లిప్‌స్టిక్ తయారీలో వినియోగించే పలు రకాల రసాయనాలను పిల్లల చర్మం పీల్చుకుంటుంది. ఇవి శరీరంలోకి తేలికగా ప్రవేశించి, వారి ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రమాదం ఎక్కువగా ఉంది. అంతేకాదు, మేకప్ ఉత్పత్తులు పిల్లల సున్నితమైన చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. వీరి చర్మానికి బయటి ప్రభావాలను ఎదుర్కొనే శక్తి తక్కువగా ఉండటంతో దురద, దద్దుర్లు, మంట, ఎర్రగా కందిపోవడం, అలర్జీలు త్వరగా సోకుతాయి. ఇవి క్రమేపీ వారిని పలు అనారోగ్యాలకు గురిచేసేప్రమాదమూ లేకపోలేదు.

**ముందు జాగ్రత్త...** ఐలైనర్, ఐషాడో వంటివి చిన్నారులకు నేత్రసంబంధిత సమస్యలను తెచ్చిపెడతాయి. తరచూ మేకప్ వినియోగించే చిన్నారుల ముఖచర్మం పొడిబారి, శాశ్వతంగా నిలిచిపోయే మచ్చలు రావొచ్చు. ప్రత్యేక సందర్భాలు, స్కూల్‌లో కార్యక్రమాలకు మేకప్ వేయాల్సి వస్తే, లైట్ మేకప్ వేయడం మంచిది. పిల్లల కోసం ప్రత్యేకంగా రసాయనాల్లేని వాటిని ఎంచుకోవాలి. ఫౌండేషన్ స్థానంలో పౌడర్, ఐలైనర్ కాకుండా కాటుక, లిప్‌స్టిక్ బదులుగా లిప్‌గ్లాస్ వంటి అలవాటు చేస్తే వారి చర్మానికి హాని ప్రభావం తగ్గుతుంది. లైట్‌గా మేకప్ వేసిన రోజు ముందుగా కొబ్బరినూనెతో తుడిచి, ఆ తర్వాత మైల్డ్ క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రపరచడం మరవకూడదు. చిన్నవయసులో మేకప్ అవసరం ఉండదని, సహజ సిద్ధంగానే ముఖచర్మం మెరుపులీనుతుందనే అవగాహన వారిలో కలిగించడానికి ప్రయత్నించాలి.



మేకప్‌కు వీలైనంత దూరంగా ఉంచితే మంచిది. ❑

# సమయానికి తగినట్లు ..

**నిత్య చదువులో ముందజలో ఉండేది. మంచి ర్యాంకు, అయిదంకెల జీతంతో ఉద్యోగాన్ని సంపాదించింది. తీరా అక్కడ ఇమడలేక ఆఫీస్‌కి వెళ్లాలంటేనే ఆసక్తి లేనట్లు మారింది. పరిస్థితులను అర్థం చేసుకొని సందర్భానికి, సమయానికి తగినట్లుగా అడుగులేసే మానసిక పరిణతి (ఎమోషనల్ ఇంటలిజెన్స్) కొరవడటమే దీనికి కారణమంటున్నారు నిపుణులు.**

చదువుద్వారా మంచి కెరియర్‌లో స్థిర పడొచ్చు. పరిణితి ఉంటే ఎక్కడైనా ఎవరి మధ్యనైనా జీవించగలిగే సామర్థ్యాన్ని పొందొచ్చు. పరిణతి పలు అంశాలతో ముడిపడి ఉంటుంది. మొదటగా స్వీయ అవగాహన అంటే మన లక్ష్యాలు, భావోద్వేగాలు, బలాలు, బలహీనతలపై పూర్తి అవగాహన ఉండాలి. ఆ తర్వాత స్వీయ నిర్వహణ అంటే.. సందర్భాన్ని బట్టి స్పందించడం, మన సామర్థ్యాలను బయట పెట్టడం, సమయాన్ని సరిగ్గా వినియోగించు కోవడం అలవడతాయి.

**అవగాహన...** మన చుట్టూ ఉన్న వాతావరణాన్ని గుర్తించగలగాలి. ఈ సామాజికపరమైన అవగాహనతో ఇతరుల భావోద్వేగాలు అర్థమవుతాయి. వాటికి తగినట్లుగా అడుగు వేయాలి. అలాగే ఇతరులతో బంధాలను కాపాడుకొనే నైపుణ్యం తెచ్చుకోవాలి. సానుకూల ఆలోచనావిధానాన్ని అలవరుచుకోవాలి. ఇతరుల సామర్థ్యాలనూ గుర్తించగలగాలి. సమస్య వచ్చినప్పుడు మనవైపు నుంచే కాక అవతలి వారి కోణం నుంచి కూడా ఆలోచించగలగాలి. ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడం తెలిసినప్పుడే టీం లీడర్‌గా స్థానాన్ని సంపాదించడమే కాదు, ప్రతి ఒక్కరికీ బాధ్యత తెలుపుతూ.. స్ఫూర్తిధాయకంగా ఎదుగుతాం.

**నేర్చుకోవాలి. ...** సహోద్యోగుల ప్రత్యేకతలను గుర్తించాలి. వారి నుంచి కొత్త విషయాల్నీ నేర్చుకునే ప్రయత్నం చేయాలి. అన్నీ నాకు తెలుసనే ఆలోచన మంచిది కాదు. ఎప్పటిప్పుడు నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నవారే మానసిక పరిణతి సాధించగలరు. ఎదుటివారు తమ అభిప్రాయాలను చెబుతున్నప్పుడు వాటికి మర్యాదనివ్వాలి. వాటి వల్ల సరైన ఫలితాలు లేకపోతే మన అభిప్రాయాన్ని కూడా సున్నితంగా చెప్పగలిగే స్వీయ నియంత్రణ ఉండాలి. మన బలహీనతలను బలాలుగా మార్చుకోవడానికి కృషి చేయకపోతే అపజయమే ఎదురవుతుంది. ఉద్యోగ బాధ్యతలను స్వీకరించి పూర్తిచేయడానికి సామర్థ్యాలను పెంచుకుంటూ ఉంటే, మరెన్నో కొత్తపాఠాలను నేర్చుకోవచ్చు. కెరియర్‌లో విజయాలు సాధించొచ్చు. ❑



# ఐపిఎల్‌చైర్మన్‌గిరీకి దాదా నో!

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) అధ్యక్షుడు సౌరవ్‌గంగూలీ ఐపిఎల్ చైర్మన్‌పదవిని తిరస్కరించాడు. న్యూఢిల్లీలో బిసిసిఐ బోర్డు పాలకవర్గంతో జరిగినసమావేశంలో దాదాకి ఐపిఎల్‌చైర్మన్‌పదవి ఆఫర్ వస్తే గంగూలీ మాత్రం ఆ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించినట్లు బిసిసిఐ వర్గాలు తెలిపాయి. భారత జట్టుకు దూకుడు నేర్పిన కెప్టెన్‌గా కితాబు అందుకున్న సౌరవ్‌గంగూలీ బిసిసిఐ అధ్యక్ష బాధ్యతలుచేపట్టకముందు బెంగాల్‌క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్) అధ్యక్షుడుగా రెండుసార్లుపనిచేసారు. తర్వాత బిసిసిఐ అధ్యక్షుడుగా ఉన్నారు. మరికొంతకాలం ఆపదవిలో గంగూలీ కొనసాగే వెసులుబాటు ఉంది. కానీ బిసిసిఐ తరపున ఆతడిని అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్‌కు పంపించాలని బిసిసిఐ పెద్దలూశించారు. గంగూలీ స్థానంలో బిసిసిఐ అధ్యక్షుడుగా రోజర్‌బిన్నీని నియమించాలనికూడా ఖరారుచేసారు. ఈక్రమంలోనే దాదాకి ఐపిఎల్‌చైర్మన్‌పదవిని ఆఫర్‌చేసారు. బిసిసిఐ అధ్యక్షుడుగాపనిచేసిన తాను బిసిసిఐలోని ఒక సబ్‌కమిటీకి అధ్యక్షుడిగా ఉండేందుకు దాదా ఇష్టపడలేదు. దాంతో రోజర్‌బిన్నీ మరికొంతకాలం వేచి ఉండక తప్పదన్న వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం బిసిసిఐ కోశాధికారి అరుణ్‌సింగ్‌ధుమాల్ త్వరలోనే ఐపిఎల్‌చైర్మన్‌గా బాధ్యతలు చేపడతారని చెపుతున్నారు.





## బిసిసిఐ చైర్మన్‌గా రోజర్‌బిన్నీ ఖరారు

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణమండలి ప్రస్తుత చైర్మన్ సౌరభ్ గంగూలీ అంతర్జాతీయ క్రికెట్‌కౌన్సిల్‌కువెళతారన్న అంచనాలమధ్య గంగూలీ తర్వాత బిసిసిఐ 36వ అధ్యక్షుడుగా మాజీ క్రికెటర్ రోజర్ బిన్నీ బాధ్యతలుచేపట్టనున్నారు. 1983లో ప్రపంచకప్ గెలిచినజట్టులో రోజర్‌బిన్నీ కూడా సభ్యుడు. ఆయన ప్రస్తుతంకర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌లో ఆఫీస్‌బేరర్‌గా ఉన్నాడు. గతంలో సెలక్షన్‌కమిటీ సభ్యుడిగా కూడా పనిచేసాడు. 18వ తేదీజరిగే ఎన్నికలు వార్షిక సమావేశానికి సంబంధించి బిసిసిఐ ముసాయిదా ఎన్నికల జాబితాలో కెస్‌సిఎ కార్యదర్శి సంతోష్‌మోహన్ పేరుకుఉ బదులు ప్రతినిధి బిన్నీ పేరు బయటకు రావడంతో ఊహాగానాలుజోరందుకున్నాయి. అక్టోబరు 18వ తేదీ ముంబయిలో బిసిసిఐకి ఎన్నికలు జరుగుతాయి. వీటికి సంబంధించిననామినేషన్ల స్వీకరణ 11,12 తేదీల్లో ఉంటుంది. 13వ తేదీ నామినేషన్లుపరిశీలించిన తర్వాత ఉపసంహరణకు 14వ తేదీవరకూ తుదిగడువు ఇచ్చారు. ప్రస్తుత బిసిసిఐ కార్యదర్శి జైషా స్థానం మారకపోవచ్చు. బిసిసిఐ ఉపాధ్యక్షబరిలో రాజీవ్‌శుక్లాముందుంగా జాయింట్‌సెక్రటరీ పోస్టుకు దేబోజిత్ సైకియా, రోహన్‌జైట్లీలు పోటీపడుతున్నారు. లీగ్‌క్రికెట్‌చైర్మన్‌గా అంటే ఐపిఎల్ చైర్మన్‌గా అరుణ్‌ధుమాల్ ఎంపిక కావచ్చున్న ప్రచారం ఉంది. కేంద్ర మంత్రివర్గంలోని ప్రభావవంతమైన వ్యక్తి బోర్డు పదవుల ఎంపిక విషయంలోకీలకంగా ఉన్నట్లు బిసిసిఐ వర్గాలు పేర్కొంటున్నాయి. ముంబయికి ముందురోజే చేరుకున్న బిసిసిఐ చైర్మన్ గంగూలీ డిల్లీలోని పెద్దలతోమంతనాలుసాగించినట్లు సమాచారం. అయితే రెండోసారి దాదాపదవీకాలం పొడిగించేందుకు వారంతా ఆసక్తిగా లేనట్లు తెలుస్తోంది.

# టీమిండియాదే సిరీస్



### 99 పరుగులకే కుప్పకూలిన దక్షిణాఫ్రికా
### ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ కుల్దీప్‌యాదవ్
### ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్ మహ్మద్‌సిరాజ్

**న్యూఢిల్లీ:** మూడు మ్యాచ్‌ల సిరీస్ డిసైడర్‌మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై టీమిండియా చెలరేగిపోయింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టును ఏడు వికెట్ల తేడాతో చిత్తుచేసింది. దక్షిణాఫ్రికా నిర్దేశించిన 100 పరుగుల టార్గెట్‌ను మూడు వికెట్లు కోల్పోయి 19.1 ఓవర్లలోనే ఛేదించింది. మరో 185 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యం సాధించింది. గబ్బర్‌సేన సిరీస్ కైవసానికి అహరహం శ్రమించింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా కుల్దీప్‌యాదవ్, ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా మహ్మద్‌సిరాజ్‌లు ఎంపికయ్యారు. 19.1 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 105 పరుగులుచేసింది. శుభ్‌మన్ గిల్ 57 బంతుల్లో 49 పరుగులు, శ్రేయస్ అయ్యర్ 23 బంతుల్లో 29 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ధావన్ ఎనిమిది, ఇషాన్‌కిషన్ పదిపరుగులతో నిరాశపరిచారు. దక్షిణాఫ్రికాలో బౌలర్ ఫార్ట్యూన్ ఒక వికెట్‌సాధించాడు. 100 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన టీమిండియాకు గిల్ అదిరిపోయే బోణీ ఇచ్చాడు. శిఖర్‌తోకలిసి స్కోరుబోర్డు పరుగులు తీయించాడు. అనవసరపు రన్‌కు ప్రయత్నించిన కెప్టెన్ శిఖర్‌ఎనిమిదిపరుగులకే రనౌట్ అయ్యాడు. దీనితో 42 పరుగులకే తొలి వికెట్ నష్టపోయింది. తర్వాత వచ్చిన ఇషాన్ రెండు బౌండరీలు కొట్టి మంచి టచ్‌లోకి వచ్చాడు. లెఫ్టార్మ్ స్పిన్నర్ ఫార్ట్యూన్ బౌలింగ్‌లో డీకాక్‌కు క్యాచౌట్ అయ్యాడు. దీనితో 58పరుగులకు రెండో వికెట్ నష్టపోయింది. ఇక తర్వాత గిల్, శ్రేయస్ అయ్యర్ మరో వికెట్ పడకుండా టార్గెట్ దగ్గరకు తీసుకువెళ్లారు. అయితే అర్థసెంచరీ దిశగా వెళుతున్న గిల్‌ను ఎంగిడి పెవిలియన్ బాటపట్టించాడు. దీనితోమూడు మ్యాచ్‌ల ఇరీస్‌ను టీమిండియా 2:1 తేడాతో కైవసంచేసుకుంది. ఇక ఛేజింగ్‌లో టీమిండియాకు ఇది 301వ విజయం. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 17.1 ఓవర్లలో 99 పరుగులకే ఔట్ అయింది. కుల్దీప్‌యాదవ్ 18 పరుగులకు 4 వికెట్లుతీసాడు. వమ్మద్‌సిరాజ్ 17 పరుగులిచ్చి రెండు, వాషింగ్టన్‌సుందర్ 15పరుగులిచ్చి రెండు, షెహ్‌బాజ్‌అహ్మద్ ఏడుపరుగులిచ్చి రెండు వికెట్లు దక్షిణాఫ్రికా పతనం శాసించారు. 4.1 ఓవర్లుమాత్రమే వేసిన కుల్దీప్ యాదవ్ ఓ ఓవర్ మెయిడిన్‌చేసి నాలుగు వికెట్లు తీసాడు. తన ఆటతీరుతో పాత కుల్దీప్‌ను తలపించాడు. వికెట్లకోసం భారత బౌలర్లు పోటీపడటంతో దక్షిణాఫ్రికా 99 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా అంతర్జాతీయ వన్డేల్లో అతితక్కువ స్కోరునమోదుచేసిన చెత్తరికార్డును సాధించింది. వన్డే క్రికెట్ చరిత్రలోనే ఆ జట్టుకు ఇది నాలుగో అత్యల్ప స్కోరు. ఇక టీమిండియాపై దక్షిణాఫ్రికాకు అదే అతితక్కువ స్కోరు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాజట్టుకు ఆదినుంచే టీమిండియా బౌలర్లు చుక్కలుచూపించారు. వరుస విరామాల్లో సఫారీ బ్యాటర్లు వికెట్లు నష్టపోయారు. మధ్యలో క్లాసెన్‌ప్రతిఘటించినా కుల్దీప్ దెబ్బకి మిగతా బ్యాటర్లు కుదేలయ్యారు. ఫామ్‌లో ఉన్నా తాత్కాలిక కెప్టెన్ డేవిడ్‌మిల్లర్‌కూడా నిరాశపరిచాడు.



## ఐసిసి ప్లేయర్ ఆఫ్ ది మంత్ హార్మన్‌ప్రీత్‌కౌర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఇంగ్లండ్‌పై వన్డే సిరీస్‌ను గెలుచుకోవడంలోకీలకపాత్రపోసించిన భారత మహిళలజట్టు కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌సింగ్‌కౌర్‌కు అరుదైన ఘనత దక్కింది. ఐసిసి ప్రకటించిన 2022 సెప్టెంబరు ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు సాధించింది. పురుషులవిభాగంలో పాకిస్థాన్ వికెట్ కీపర్ మహ్మద్‌రిజ్వాన్‌ను ఎంపికచేసింది. వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన, బంగ్లాదేశ్‌కెప్టెన్ నిగర్‌సుల్తానాను పక్కకునెట్టి ఈ అవార్డును అందుకున్న మొదటి భారత మహిళాప్లేయర్‌గా హార్మన్‌ప్రీత్‌చరిత్ర సృష్టించింది. స్మృతినగర్‌లతో పాటు నామినేట్‌కావడమే కాకుండా ఈ అవార్డు గెలుచుకోవడం గర్వంగా ఉంది.

నాదేశానికి ప్రాతినిధ్యం వహిం చడం, ఇంగ్లండ్‌పై చరిత్రాత్మక వన్డేలో విజయంసాధించడం నాకెరీర్‌లో ఒక మైలురాయి అని పేర్కొంది. 23 ఏళ్ల తర్వాత లండన్‌గడ్డపై టీమిండియా గెలుపు నమోదు చేసింది. అప్పటికే 2:1 సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్ చివరి వన్డేలో క్లీన్‌స్వీప్‌చేసింది. 16 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌తో తన కెరీర్‌లో చివరిమ్యాచ్ ఆడిన సీనియర్‌పేసర్ ఝులన్‌గోస్వామికి వీడ్కోలుపలికిన సంగతి తెలిసిందే.

# థాయిలాండ్‌తోనే భారత్ సెమీస్‌పోరు




### బంగ్లా, యుఎఇ జట్లకు వర్షం గండం

**సిల్హెట్:** మహిళల ఆసియాకప్ టి20 టోర్నీలో సెమీస్ మ్యాచ్‌లో తలపడేది ఎవరో తేలింది. లీగ్‌స్టేజ్‌లో టాప్‌లో నిలిచిన భారత మహిళాజట్టు నాలుగోస్థానంలో నిలిచిన థాయిలాండ్‌తో తలపడనుంది. లీగ్‌స్టేజ్‌లో థాయిలాండ్‌ని టీమిండియా చిత్తుగా ఓడించింది. మరో సెమీస్ మ్యాచ్‌లో పాకిస్థాన్ శ్రీలంక జట్లు తలపడనున్నాయి. మంగళవారం జరిగిన లీగ్‌స్టేజ్‌మ్యాచ్‌లో శ్రీలంకపై పాక్‌ఐదు వికెట్లతేడాతో గెలిచింది.

దీనితో పాక్ మహిళలు పదిపాయింట్లతోరెండోస్థానంలో నిలిచారు. శ్రీలంక ఎనిమిది పాయింట్లతో వ ఉంది. డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాదేశ్‌కు చేదుఅనుభవం ఎదురైంది. వరుణుడు ఆటంకం కలిగించడంతో జట్టు సెమీస్ అవకాశాలు గల్లంతయ్యాయి. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన ఆతిథ్యజట్టు బంగ్లాదేశ్ ఈ టోర్నీనుంచి నిష్క్రమించింది.

బంగ్లా నిష్క్రమించడంతో థాయిలాండ్‌నేరుగా సెమీపైనల్‌కు చేరింది. బంగ్ల, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్లమధ్య మ్యాచ్‌జరగాల్సి ఉండగా వర్షం ఆటంకం కలిగించింది. ఎడతెరిపిలేకుండా కురుస్తుండటంతో మ్యాచ్‌ను రద్దుచేసారు.

దీనితో బంగ్లా యుఎఇ జట్లకు భంగపాటు ఎదురైంది. మొత్తం ఐదుపాయింట్లేసాధించినబంగ్లాదేశ్‌గ్రూప్‌స్థాలో ఐదోస్థానంలో నిలిచింది. థాయిలాండ్ ఆరుపాయింట్లతో సెమీస్‌కు అర్హత సాధించింది. భారత్, పాకిస్థాన్ శ్రీలంకతోపాటు టాప్‌ఫోర్‌లో స్థానం దక్కించుకుంది. ఈనెల 13న సెమీఫైనల్స్ జరగనుండగా 15న మహిళల సాయికప్ 2022 ఫైనల్‌జరుగుతుంది. ఉదయం థాయిలాండ్‌జట్టుతో టీమిండియా పోటీపడుతుంది. సిల్హెట్‌లోని ఇంటర్నేషనల్‌క్రికెట్‌స్టేడియంలోనే జరుగుతాయి.

# కేంద్రానికి స్విస్ ఖాతాల జాబితా..

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** స్విస్ బ్యాంకుల్లో భారతీయులు కోట్లాది రూపాయలను దాచినట్లు వార్తలు ఎప్పటి నుంచో వింటున్నాం. అయితే ఈ నల్ల డబ్బును మన దేశానికి తిరిగి తీసుకురావడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. అక్రమంగా స్విస్ బ్యాంకుల్లో భారతీయ వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు భారీగా డిపాజిట్లు చేశారని చెబుతున్నారు. వీటి వివరాలను అందించేందుకు గతంలో స్విట్జర్లాండ్‌కు చెందిన ఫెడరల్ టాక్స్ అడ్మినిస్ట్రేషన్‌తో భారత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. స్విట్జర్లాండ్ బ్యాంకుల్లో నల్లధనాన్ని దాచుకున్న ధనికులపై ప్రభుత్వం మళ్లీ గొప్ప విజయం సాధించింది. ప్రభుత్వ అభ్యర్థన మేరకు స్విస్ బ్యాంకులు భారతీయ ఖాతాదారుల జాబితాను మరోసారి విడుదల చేశాయి.




భారత్‌కు లభించిన నాల్గవ జాబితా ఇది. ఇందులో అనేక ట్రస్ట్‌లు, కంపెనీల ఖాతాలు కూడా ఉన్నాయి. దర్యాప్తు ప్రభావితం కాకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వీటి వివరాలను బహిర్గతం చేయలేదని తెలుస్తోంది. స్విట్జర్లాండ్ భారతదేశంతో పాటు 101 దేశాలకు, 34 లక్షల ఖాతాదారులకు సంబంధించిన వివరాలను పంచుకుంది. ఇందులో భారత్‌కు చెందిన వందల మంది ఖాతాదారుల వివరాలు ఉండడం విశేషం. వరుసగా నాలుగో సారి వివరాలు పంచుకున్న దేశాల్లో భారత్ కూడా ఉంది. ఈ సమాచారాన్ని గత నెలలో అన్ని దేశాలకు పంపినట్లు తెలిసింది. దీని తర్వాత జాబితాను సెప్టెంబరు 2023 స్విట్జర్లాండ్ అందించనున్నట్లు తెలుస్తోంది. స్విస్ బ్యాంకుల్లో ఉన్న ఖాతాల వివరాలను ఆ దేశం కొన్ని దేశాలతో మాత్రం ఇప్పటి వరకు పంచుకోలేదు. రష్యాతో సహా 27 దేశాలకు ఈ వివరాలను పంచుకోలేదని తెలుస్తోంది. భారత్ కూడా ఈ వివరాలను మోడీ ప్రభుత్వ హయాంలోనే తెలుసుకోగలిగింది. నాలుగో జాబితాలో ఆగ్నేయాసియా దేశాలు, అమెరికా, ఇంగ్లండ్, కొన్ని యూరప్ దేశాల్లో నివసిస్తున్న భారతీయుల వివరాలు ఉన్నట్లు తెలుస్తోంది. నరేంద్రమోడీ ప్రధాని కావడానికి ముందు బ్లాక్ మనీని మన దేశానికి తెచ్చి అందరి బ్యాంకు ఖాతాల్లో వాటిని వేస్తానంటూ ఎన్నికల వాగ్దానం చేసిన విషయం అందరికీ తెలిసిందే. అలా సెప్టెంబరు 2019లో స్విస్ బ్యాంకుల నుంచి ప్రభుత్వం తొలి జాబితాను అందుకుంది. ఆ తర్వాత ప్రతి సంవత్సరం ఈ వివరాలు పంచుకుంటామని అనేక దేశాలతో ఒప్పందాలపై స్విస్ ప్రభుత్వం సంతకం చేసింది.

## ఇ-కామర్స్ సంస్థల్లో పెరిగిన కొనుగోళ్లు

**ముంబై, అక్టోబరు 11:** దసరా, దీపావళి ఇలారెండు పెద్ద పండుగలు ఒకే నెలలో రావడంతో పెద్ద ఎత్తున వస్తువులను కొనుగోలు చేశారు. అంతే ఏడాదంతా ఎదురుచూస్తున్న వాళ్లు ఈ సీజన్‌లోనే వస్తువులు కొనుగోలు చేశారు. అయితే సహజంగా షాపింగ్ చేసిన వారిలో ఎక్కువగా పెద్ద పెద్ద పట్టణాలకు చెందిన వారుంటారని అనుకుంటాం. కానీ దీనికి భిన్నంగా చిన్న నగరాల్లోనే ఎక్కువ షాపింగ్ జరిగిందని ప్రముఖ కన్సల్టెంట్ సంస్థ రెడ్‌సీర్ తెలిపింది. ఈ యేడాది పండుగ సీజన్‌లో ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌పై జరిగిన అమ్మకాల్లో దాదాపు 60 శాతం వాటాను చిన్న నగరాలే దక్కించుకున్నాయని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. దీని విలువ రూ.24వేల కోట్లుగా తేలింది. ఇదిలా ఉండగా, గతేడాది ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తం అమ్మకాల్లో 50శాతంతో టైర్ 2 పట్టణాలు మెట్రో, టైర్ 1 నగరాలతో సమానంగా అమ్మకాలను సాధించాయి. ఈ యేడాది ఇ-కామర్స్ సంస్థలు 27శాతం వృద్ధితో రూ.40 వేల కోట్ల విలువైన అమ్మకాలను నమోదు చేశాయి. ఈ మొత్తం ఒక్క ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ 62శాతం వాటాను కలిగి ఉండడం విశేషం. టైర్ 2 నగరాల్లో ఎక్కువగా షాపింగ్ చేశారు. ముఖ్యంగా ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో, జియోమార్ట్ వంటి కంపెనీల్లో జరిగిన విక్రయాల్లో టైర్ 2 నగరానికి చెందిన వారే చేయడం విశేషం. కాకుండా ఇ-కామర్స్ సైట్లు పెద్ద ఎత్తున ఆఫర్లను ప్రకటించడంతో



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 219 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

## సేఫెక్స్ చేతికి బ్రయర్ కెమికల్స్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ప్రముఖ అగ్రో-కెమికల్ సంస్థ సేఫెక్స్ కెమికల్స్ ఇండియా లిమిటెడ్, యుకే కేంద్రంగా పనిచేస్తున్న బ్రయర్ కెమికల్స్‌ను కొనుగోలు చేయనుంది. ఈ మేరకు 73 మిలియన్ పౌండ్ల ఒప్పందం కుదిరింది. తమ వ్యాపారాన్ని అంత ర్జాతీ యంగా విస్తరించడమే లక్ష్యంగా ఈ కొనుగోలు చేపడుతున్నట్లు సేఫెక్స్ యాజమాన్యం ప్రకటించింది. యుకేలో అత్యుత్తమ అగ్రో-కెమికల్స్ కంపెనీల్లో బ్రయర్ ఒకటి. సేఫెక్స్ డైరెక్టర్ నీరజ్ జిందాల్ బ్రయర్ కెమికల్స్ బోర్డులో సభ్యుడిగా చేరారు. ఈ కొనుగోలుతో తాము యుకే విపణిలోకీ ప్రవేశిస్తున్నట్లు మరో డైరెక్టర్ పియూష్ జిందాల్ తెలిపారు. దీంతో అంతర్జాతీయ అగ్రో-కెమికల్ మార్కెట్‌లో తమ స్థానం సుస్థిరం కానుందన్నారు. సేఫెక్స్‌ను 1991లో స్థాపించారు.




## అంబానీ-అదానీ మధ్యలో నలిగిపోతున్న బిర్లా

**ముంబై, అక్టోబరు 11:** మనం చిన్నప్పటి నుంచి సాధారణంగా వింటున్న పేర్లు టాటాలు, బిర్లాలు మాత్రమే. అయితే ఇప్పుడు బిర్లాలకు చెందిన అనేక లాభదాయకమైన వ్యాపారాలు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నాయి. వీటి వెనుక అంబానీ, అదానీ ఉన్నారా అన్న అనుమానం రాకమానదు. అయితే ఇది ఉత్తి ఊహేనా లేక దీనిని నిజమని నిరూపించేందుకు ఏమైనా వాస్తవాలు ఉన్నాయా అనే విషయాన్ని ఇప్పుడు గమనిద్దాం. భారత దేశంలో ఇప్పటి వరకు టాప్-10 సిమెంట్ తయారీ కంపెనీల్లో మొదటి స్థానంలో అల్ట్రాటెక్ సిమెంట్స్ ఉంది. ఇది బిర్లా గ్రూప్‌లోని కుమార మంగళం బిర్లా యాజమాన్యంలోని కంపెనీ. అయితే ఇప్పుడు అదానీ గ్రూప్ ఈ రంగంలో కీలక పాత్ర కోసం గత నెలలో అంబుజా సిమెంట్స్, ఎసిసి సిమెంట్ కంపెనీలను చేజిక్కించుకుంది. అదానీ కొన్న రెండు కంపెనీలు వరుసగా దేశంలోని టాప్-10 సిమెంట్ తయారీ కంపెనీల్లో రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇదే క్రమంలో అదానీ గ్రూప్ జైప్రకాష్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ కంపెనీకి చెందిన జెపి సిమెంట్‌పై పడింది. దీనిని కొనుగోలు చేసేందుకు దాదాపు రూ.4,992 కోట్లను అదానీ వెచ్చిస్తున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ముఖేష్ అంబానీ యాజమాన్యంలోని రిలయన్స్ జియో అరంగేట్రంతో టెలికం రంగంలో పెనుమార్పులు వచ్చాయి. ముఖ్యంగా బిర్లాలకు చెందిన ఐడియా సంస్థ లాభాల్లో నుంచి భారీ నష్టాల ఊబిలోకి జారుకుంది. వేల కోట్ల అప్పుల్లో ఉన్న వొడాఫోన్ ఐడియాసంస్థ కొన ఊపిరితో ఉంది. కంపెనీని కాపాడాలంటూ గతంలో కుమార మంగళం బిర్లా కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయం విదితమే. ఇదే సమయంలో అదానీ గ్రూప్ ఈ సంవత్సరం తన కంపెనీ అవసరాల కోసం స్పెక్ట్రమ్ కొనుగోలుచేసింది. అలా జియో రాకతో టాటా డొకొమో,ఎయిర్‌సెల్, యూనినార్, వర్జిన్ మొబైల్స్, విడియోకాన్ వంటి టెలికం కంపెనీలు కనుమరుగయ్యాయి. దేశంలోని అల్యూమినియం వ్యాపారంలో కుమార మంగళం బిర్లాకు చెందిన హిండాల్కో కంపెనీ ప్రథమ స్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుతం అదానీగ్రూప్ ఈ వ్యాపారంలోని అరంగేట్రం చేస్తున్నట్లు ఆగస్టు నెలలో ప్రకటించింది. ఇందుకోసంగ్రూప్ ఒడిశారాష్ట్రంలో మెగా అల్యూమినియం రిఫైనరీని ఏర్పాటు చేస్తోంది. ఇందుకోసం కంపెనీ ఏకంగా 416.53 బిలియన్ రూపాయలను పెట్టుబడిగా పెడుతున్నట్లు అదానీ ప్రకటించారు. ఇప్పటికే భారత్ అల్యూమినియం దిగుమతిపై అధికంగా ఆధారపడుతోంది. ఫైనాన్స్ వ్యాపారంలో ఆదిత్య బిర్లా గ్రూప్ ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ పేరుతో ఆదిత్య కేపిటల్ కంపెనీకి సబ్సిడరీగా వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఇది కుమార మంగళం బిర్లా కింద ఉన్న ఒక వ్యాపార విభాగం. ఈ రంగంలో అదానీ కేపిటల్ పేరుతో అదానీ గ్రూప్, పిరమల్ ఫైనాన్స్ పేరుతో ముఖేష్ అంబానీ అల్లుడు ఆనంద్ పిరమిల్ కుటుంబం వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిర్లాలు నిర్వహిస్తున్న చాలా వ్యాపారాలను అంబానీ, అదానీ పరోక్షంగానో లేదా ప్రత్యక్షంగానో టార్గెట్ చేస్తున్నారు.



# వాణిజ్యం

## కళ తగ్గిన బులియన్ మార్కెట్


**ముంబై, అక్టోబరు 11:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు భారీగా తగ్గాయి. మల్టీ కమోడిటీ ఎక్చేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్ల రూ.700, 24 క్యారెట్ల రూ.770 మేర తగ్గుదల కనిపించింది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.47,400లుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.51,710గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్లు రూ.51,160, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.47,050, 24 క్యారెట్ల ధర రూ.51,330గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్ల ధర రూ.51,160లుగా నమోదయ్యా యి. బెంగళూరులో 22 క్యారెట్లు రూ.46,950, 24 క్యారెట్లు రూ.51,220, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,900, 24 క్యారెట్లు రూ.51,160గా ఉండగా, తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24 క్యారెట్లు రూ.51,160ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,930, 24 క్యారెట్లు రూ.51,190, లక్నోలో 22 క్యారెట్ల ధర రూ.47,050, 24 క్యారెట్లు రూ.51,330, కోయం బత్తూరులో 22 క్యారెట్లు రూ.47,400, 24 క్యారెట్లు రూ.51,710, విజయవాడలో 22 క్యారెట్లు రూ.46,900, 24 క్యారెట్లు రూ.51,160ల మేర నమోదైంది. భువనేశ్వర్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,900, 24క్యారెట్ల ధర రూ.51,160, మంగళూరులో 22 క్యారెట్లు రూ.46,950, 24 క్యారెట్లు రూ.51,220, విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.46,900, 24 క్యారెట్లు రూ.51,160,



నాసిక్‌లో 22 క్యారెట్లు రూ.46,930, 24 క్యారెట్లు రూ.51,190లుగా నమోదయ్యాయి.

## భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ముఖ్యంగా ఆటో, మెటల్, ఐటి, ఆయిల్ అండ్ గ్యాస్, రియాల్టీ రంగాలకు చెందిన షేర్లు నష్టాలను చవిచూశాయి. ఉదయం నుంచీ స్వల్ప నష్టాలతో కొనసాగిన సెన్సెక్స్, సమయం గడచినా కొద్దీ భారీనష్టాల్లోకి జారుకుంది. ఈ క్రమంలో చివరికి సెన్సెక్స్ 844 పాయింట్లు క్షీణించి 57,147 పాయింట్ల వద్ద నిలిచింది. మరో వైపు నిఫ్టీ కూడా 257 పాయింట్లు నష్టపోయి 16,983 పాయింట్ల వద్ద స్థిరపడింది. బ్యాంకు నిఫ్టీ 380 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ 541 పాయింట్లను కోల్పోయింది. సోమవారం అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగియడం దేశీయ స్టాక్ మార్కెట్లపై భారీ ప్రభావాన్నే చూపింది. దీంతో ఆసియా - పసిఫిక్ మార్కెట్లలోని ఇతర సూచీలు కూడా నష్టాల్లోనే ట్రేడ్‌అయ్యాయి. ఉదయం స్వల్ప నష్టాలతో ప్రారంభమైనప్పటికీ విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలను కొనసాగించడంతో పరిస్థితి దిగజారింది. అలా అమ్మకాల ఒత్తిడిలోకి జారుకున్న మార్కెట్లపై బేర్ పంజా కొనసాగింది. దాదాపు అన్ని ప్రధాన రంగాల సూచీలు నష్టాలను నమోదు చేసినప్పటికీ, నిఫ్టీ సూచీలోని యాక్సిస్ బ్యాంకు, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఏసియన్ పెయింట్స్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. దివీస్ ల్యాబోరేటరీస్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐషర్ మోటార్స్, నెస్లే ఇండియా, టాటా స్టీల్, యుపిఎల్, హిండాల్కో, ఎస్‌బిఐ లైఫ్,



ఇన్ఫోసిస్, బజాజ్ ఆటో, టెక్ మహీంద్రా, కోల్ ఇండియా, టైటాన్ కంపెనీలు, డాక్టర్ రెడ్డీస్, రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు ఇతర కంపెనీలు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.